నవశక్తి

Vol. 1, no. 33

(Aug. 10, 1938)

బెజవాడ, 1938

Navasakti

Vol. 1, no. 33

(Aug. 10, 1938)

Bejavāḍa, 1938

Record no. 682

Regd. No. M. 3824

నవశక్తి

ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు సోషలిస్టు పార్టీ పత్రిక

సంపాదకుడు: మద్దూరి అన్నపూర్ణయ్య

సంపాదకవర్గం

కంభంపాటి సత్యనారాయణ. పుచ్చలపల్లి సుందరయ్య.

యమ్మల వెంకట్రామయ్య. మద్దుకూరి చంద్రశేఖరరావు.

సంపుటం 1 | బుధవారము 10–8–38 బెజవాడ | సంచిక 3

రష్యా రాజకీయవేత్తలు



జపాను వారి దాడిచే, వీరి దృష్టి అంతా సరిహద్దు సంఘర్షణ వైపుకు మరలింది.

నవశక్తి

చందా వివరాలు

సంవత్సరం చందా	రూ 3—0—0
అర్ధసంవత్సరం చందా	1—10—0
విడిప్రతి	0—1—0

★ ★ ★

అడ్వర్టైజుమెంటు రేటులు

"కాలం" వెడల్పు 2" (2 అంగుళాలు) కాలంలో 1" మొదలు 20" వరకు ప్రతి అంగుళానికి	రూ.	0—6—0
20"—100" వరకు	,,	0—4—0
100" పైగా	,,	0—3—0
పావు పేజీకి		3—0—0
సగము పేజీకి		6—0—0
ఒక పేజీ మొదలు 15 పేజీల వరకు పేజీ ఒకటికి		10—0—0
15 పేజీలకు పైగా పేజీ 1కి		7—8—0

ఈ వరకు అంగీకరించిన కంట్రాక్టులకు ఈ రేట్లు వర్తించవు.

ఈ రేట్లలో కన్సెషన్సు, కమిషను ఏమీ ఉండవు.

★ ★ ★

చందాదారులను చేర్పించాలి!

గత మాసపు 'కోటా' అందరూ పూర్తిచేయలేదు.

ఆగస్టులో ఈ క్రింది విధంగా చేర్పించాలని క్రొత్తగా మరో లిస్టు నిస్తున్నాం. ఈ "కోటా"ను పూర్తి అయేటట్లు పార్టీ సభ్యులు, సోషలిస్టు అభిమానులు, ప్రజా సామాన్యము పని చేస్తారని ఆశిస్తున్నాం.

ముఖ్యంగా పార్టీ సభ్యులు గత మాసం కంటె తీవ్రంగా పనిచేసి 'కోటా' పూర్తి చేస్తారని నమ్ముతున్నాం.

	ఆగస్టు నెల కోటా	చేర్పించినవి
విశాఖపట్టణము	15	2
తూ. గోదావరి	100	1
ప. గోదావరి	200	2
కృష్ణా జిల్లా	100	9
గుంటూరు	100	4
నెల్లూరు	60	0
రాయలసీమ	15	0
ఇతరస్థలాలు	10	1
	600	19

★ ★ ★

చందాదారులకు విజ్ఞప్తి.

కొంతమంది రాము మా ఏజెంట్లకు చందాదబ్బు ఇచ్చామనియు, పత్రిక రావడము లేదనియూ జాబులు వ్రాస్తున్నారు. మా ఏజెంట్లు విడిప్రతుల నమ్మకానికే మేము బాధ్యులము. వారికి చందా చెల్లించినవారు వారివద్ద నుంచిమే పత్రిక తీసికొనవలయును. లేదా ఆఫీసుకు డిన్నగా చందాను మనియార్డరు ద్వారాగాని లేక కాన్వాసింగు ఏజెంట్ల ద్వారాగాని పంపించవలయును. దీనిని అందరు గమనించ ప్రార్థన.

మా కాన్వాసింగు ఏజెంట్లు రాష్ట్ర కాంగ్రెసు సోషలిస్టుపార్టీ కార్యనిర్వాహక సభ్యులు, జిల్లా పార్టీల కార్యనిర్వాహక సభ్యులు, పట్టణ, తాలూకా పార్టీల కార్యదర్శులు.

ఎదురు చూడండి! వచ్చే సంచిక నుంచి!

దేవదాస్

దేవదాస్

దేవదాస్

విఖ్యాత నవలాకారుడు శరచ్చంద్ర ఛటర్జీ వ్రాసిన నవల క్రమంగా నవశక్తిలో వెలువడుతుంది. అనువాదకుడు "చక్రపాణి".

ఈ అవకాశాన్ని జార విడువకండి!

ప్రజలకు : ప్రచారకులకు :

సుప్రసిద్ధమగు జాతీయ గ్రంథములు.

1. ప్రభుత్వ ధనము — మన బీదతనము

జె. సి. కుమారప్పగారి ఆంగ్ల గ్రంథమున కనువాదము. ఇటీవల ప్రభుత్వ నిషేధము తొలగింపబడినది.

2. గాంధీ మహాత్ముని లండను ఉపన్యాసములు

మహాత్మాజీ లండనులో రెండవ రౌండుటేబిలు సమావేశము సందర్భమున జరిగిన యుపన్యాసముల కనువాదము. రచయిత: శ్రీ చిమ్మరాజు సత్యనారాయణగారు ఎం. ఎ.

3. హరిజన సమస్య

ఆది శంకరుల నాటినుండి నేటివరకును యీ యుద్యమాభివృద్ధిని విపులముగా చర్చించిన యుత్తమ గ్రంథము: రచయిత: శ్రీ నందూరి కృష్ణమాచార్యులు బి.ఏ.

4. ఆధునిక రాజ్యాంగ సంస్థలు

(రెండు భాగములు) నవీన రాజ్యాంగ విధానములన్నియు ఇందు వర్ణింపబడెను. రచయిత: ఆచార్య రంగాగారు.

5. చైనా జాతీయోద్యమము (రెండు భాగములు)

ఆదినుండియు చైనా జాతీయోద్యమ చరిత్రము వివరించు ముఖ్యగ్రంథము. రచయిత: శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు.

ఈ 7 గ్రంథములను విడివిడిగా ప్రతి 1 కి రు 0—8—0 యును, అన్నియు నొకేసారి కోరినచో మూడు రూపాయిలను మాత్రమే.

ప్రతులకు:—

ఆంధ్ర ప్రచారిణి లిమిటెడ్, కాకినాడ.

అతివాద గ్రంథమండలి.

	చందాదారులకు
1922 మన్యంలో రైతుల తిరుగుబాటు (అల్లూరి సీతారామరాజు)	0-12-0
ఇతరులకు	(1-0-0)
విలువ, ఖరీదు, లాభము.	0-5-0
ఇతరులకు	(0-8-0)
స్టాలిన్ ఉపన్యాసము. నూతన రాజ్యాంగవిధానం.	0-5-0
ఇతరులకు	(0-8-0)
రానున్నది— 1937 లో మాస్కో	0-5-0
ఇతరులకు	(0-8-0)

(పోస్టు ఖర్చులు ప్రత్యేకముగా భరించవలెను.)

వలయువారు:—

సి. పి. సారథి,
మేనేజరు.
అతివాద గ్రంథమండలి.
గుంటూరు.

ఆదర్శ గ్రంథ మండలి.

కారల్ మార్క్సుది—	
కమ్యూనిష్టు ప్రణాళిక(నిషేధింపబడినది)	
లెనిన్ ది—	
సామ్రాజ్యవాదము (నిషేధింప బడినది)	
ఏంజెల్సుది—సామ్యవాద సిద్ధాంతాలు	0—2—0
మాక్సింగోర్కీది—	
అమ్మ (నిషేధంపోయింది)	1—8—0
క్రోపాటకిన్ ది—మనధనం (అయిపోయింది)	
టాలుస్టాయిది—కర్షకనికాలగం	0—1—0
కమ్మల వారిది—కామ్రేడ్ డిమిట్రాఫ్	0—2—0
లింగయ్యది—దేవీజోన్ (జీవితము)	0—8—0
డివేలరా (జీవితము)	0—8—0
వలసదేశాల సమస్య	0—1—0
స్టాలిన్—ఒడ్విగ్ తో సంభాషణ	0—1—6

ఆదర్శ గ్రంథ మండలి

యలమర్రు.
(కృష్ణా జిల్లా)

మన్యం తిరుగుబాటు

మలబారు రైతులు 6 నెలలు సాగించిన అప్రతిమాన సాహస యుద్ధ చరిత్ర.

గ్రంథకర్త:- మద్దుకూరి వెంకట్రామయ్య

వెల ఒక అణా.

నవశక్తి కార్యాలయం,
గవర్నర్ పేట, బెజవాడ

విశ్వసాహిత్యమాల

తెలుగులో సోషలిస్టు గ్రంథాల్ని ప్రకటించే గ్రంథమాల.

ఇప్పుడే వెలువడ్డాయి.

లెనిన్ ఉపదేశాలు. వెల 6 అణాలు
(పామిదత్తు రచన కనువాదం.)

పారిస్ కమ్యూన్. వెల 6 అణాలు
(లెనిన్ రచన కనువాదము)

ముచ్చటైన బైండుతో, ఫొటోలతో, చక్కని భాషలో, నూరుపుటలకు పైబడిన గ్రంథాలేయివి రెండూకూడా.

వెంటనే వ్రాయండి. ఆలసిస్తే ఏమో:....

త్వరలో వెలువడుతూన్న గ్రంథాలు.

'నాడు-నేడు' అడయంకో.
'జీతృడున్నేరు.' షోలోకోవ్.
'ఇండియన్ మ్యూటినీ 1857'
'అక్టోబరు విప్లవం' లెనిన్.

మీకేమైనా రాజకీయ గ్రంథాలు కావాలా? అయితే,

వెంటనే మాకు వ్రాయండి.

మహీధర కృష్ణ మోహన్
విశ్వసాహిత్యమాల,
ముంగండ,
(via.) అంబాజీపేట, తూ. గోదావరి.

నవ్యసాహిత్యమాల వారి

నవీన గ్రంథాలు

1. ఫాసిజం
2. లెనిన్
3. ఆస్ట్రియా

అందమైన గెటప్‌తో, అందరికీ అర్థమయ్యే సులభశైలితో, అందరికీ అందుబాటులో ఉండే వెలలతో, వెలువడినాయి.

పత్రికలూ, ప్రముఖులూ ఈ పుస్తకాలను గూర్చి సదభిప్రాయాలిచ్చారు.

వెంటనే వ్రాయండి.

నవ్య సాహిత్యమాల,
తరిమెల.
పామిడి పోస్టు.

మన రాజకీయాలు

యుద్ధ ప్రతికూల ప్రచారానికి రెండేళ్ల శిక్ష

ఇండియాలో యుద్ధ సన్నాహం—యు. పి. కాంగ్రెసు మంత్రులు—రూపాయి మారకం—డాక్టర్ ఖరే.

ఇండియాలో కూడా యుద్ధ సన్నాహమే

ఇంగ్లండునుంచి ఇండియా ఏడు రోజుల్లో చేరుకోవడానికి కొత్త రైలుమార్గం ఒకటి ఇరాక్ ప్రభుత్వం తలపెట్టింది. ఇప్పటి మాదిరిగా స్టీమరులో ప్రయాణం చేస్తే. మధ్యధరాసముద్రం, సూయజ్ కాలువ, ఎర్ర సముద్రం, హిందూ మహా సముద్రం—యివన్నీ దాటిరావలసి యుంటుంది. ప్రయాణం 14 రోజులు పడుతుంది. కాని, యిప్పుడు ఐరోపా ఖండం అంతా రైలులోనూ, లండన్ దగ్గర - కరాచీ దగ్గర మాత్రం స్టీమ్ లాంచీలలోను ప్రయాణంచేస్తే, వారం రోజులకంటె హెచ్చు పట్టదు. ఈ రైలుదారి బ్రిటిషు వారి పెత్తనంలో ఉన్నటువంటి, పలుకుబడిలో ఉన్నట్టు వంటి దేశాలగుండా వేయబడుతుంది.

ఢిల్లీ కేంద్ర శాసన సభలో ప్రభుత్వ సభ్యుడు ఒక బిల్లు ప్రతిపాదించ బోతున్నాడు. దాని ప్రకారం, రాబోయే యుద్ధంలో బ్రిటిషువారికి సహాయం చేయుటకు సిపాయిలుగా చేరవద్దని ప్రబోధించే వారందరికీ రెండు సంవత్సరముల చొప్పున కఠిన శిక్ష విధించుటకు ప్రభుత్వానికి అధికారం ఉంటుంది.

పై రెండు వార్తలు చూస్తే, ఇండియాలో బ్రిటిషు వారి యుద్ధ సన్నాహం ఎంత తీవ్రంగా ఉన్నదో స్పష్టపడుతుంది. ఒక వైపు ఐరోపా,ఆసియా ఖండాలలో యుద్ధ జ్వాలలు రోజు రోజుకూ పెరిగిపోటున్నాయి. మరొక వైపు ఇంగ్లండు తటస్థ విధానం అనే బూటకపు పద్ధతితో చిన్న దేశాల స్వాతంత్ర్యాన్ని భగ్నం చేయడానికి పూనుకొంది. ప్రపంచయుద్ధం నేడు కాకపోయినా రేపు తప్పదు. అప్పుడు యింగ్లండు కూడా తన బలం అంతటితోను దుముక వలసిందే! ఆ సమయంలో ఇండియాలో తిరుగుబాట్లు వచ్చినా. బ్రిటన్‌కు ఇండియా సహాయపడక పోయినా, తనకు ముప్పు వాటిల్లి తీరుతుంది. కనుకనే యిప్పటినుంచీ కొత్త రాక పోక మార్గాలు, కొత్త నిర్బంధ శాసనాలు—వీటితో ఇండియాను కట్టివేసుకోవాలని ప్రయిత్నిస్తోంద. ఢిల్లీ ఎసెంబ్లీలో ప్రవేశ పెట్టబడే బిల్లును కాంగ్రెసు సభ్యులు పూర్తిగా వ్యతిరేకించాలి. కాంగ్రెసు యొక్క యుద్ధ వ్యతిరేక తీర్మానాన్ని మరచిపోకూడదు. సాధ్యమైనంత త్వరలో "అఖిల భారత యుద్ధ ప్రతిఘటనాల దినోత్సవం" జరుప వలసినదిగా కాంగ్రెసు అధ్యక్షుడు ప్రకటించాలి.

సంయుక్త పరగణాలలో కాంగ్రెసు మంత్రులు.

సంయుక్త పరగణాలలో గ్రామ పంచాయతీలు స్థాపించుటకున్నూ, వాటికి రోడ్లు వేయించుట—మరమ్మతు చేయించుట, దీపములు వెలిగించుట, వైద్య సహాయం, వ్యవసాయాభి వృద్ధి, వర్తక వ్యాపారము, ఇరిగేషన్ (నీటి పారుదల), పశువుల ఆసుపత్రులు, మొదలైన అనేక పనులపై అధికారం యిచ్చుటకున్నూ ప్రభుత్వముచే నియమింపబడిన ఉపసంఘము వారు సిఫార్సు చేశారు.

ప్రభుత్వం యొక్క జిల్లా అధికార్లు స్థానిక కాంగ్రెసు నాయకులతోను, కాంగ్రెసు నాయకులతోను సహకారం చేస్తూ తమ విధులను నిర్వర్తించ వలసినదిగా రాష్ట్రీ మందలి ప్రభుత్వోద్యోగు లందరికీ సర్క్యులర్లు పంపబడ్డాయి. కాంగ్రెసు ప్రతికూలురు యీ సర్క్యులర్లను వ్యతిరేకిస్తూ శాసన సభలో ఎన్నో ప్రశ్నల వర్షం కురిపించారు. వాటి అన్నిటికీ తగిన జవాబు లిచ్చారు ప్రభుత్వ ప్రతినిధులు.

సంయుక్త పరగణాలలో, యింతవరకు లంచములు పుచ్చుకున్నందుకు పోలీసు శాఖలో 22 రినీ, ఇరిగేషన్, పబ్లిక్ వర్క్సు శాఖలో 29 గురినీ, రివెన్యూ డిపార్టుమెంటులో 21 మందినీ, ఫారెస్టు శాఖలో 5 గురినీ, జైళ్ళ శాఖలో 4 రినీ, న్యాయశాఖలో ముగ్గురను, రిజిస్ట్రేషన్‌లో యిద్దరినీ, పరిశ్రమలు—వ్యవసాయ—వైద్యం, విద్యా శాఖలలో ఒక్కొక్కరినీ—మొత్తం 120 ఉద్యోగులను శిక్షించారని శాసన సభలో తెలియ జేశారు.

న్యాయ, కార్య నిర్వాహక శాఖల విభజన విషయంలో, సంయుక్తపరగణాల ప్రభుత్వంవారిచే నియమింపబడ్డ ప్రత్యేకాధికారి, రాష్ట్రీ మంతటా సంచారము చేసి, ప్రభుత్వ నిర్ణయాన్ని ఏవిధంగా అమలు పరిస్తే అదనపు ఖర్చు తగులదో విచారిస్తున్నాడు. వచ్చే నవంబరు—డిశెంబరు మాసాలలో శాఖా విభజన చేయబడునని వార్తలు వస్తున్నాయి.

పై అంశములన్నీ గమనిస్తే, మన మదరాసు కాంగ్రెసు మంత్రివర్గం కంటె సంయుక్త పరగణాల మంత్రివర్గం అనేక రెట్లు అభివృద్ధి దాయకమైన పనులు చేయుటకు పూనుకొన్నదని స్పష్ట మౌతుంది. న్యాయ, కార్య నిర్వాహక శాఖల విభజనకు తాను ప్రతికూలుడనని రాజగోపాలాచారిగారు ఎన్నోసార్లు ఉపన్యాసాలలో చెప్పారు. ఇక, ప్రభుత్వోద్యోగుల గురించి ఆయన ఆంధ్రదేశ సంచారములో పలికిన "సుభాషితాలు" మరచిపోదగినవి కావు!

రూపాయి మారకం.

ఇండియాలో రూపాయయొక్క విలువ 18 పెన్నీలని గవర్నమెంటు శాసనంచేసి నిర్ణయించారు. అది కృత్రిమ రేటు అనియు, 16 పెన్నీలు సహజమైన రేటు అనియు, 18 పెన్నీల రేటువల్ల దేశీయ పరిశ్రమలకు, వర్తక వ్యాపారములకు, వ్యవసాయానికి తీరని నష్టం వస్తూన్నదనియు జాతీయ నాయకులు అనేక సంవత్సరాలనుంచి చేస్తూన్న ఆందోళన నిరర్థకమైనది. ఢిల్లీ ఎసంబ్లీలో తిరిగి కాంగ్రెసు సభ్యులు దాని విషయమై ఒక ప్రతిపాదన తేబోతున్నారు. కాని, ఇంగ్లాండులో లంకషైర్ పెట్టుబడిదార్లు, షాహుకార్లు దీనికి వ్యతిరేకంగా విపరీతమైన ఆందోళన చేస్తున్నారు ప్రభుత్వంపై చెప్పరానంత ఒత్తిడిని తీసుకు వస్తున్నారు. ఫలితం ఏమవుతుందో అందరికీ తెలుసు. బ్రిటిషు వ్యాపారం అవిచ్ఛిన్నంగా సాగడానికే మన దేశంలో పాలిస్తున్నారు తెల్ల దొరలు. అట్టి పరిస్థితులలో భారతీయుల పరిశ్రమలు. వ్యవసాయం, వర్తక వ్యాపారాలు నష్టపడితే వారికేమి?

గవర్నరు—డాక్టరు ఖరే.

వర్కింగు కమిటీ యొక్క సలహా ప్రకారం డాక్టరు ఖరే తన మంత్రి పదవికి రాజీనామా యిస్తూ, తాను యిక ఎల్లప్పుడూ కాంగ్రెసు శిక్షణకు బద్ధుడనై యుంటానని ప్రకటించాడు. కాని ఆ ప్రకటనకు విరుద్ధంగా అతడు కాంగ్రెసు సంస్థకు అవమానకరమైన అనేక వాక్యాలు అంటున్నాడు. తనపై పగ సాధించే ఉద్దేశంతో వర్కింగు కమిటీ ఆవిధంగా నిర్ణయించింది గాని, తన తప్పేమి లేదన్నాడు; ప్రజాతంత్ర సూత్రాలను బట్టి తన విధిని తాను చేసినందుకు శిక్ష అనుభవించవలసి వచ్చిందని విలపిస్తున్నాడు. తన మంత్రి వర్గం క్రిమినల్ లా సవరణ చట్టాన్ని రద్దు పరచి, కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికను అమలులో పెట్టగలిగిందని గర్వంతో చాటుతున్నాడు. బీజపూర్ జైల్లో రాజకీయ ఖైదీకి కొరడా దెబ్బల శిక్ష విధించినప్పుడు కాంగ్రెసు నాయకు లంతా ఏమి చేశారని ప్రశ్నిస్తున్నాడు. "గవర్నరు పూర్తిగా నిర్దోషి, వర్కింగు కమిటీయే అసలు విషయాన్ని కప్పిపుచ్చుటకై యీ సమస్యను బయటికి తెచ్చింది." అని బహిరంగ సభలలో ఉపన్యసిస్తున్నాడు.

గవర్నరు యేమీ తప్పు చేయలేదట! తప్పు అంతా వర్కింగు కమిటీదేనట! తన మంత్రివర్గమే అన్ని మంత్రి వర్గాలలోను ఉత్తమోత్తమమైనదట! 'అన్ని ఉన్నాయి గాని అల్లుడు నోట్లో శని' అన్నట్లు, ఎన్ని మంచి పనులు చేసినా ఖరే కాంగ్రెసు నీతికి, కాంగ్రెసు ఆదర్శాలకు అవమానకరమైన పనులు చేశాడు. గవర్నరు చేతుల్లో కాంగ్రెసు మంత్రులు పెట్టకూడని అధికారాన్ని పెట్టాడు. కాంగ్రెసు టిక్కెట్టుపై మంత్రి పదవికి వచ్చిన ఖరే కాంగ్రెసు పార్లమెంటరీ కమిటీ యొక్క గాని, వర్కింగు కమిటీ యొక్క గాని సలహా లేనిదే రాజీనామా నిచ్చి, మరొక కొత్త మంత్రి వర్గాన్ని సృష్టించాడు, గవర్నరు యొక్క సలహాతో. పైగా యిది ప్రజాతంత్ర సూత్రం అంటాడు, ఈ వైఖరిని చూచి యే ప్రజాతంత్రవాదీ మెచ్చుకొనడు, గాంధిగారు వ్రాసినట్లు: "డాక్టరు ఖరే పార్లమెంటరీ బోర్డు వారి హెచ్చరికలను నిరాకరించడం వల్ల కాంగ్రెసు శిక్షణను అతిక్రమించడమే కాకుండా, గవర్నరు వల్ల చేతగాని వాని వలె చేయబడ్డాడు. తన తొందరపాటులో కాంగ్రెసు సంస్థను లొంగుబాటు పంథాలోనికి యీడుస్తూ యీ విషయం గుర్తించ లేక పోయాడు, కాబట్టి అతడు నాయకత్వానికి అసమర్థుడు."

నవశక్తి

10—8—38 బుధవారం

ఫజ్లుల్ హక్ బండారం

బెంగాల్‌లో ఫజ్లుల్‌హక్ మంత్రివర్గం ఏర్పడి 18 నెలలయింది. హక్ మంత్రివర్గ పరిపాలనలోని రుచి బెంగాల్ ప్రజలకు అర్థమయింది. మొదలు పేరిట రైతుల పేరిట హక్ ఆడిన కపట నాటకములోని మరి అంగం ప్రదర్శింపబడింది. హక్‌పై అవిశ్వాస తీర్మానం: ఒక హక్ పైననే కాదు, పరుసగా మంత్రులందరి పైన అవిశ్వాస తీర్మానముల వర్షము....

ఫజ్లుల్ హక్‌కు ఇట్టి అవస్థ ఎందుకు పట్టింది? దీనికి గల చరిత్ర కొంత తడుమ వలసి వస్తుంది.

బ్రిటిష్ ప్రభుత్వం మనకొక నూతన రాజ్యాంగం అంట గట్టింది. ఆ నూతన రాజ్యాంగంలో భారతీయుల్ని మరింత బానిసలు గావించే సూత్రాలు ఏర్పరిచింది. బానిస చట్టాన్ని భగ్నం కావించాలనే కాంగ్రెస్ పదవులు స్వీకరించింది. హిందూ ముస్లిం విభేదాలు, హరిజన, క్రిష్టియన్, ఆంగ్లో ఇండియన్ ప్రత్యేక ప్రాతినిధ్యాలు ఏర్పరిచి, ప్రజా స్వామ్య ప్రియులు ప్రజా ప్రతినిధులుగ రాకుండుటకు బ్రిటిష్ ప్రభుత్వ మెంతో కుట్ర సల్పింది. కాని ప్రజా విప్లవ తరంగంలో జాతీయ విద్రోహులు కొట్టుకు పోయారు. 11 రాష్ట్రాలలో 7 రాష్ట్రాలలో కాంగ్రెసుకు పదవులు లభించాయి.

బెంగాల్, పంజాబ్, అస్సాం, సింధులలో, బూటకి రాజ్యాంగపు కృత్రిమ నిబంధనల వలన ప్రజా స్వామ్య ప్రియులు, నిజమగు ప్రజా ప్రతినిధులు, పదవులకు రాలేక పోయారు. జాతీయ విద్రోహులు, ప్రభుత్వానికి అడుగులకు మడుగులొత్తువారు ప్రభుత్వానికి వచ్చారు. అట్టి వాటిలో బెంగాల్ హక్ మంత్రివర్గ మొకటి.

ఫజ్లుల్ హక్ 'కృషక్ ప్రజా' పార్టీకి చెందిన వాడు. ఎన్నికల సమయంలో రైతులకు అనేక వాగ్దానాలు గావించాడు. జమీందార్లకు వ్యతిరేక ప్రచారం గావించాడు. జమీందార్లకు వ్యతిరేకంగా తాను రైతుల ప్రతినిధిని అన్నాడు. "కాంగ్రెస్‌లో జమీందార్లు ఉన్నారు. కాంగ్రెసుకు ఓటీయ వలద"ని అన్నాడు. నిజమే నని పాప మమాయక ముస్లిం వోటరులు నమ్మారు. కృషక్ ప్రజా పార్టీ కార్యక్రమం రైతులను బాగుచేయునట్లుగానే కన్పడింది. ఫజ్లుల్ హక్ ప్రజల కష్టాలు గ్రహింప గలిగాడు. వారి కోర్కెలను నినాదంగా తీసుకొని ఎలక్షన్ రంగంలోకి దిగాడు. దీనికి తోడు బెంగాల్ కాంగ్రెస్ కొంత తప్పు గావించింది. వ్యవసాయిక కార్యక్రమాన్నిచ్చి, దానికై పోరాడుదామని చెప్పలేక పోయింది. దీనితో రైతు జనసామాన్యం అంతా—ముఖ్యంగా ముస్లిం రైతులు—ఫజ్లుల్ హక్కును బలపరచారు.

250 సభ్యులలో (అసెంబ్లీ) ప్రజా పార్టీ వారు 35 మందే యైనను, ఇతర కృషిక పార్టీ సహాయంతోను, ముస్లిం లీగ్ సభ్యుల సహకారంతో ఫజ్లుల్ హక్కు పదవిని కాగల్గినాడు.

కాని మంత్రిత్వము స్వీకరించిన నాడే, ప్రజా పార్టీ కార్యక్రమం నీట గల్పినాడు. మంత్రులలో జమీందార్లను కల్పుకొన్నాడు.

అటు కాంగ్రెస్ మంత్రిత్వములు స్వీకరించిన రాష్ట్రాలలో ప్రజా ఉద్యమం విజృంభించింది. పౌరసత్వ హక్కులు విశాలపరచ బడినాయి. వాక్సభా సమావేశ స్వాతంత్ర్యాలు చాలవరకు ఏర్పడినాయి. ప్రజలకు మేలొనరించు చట్టములు కావించ బడినయి. రాజకీయ ఖైదీల విడుదల విరివిగా సాగింది. వీటి అన్నింటి వలనా ప్రజా ఉద్యమం పెంపొందడమేగాక, వారిలో వర్గ చైతన్యము వృద్ధి పొందింది. సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమం విస్తరిల్లినది.

ఈ మహా ఉద్యమ విప్లవాగ్నికి భయపడి, ప్రపంచ పరిస్థితుల వలన చిక్కులలో పడియున్న బ్రిటిష్ ప్రభుత్వానికి కాంగ్రెసేతర రాష్ట్రాలు ఆధారా లయినాయి. ఇప్పుడిప్పుడే ఎగుర్కొనుచున్న పంజాబు వ్యావసాయిక విప్లవాగ్నిని చల్లార్చుటకు, పంజాబ్‌లో సికిందర్ హయత్ ఖాన్ ప్రభుత్వము, కార్మికులలోను, కర్షకులలోను, మధ్య తరగతులలోను నిరంతర అసంతృప్తికి గురియైన బెంగాలులో హక్ ప్రభుత్వము సామ్రాజ్య వాదులకు లభించింది.

కాని, కాంగ్రెసు మంత్రివర్గాల ప్రజోపయోగ కార్యాలు ఈ మంత్రివర్గాలను దెబ్బ కొట్టినయి. ప్రజలలో అసంతృప్తి హెచ్చినది. తోటి కాంగ్రెసు రాష్ట్రాలలో ప్రజలనుభవించు హక్కులైన మనకేల యుండరాదని తలచ సాగారు. అందుచేతనే ఆందోళన ప్రబలింది. అందుచేతనే ఈ మంత్రులు సైతము కాంగ్రెసువారిని అనుకరించడానికి ప్రయత్నింపవలసి వచ్చింది. కాని క్రియ సున్న.

బెంగాల్‌లో ఫజ్లుల్ హక్కు ప్రజలకు కొనివచ్చిన నూతన ఆశాజ్యోతి ఏమిటి? ఈ 18 నెలలో అతడు గావించిన ప్రజోపయోగ కార్యాలు ఏమిటి? ప్రతి సమస్యలోను హక్ తాను ప్రజలకు గావించిన వాగ్దానాల నీడ సామ్రాజ్య వాదులకు లొంగి సలాములు కొడుతున్నాడు.

ఉదాహరణకు రైతుల విషయం తీసుకొందాం. రైతుల దారిద్ర్యాన్ని, కష్టాల్ని తొలగించడానికి ప్రయత్నించినట్లు నటిస్తేగాని మంత్రిత్వం పొందడం కష్టమని తలచి ఆనాడు ఎన్నికలలో విరివిగా వాగ్దానాలు గావించాడు. తర్వాత టెనెన్సీ బిల్లు వచ్చింది. దానిక్ గవర్నరుల్లు పెడితే ప్రజా సామాన్య బలాన్ని ఆధారం చేసుకొని కాంగ్రెసు మంత్రులవలె పోరాడక చేతులు ముడుచుకొన్నారు. దీనివల్ల బెంగాల్ మంత్రులు, ఈ టెనెన్సీ బిల్లును హృదయ పూర్వకంగా తెచ్చిందికూడా కాదని స్పష్టమౌతుంది.

ఇక కార్మికుల విషయం చూద్దాం. పరిశ్రమల విషయమైగాని, కార్మికుల విషయమైగాని హక్ మంత్రివర్గం ఏ మాత్రం తీవ్ర దృక్పథం తీసుకోలేదు. పైగా కార్మికుల నణచేందుకు, పోలీసు—మిలిటరీ దళముల లాగా మంత్రి వర్గమే, ప్రవర్తించింది. ఈ విషయమనే ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షుడు సురేష బెనర్జీ బెంగాల్ మంత్రివర్గం, కార్మికోద్యమాన్ని శత్రు భావంతో చూచిందని సెలవిచ్చాడు. క్రిందటి సారి జరిగిన జ్యూట్ మిల్లు కార్మికుల బ్రహ్మాండమైన సమ్మె సమయంలో కార్మిక మంత్రియైన సుహ్రావర్దీ, కార్మికులలో మత కక్షలు పెంచి సమ్మెను భగ్నం చేయాలని ప్రయత్నించి విఫలుడయ్యాడు.

పోనీ పౌరసత్వ హక్కుల చూద్దాం. నిర్బంధ విధానానికి పెట్టింది పేరు బెంగాల్. పూర్వపు నిరంకుశత్వం పోయి, క్రొత్త రాజ్యాంగంలో ఈ క్రొత్త మంత్రులు వచ్చినా, పౌరసత్వ హక్కులకు రక్షణ కల్గలేదు. ఏదో వంకబెట్టి పత్రికా స్వాతంత్ర్యము హరింపబడకుండ ఉండలేదు. ప్రజాందోళన వలన, కాంగ్రెస్ నాయకుల ఒత్తిడి వలన కొందరి రాజకీయ ఖైదీలను విడుదల చేసినా, ఇంకా, వందల కొలది జైళ్లలో, మలేరియా గల ప్రదేశాలలోని డిటెన్షన్ క్యాంపులలో మ్రగ్గుచున్నారు. విడుదల అయిన వారి గతి కూడ యేమిటి? ఏదో ఒక వ్యాధిచే మరణించుట. విడుదలయిన వారికి నిరుద్యోగ సమస్య ఎదుర్కొంటూనే ఉంది. పోలీసుల ఒత్తిడి తగ్గనూ లేదు.

ఏవిధంగా చూచినా హక్ మంత్రివర్గం ప్రజలకు మేలు కలుగచేయ లేదు. బుద్ధి చాతుర్యముగాని, రాజకీయ నైపుణ్యం గాని చూపెట్టలేదు ఫజ్లుల్ హక్.

ఏనాడు రైతులకు హక్ విద్రోహం తలపెట్టాడో, ఆనాడే, నిజమయిన రైతు ప్రతినిధులు అతని పార్టీ నుండి విడిపోయారు. ఆనాటి నుండి నేటివరకు మంత్రి వర్గ ప్రతికూల పక్షం వృద్ధి అవుతూ వచ్చింది.

హక్‌పైనను, అతని అనుచరులపైనను అవిశ్వాసం తెలియ జేయడానికి కాంగ్రెస్ తీవ్ర ప్రయత్నం చేసింది. ఏ 53 సభ్యులలో గల కాంగ్రెసు 111 ఓట్లను సంపాదించ గల్గింది. సోమవారం నాడు ప్రతిపాదింపబడిన విశ్వాసరాహిత్య తీర్మానం 19 ఓట్ల భేదంతో (130—111) ఓడిపోయింది.

ఈ తీర్మానం ఓడిపోయినంత మాత్రాన ఎవరూ నిరుత్సాహపడ నవసరం లేదు. ఈ అవిశ్వాసం రాష్ట్రమంతటా గత వారం జరిగిన పెక్కు సభలలో వెల్లడిఅయింది ప్రతిపక్షులను. మతోద్రిక్తుల చేతను, రౌడీల చేతను నాశనం గావించడానికి హక్ చేసిన ప్రయత్నం వ్యర్థమే. ఈ దెబ్బతో—తాత్కాలికంగా మంత్రివర్గం జయం పొందినా—ఫజ్లుల్ హక్ బండారం బయట పడింది. చైతన్య మందిన ప్రజలు, క్షుధార్తులగు రైతులు, స్వాతంత్ర్య ప్రియులగు ప్రజా సామాన్యం, ఫజ్లుల్ హక్ మంత్రివర్గ పతనం త్వరలో చూడక మానదు!

కార్మిక హక్కుల కాపాడే 'రంగా' గారి బిల్లు

వివిధ పరిశ్రమలలో కార్మికుల పోరాటాలు

కార్మిక సమస్యలు

కార్మిక చట్టానికి సవరణ.

కార్మిక సంఘాలను గురించి కేంద్ర శాసన సభలో ఉపపాదింపబడ నున్న రంగా గారి బిల్లును గూర్చిన వాంశాలను గత నవశక్తిలో ప్రకటించాము. దానిని గూర్చి విపులంగా తెలుసుకోవాలి.

హిందూదేశంలో ట్రేడ్ యూనియను అక్టు 1926 లోనూ, కార్మిక పరిష్కార చట్టం 1929 లోనూ ఏర్పాటు చేయబడ్డవి. ఇంతకు మునుపు దేశ మంతటా జరిగిన సమ్మెలే వీనికి హేతువులు. అప్పుడు కార్మికుల హక్కులను భగ్నంచేస్తూ యజమానులకు లాభకరంగా ఉండే పద్ధతి మీదనే బిల్లులు ఏర్పాటు చేయబడినవి. అయినప్పటికీ కార్మికులు సమ్మెలు మానలేదు. బిల్లులు వారి పోరాటమును ఆపలేక పోయినవి. ప్రభుత్వ నిర్బంధం ఎక్కువైనకొలదీ, కార్మికుల పోరాటశక్తి, సంఘీభావము, రాజకీయ చైతన్యం వృద్ధిపొందుతూ వచ్చాయి. అందుచే ఎప్పటికప్పుడు బ్రిటిషు ప్రభుత్వం ఆ శాసనంలో మార్పులు తీసుకవచ్చి కార్మికుల విజృంభణాన్ని అణచివేయుటకు ఏర్పాట్లు చేసుకుంది. అవి కార్మికులకు అడ్డుతగిలి నప్పటికీ, కార్మికుల పోరాటాన్ని ఆపలేక పోయాయి. 1936 లో యీ కార్మిక తగాదా బిల్లుకు మరియొక సవరణ "కూలీ బట్వాడా బిల్లును" ఢిల్లీ శాసనసభలో తెచ్చింది ప్రభుత్వం. దానికి మోడీ "ఆకస్మిక సమ్మెలను అక్రమముగా ప్రకటించాలనీ అట్టి సమ్మె జరిగినచో కూలీల 13 రోజుల జీతం కోయాలనియు" సవరణ ఒకటి పెట్టాడు అప్పటికి ఢిల్లీ శాసనసభలో కాంగ్రెసు పార్టీ మెజారిటీ పార్టీగా వుంది. భులాభాయి, పంతుగార్లు నాయకులు. వారిద్దరు ఆ సవరణకు రహస్యంగా సహాయపడ్డారు. రంగా, గిరిగార్లు వ్యతిరేకించారు. కాంగ్రెసు పార్టీ ఆ సమయంలో ఒక నిర్దిష్ట దృక్పథాన్ని అవలంబించ లేదు. కార్మికులు దేశమందలి ఇతర ప్రజలు ఆ సవరణను నిరసించారు. సవరణ నెగ్గింది. అదీ అమలులో పెట్టలేక పోయింది ప్రభుత్వం ప్రజా ఉద్యమం వెల్లువలా పొంగి వస్తూంటే ఇటువంటి బిల్లులు ఆగుతాయా! మన కాంగ్రెసు నాయకులు సరిగా దానికి సహాయం మాత్రం చేయలేక పోయారు. అట్టి పంతుగారే మొన్న కాన్పూరులో కార్మికుల హక్కులను సంకుచిత పరచినా, కార్మికులకు వ్యతిరేకముగా యజమానుల తరపుకు పోలేక పోయారు. ఇది కార్మికులు కాంగ్రెసును బలపరుస్తూ చేసిన పోరాట ఫలితం.

ఢిల్లీ శాసనసభలో, ఈ కార్మిక తగాదా చట్టానికి మరొక సవరణ వచ్చింది. రాజకీయ సమ్మెలను అక్రమం చేయడం, సమ్మెకు ప్రోత్సహించే ఉపన్యాసాలు అక్రమ మనడం మొదలగు వాటిని గూర్చిన ఈ సవరణ విషయంలోకూడ కాంగ్రెసు పార్టీ వారు తటస్థంగా ఊరకున్నారు. యిదికూడా కార్మికుల హక్కులను భంగపుచ్చేదే. అదీ ప్యాసయింది. ఇందులో కూడా కార్మికులకు కాంగ్రెసు నాయకులు న్యాయం గలిగించ లేకపోయారు. కాని, తటస్థంగానైనా ఉండి వెనుకటికంటె ఒక మెట్టు ముందుకు పోయారు.

ఇప్పుడు మళ్ళీ తిరిగి రంగాగారు ఇంకొక బిల్లును పెట్టనున్నారు. ఈ బిల్లు కార్మికులకు చాలా లాభకరము. ఇది 1926 లో చేయబడిన కార్మిక సంఘాలకు సంబంధించినది. రిజిస్టరు చేయబడిన కార్మిక సంఘాలను యజమానులు గుర్తించి తీరాలి అని మొదటి భాగం. యీ హక్కును స్థాపించుకొనుటకు ఎన్నో సమ్మెలను చేశారు కార్మికులు. అనేక బాధలు పడ్డారు. జీతాలు పోగొట్టుకొన్నారు. జైళ్ళకు పోయారు. కాని ప్రభుత్వం మాత్రం తనను గానట్టుగా ఊరకొని, కార్మికులకు నష్టములను కల్పించే శాసనాలనే చేస్తూ వచ్చింది. వారిని అనేక నిర్బంధాలకు గురిచేసింది.

శాసన సభలకు, స్థానిక సంస్థలకు, కార్మిక సంఘ కమిటీలకు, సభ్యులుగా ఎన్నుకోబడ్డ కార్మికులైన కార్మిక సంఘ సభ్యులకు జీతం నష్టంపై సెలవు ఇవ్వాలని రెండవ భాగం.

మొదటిది ఉల్లంఘిస్తే మొదటి వారానికి రు. 50 లున్ను తరువాత ప్రతి వారానికి రు. 50 లున్ను జరిమానా యజమానులకు వేయాలి. రెండవది ఉల్లంఘిస్తే ప్రతి పర్యాయము రు 500 లు జరిమానా విధించాలి" అని రంగాగారు 3వ క్లాజు పెట్టారు. ఇది అత్యంత అవసరము. ఎందుచేతనంటే యీనాడు మద్రాసు శాసనసభలో కార్మికుల తరపున ఎన్నుకోబడిన కార్మిక సంఘ సభ్యుడు కార్మికుడుగా యిప్పటికీ పనిచేస్తూ వున్నారు వి. వి. నరసింహంగారు. యీయన శాసన సభా సమావేశానికి వెళ్ళడానికై సెలవు అడిగితే యం. యస్. యం. రైల్వే ఏజంటు ఆ సెలవును నిరాకరించారు. ఎందుకంటె వి. వి. నరసింహంగారు శాసన సభ్యుడుగా ఎన్నుకోబడడం? హాజరయేందుకా? కాదా?

ఉన్న ఫ్యాక్టరీ అక్టునే యజమానులు సరిగా అమలు జరుపరు. యిక యిది లెక్కయా? ప్రభుత్వం శాసనం బారినుండి తప్పించుకోడానికి ఎన్నో కుతంత్రాలు పన్నుతారు. యిట్టి వారిని దండించుటకు శాసనం ఉండితీరాలి. కార్మిక సంఘాలను గుర్తించుటే గాక, వాటిని రిజిస్టరు చేయుట మొదలగు విషయాలలో యిప్పుడు ప్రభుత్వం అవలంబించే నిబంధనలు వదలి అ. భా. కార్మిక సంఘం సూచించే విధానాన్ని అవలంబించ వలసినదని సవరణ ఉన్నచో యీ బిల్లు పూర్తిగా కార్మికోద్యమమును వృద్ధి చేయుటకు సహాయ పడుతుంది. ఇప్పుడు కాంగ్రెసు పార్టీవారు దీనికి సుముఖంగా ఉండి ఒకే దీక్షతో పనిచేసినచో ఈ బిల్లు నెగ్గగలదు. కాంగ్రెసు పార్టీ సహాయమే చాలదు. ప్రజలు కూడా ఊతం ఇవ్వాలి—అన్ని కార్మిక సంఘాలు ప్రజా సంఘాలు కాంగ్రెసు సంఘాలూ ఇందు విషయమై తీర్మానాలు చేసి ప్రభుత్వానికి, ఉపపాదకులు రంగాగారికి, కాంగ్రెసు పార్టీ నాయకులు భులాభాయిగారికి పంపి ఆందోళన సాగించాలి.

మిల్లు కార్మికులు

సామర్లకోట

సామర్లకోట పంచదార మిల్లులో 25 వ తేదీని ప్రారంభింపబడిన సమ్మె ముగిసినది. సమ్మెలో 800 మంది పాల్గొన్నారు. సుమారు 10 రోజులు జరిగింది. మద్రాసు కార్మికశాఖ కార్యదర్శిగా ఎగు బి. యస్. మూర్తిగారు యీ తగాదా పరిష్కారం చేయడానికి 1వ తేదీని సామర్లకోట వెళ్ళి కార్మికుల హక్కులను నెరవేర్పిస్తానని వాగ్దాన మిచ్చినమీదట కూలీలు, అన్నిటినీ నెరవేర్చాలనియు లేకున్న మరల సమ్మె చేస్తామనే షరతుపై సమ్మెను విరమించారు. 2వ తేదీ పనిలోకి వెళ్ళిరి.

యీ ఫ్యాక్టరీకంపెనీ యజమాని అన్నమాట పైనిలచి మంత్రుల మాటలనైనా సఫలముచేయునా అని అనుమానం తోచుచున్నది.

గత సంవత్సరము సున్నపు కల్లు గీతగాండ్రు తాటి బెల్లపుధరను హెచ్చించవలసినదని సమ్మె చేశారు. ఆవిషయంలో కార్మిక మంత్రి గిరిగారుకూడా గీతగాండ్రకు న్యాయం చేకూర్చాలని ప్రయత్నాలు చేశారు. యీకంపెనీ యజమానిమాత్రం చాలా మూర్ఖంగా పట్టుబట్టి వప్పుకోలేదు. ఆఖరికి గిరిగారు పట్టుబట్టిబెల్లపుధర పుట్టి 1కి 0—8—0 మాత్రం ఎక్కువ చేయించగలిగారు. అందుచే యీ సామర్లకోట పంచదార కూలీల విషయంలో ప్రభుత్వంవారు చాలా తీవ్రమైన చర్య తీసుకొని చాలా గట్టి పట్టుపట్టి పూనుకొనిననేగాని ఆ ఫ్యాక్టరీకంపెనీ యజమాని లొంగడు.

ఇందుకై ప్రజలు మన మంత్రులకు ఊతం ఇవ్వాలి, ఒకవేళ మంత్రిగారి సలహానుకూడా త్రోసిపుచ్చి యజమాని ప్రవర్తించినచో తమ హక్కులకై పోరాడుటకు కార్మికులు ఇప్పటి నుండియు తయారుగా నుండాలి.

హింగణఘాట్.

హింగణఘాట్‌లో 3,500 మంది బట్టల మిల్లు కూలీలు సమ్మె చేస్తున్నారు. కారణాలు, ఇదివరకు జీతాల కోతలలో ½ వంతున కూలీ హెచ్చించాలని కూలీలంటారు. మధ్య పరగణాల ప్రభుత్వం 100 కి 60 వంతునే హెచ్చిస్తానని చెప్పింది. వీరిద్దరికి తేడా నూటికి 15 దగ్గర. దరిద్రంలో బాధపడుతూ ఉన్న కూలీలకు పూర్తి కూలి భర్తీ చేయకపోతే సరేసరి; ½ వంతైనా భర్తీ చేయించవలసిన బాధ్యత కాంగ్రెసు మంత్రులపై మరీ ముఖ్యంగా వున్నది. యీ సందర్భములో. జూలై 1వ తేదీనుండి 3500 మంది బట్టల మిల్లు కూలీలు సమ్మె ప్రారంభించారు. మధ్య రాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షుడు జమ్నలాల్ బజాజ్‌గారు కొన్ని సూచనలను చేశారు. వాటినీ, సమ్మె కమిటీ వారు నిరాకరించారు. ఇప్పుడు రవిశంకర శుక్లాగారు మరి ఇతరులు కార్మికుల తరపు ప్రతినిధులతో సంప్రదించి 60% కు దాటుటకు ప్రభుత్వానికి వీలులేదనియు, కొత్త సూచనలను ఇవ్వవలసినదనియు కార్మిక నాయకులను కోరారు. కార్మిక నాయకులు కొంత గడువును కోరారు. కాని యీ విషయమై కాంగ్రెసు నాయకులు గాని మంత్రులుగాని యింత పట్టుబట్టి హెచ్చించకుండా ఉండుట అక్రమము.

కోయంబత్తూరు

రాధాకృష్ణ మిల్లులో పనిలోనుండి తొలగింపబడిన కూలీల విషయమై ఒక నిర్ణయమును ఇచ్చుటకు ఒక ప్రయివేటు మధ్యవర్తి సంఘము ఏర్పాటు చేయబడినది. ఇరుపక్షాల వారు అందుకు అంగీకరించారు. ఆసమ్మె ఆగిపోయింది. లోగడ కోయంబత్తూరులో జరుగుతూవచ్చిన బట్టల మిల్లు కూలీల సమ్మెల విషయమై ప్రభుత్వం వారు వేసిన విచారణ కమిటీ రిపోర్టు ప్రభుత్వ నిర్ణయం ప్రకటిత మైనది.

మద్రాసు

అగ్గిపెట్టెల ఫ్యాక్టరీలో సమ్మె విషయమై విచారించుటకు మద్రాసు కలెక్టరును ప్రభుత్వం నియమించుటచే సమ్మె ఆపుచేయబడినది.

ఝరియా

జీలగోర, బొగ్గుగనులలో కూలీలను పని నుండి తొలగించినందులకు 500 మంది కూలీలు సమ్మెచేశారు. ఆగష్టు 1వ తేదీని యజమానులకు కూలీలకు ఒడంబడిక కుదిరింది. జీతాలు కూడా ఎక్కువ చేయవలసిందని సంఘాన్ని గుర్తించవలసిందని అదనపు షరతులుపెట్టి కూలీలు సమ్మెను ఆపలేదు. తదుపరి 3 వ తేదీని యీ విషయమై గనుల సూపరింటెండెంటుగారు మాట్లాడినమీదట వారి మొదటి హక్కులను అమలుజరిపే షరతుపై వారు సమ్మెను ముగించిరి.

కలకత్తా

టంకశాలలో 200 మంది కూలీలను తగ్గించారు. వారిని తిరిగి పనిలోకి తీసుకొనకున్నచో సత్యాగ్రహం చేస్తామని ప్రభుత్వానికి నోటీసిచ్చారు.

కుల్టీ, హీరాపూర్, ఇనుము ఫ్యాక్టరీలలో జరుగుతూఉన్న సమ్మె సందర్భంలో మధ్యవర్తి పరిష్కారపు సంఘమును ప్రభుత్వము వారు ఏర్పరచారు.

అచ్చు పనివారు

ఏలూరు.

మంజువాణీ ప్రెస్ పనివారు 12—7—38 తేదీనుంచి ఇప్పటివరకునూ సమ్మె చేయుచున్నారు.

మంజువాణీ ప్రెస్ పనివారలు అకుంఠిత దీక్షతో తమ కనీసపు కోర్కెలు నెరవేర్చుకొనుటకు సమ్మె చేయుచున్నారు. ఇప్పటివరకు 25 రోజులు గడచినవి. సమ్మె చేయుచున్న వారిలో ఎవరును పనిలో ప్రవేశించలేదు. మద్రాసు నుంచి 4 గురు క్రొత్త పనివారిని యజమానులు ప్రవేశ పెట్టుకొనిరి. వారికి యజమానులు భోజన సదుపాయములు ప్రెస్ ఆవరణలోనే జరుపుచున్నారని తెలియుచున్నది.

(మిగతా 22 వ పేజీలో)

"ఏనాటికైనా జయం మాదే"

గొరిల్లా యుద్ధాలలో ఆరితేరిన వాళ్లు కమ్యూనిస్టులు. కమ్యూనిస్టు సేనాని, గొరిల్లా యుద్ధాలకు పెట్టినదిపేరు అయిన చూటే[illegible] జపాను యుద్ధంలో మొదటి 6 నెలలలోని తన అనుభవాలను ఈ క్రింది వ్యాసంలో వివరించాడు.

[illegible] రోజులలో యుద్ధరంగంలోకి [illegible] సేనాని జంగ్-కై-షేక [illegible] జనరల్ [illegible] మా సేనాధిపతి. మా సేనలు, [illegible] బయలుదేరినవి. [illegible] యుద్ధానికి [illegible].

దొంగదెబ్బలు కొట్టాం.

[illegible] అయింది.

[illegible]

[illegible] (Hand to hand fight) [illegible]

[illegible] జపాను వారికి [illegible] పోరాటంలో [illegible] చెయ్యవు. దీనికి తోడు జపానువారికి చేద [illegible] యీ విధంగా జపాణా సేనలను [illegible] వాటిని ఉపయోగించడంలో కూడా [illegible] జపాను సేనలను ఎదురుబడి [illegible] అందుచే వారి బలహీన [illegible] యీ రంగానే [illegible] సేనలు [illegible] సాగి [illegible] వారిని [illegible] మేము జయింప గలుగు [illegible] ఈ యుద్ధంలో అల్లాగే చేశాం. యుద్ధం జరిగినంత కాలమూ మావాళ్ళు ఒకే పట్టుమీద [illegible] జపానువారిలో ఉత్సాహమే లేదు.

[illegible] లోపం వుంది. యుద్ధం జయ [illegible] మావాళ్ళెవరో జపానువారెవరో [illegible] ప్రారంభించారు. [illegible] చాలామంది గాయ [illegible] దీనికి తోడు [illegible] (ప్రియం [illegible]) లో [illegible] లేదు.

2

[illegible] యుద్ధంలో జపానువారు యుద్ధ శిభా [illegible] రైలు అన్ను [illegible] ప్రయాణ సౌకర్యాలను [illegible] గొరిల్లా ముఠాలు పంపారు.

జపానువారు జావలో 21 రోజులు బదికేటట్లు చేశాం.

సరే మేము ఎప్పటి పద్ధతినే అవలంబించాం. యుద్ధరంగంలో ఎంతమంది సేనలను పంపాయో అంతకంటె ఎక్కువమందినే యిలర్రా పంప గలిగాం. [illegible] పట్టుకొని, వంతెనలు రోడ్లు, రైలు మార్గాలు నాశనం చేశాము. ఇది చూచి జపానువారు ఇంజనీర్లు [illegible] యంత్రాలను కూడా కొత్త [illegible] వాటిని కూడా చాలా [illegible] సామగ్రి [illegible] ఉపయో [illegible] అయినా యీపర్యాయం [illegible] రాధారీని పూర్తిగా ఆపుచేయలేక [illegible] యీ యుద్ధరంగంలో సంవలసమ [illegible] సప్లయిలు కొట్టివేయడం వల్ల [illegible] సేనలు [illegible].



యిల్లా 21 రోజులు గడిచాయి.

తూర్పు షెన్సీలో క్లిష్ట పరిస్థితి వల్ల గాని, లేకపోతే ఇందులో కూడా పూర్తిగా జయించే వాళ్ళమే. ఆధునిక ఆయుధ బలం గల విరో ధిని యుద్ధంలో ఓడించాలంటే రంగంలో కంటె రెట్టింపు చురుకుగా సప్లయిలను రాకుండా ఆపు చేయాలి. సేనలకు యంత్రాలపై ఆధారం ఎక్కువైనకొద్దీ, సప్లయిలు అన్నీ సరిగ్గా జర గాలి. లేకపోతే వాటి పని హుళక్కే. వీటిని కొట్టినట్లయితే, వీటిని రక్షించుకోడానికి యుద్ధ రంగం నుండి కాల్బలం వెనక్కి పోవాలి. అందుచే, సేనకు ముందు నడక అప్పుతుంది.

విరోధుల సప్లయిలను చెడగొట్టటందుకు ఎక్కువమంది జనం కావాలి. ధైర్యం ఉండాలి. [illegible] తెలివి. క్షణంలో నిశ్చయం చేసుకోవాలి. చేసుకొంటూనే కదలి పోవాలి. రోడ్లు, వంతెనలు, డిపోలు వగైరాలు పాడు చేయడంలోనే వారు మునిగిందాలి. అది జయ ప్రదంగా జరగాలి. దీనితో యుద్ధరంగంలో వున్న సేనల ఉత్సాహం మిక్కిలి మీరుతుంది.

గొరిల్లా యుద్ధంవల్ల, నిలచి చేసిన యుద్ధం లోకంటె ఎక్కువమందినే చంపగలము. విరోధి సేనలకు సప్లయిలు అపుచేయ గలుగు తాం. దానితో రంగంలోని విరోధి సేనలు నిరా ధార మవుతాయి. అందులోనూ ముఖ్యంగా బల హీనమైన దేశం శక్తివంతమగు విరోధి తనను ఆక్రమించే యిప్పుడు రక్షణకు ఇదే సరి యైన పద్ధతి.

3

[illegible] జక్వాకాలో యుద్ధము చాలా క్లిష్ట స్థితిలో వుండగా, తూర్పు షెన్సీలోనున్న మా చీనా సేనలకు సహాయం చేయడానికి జపాణావారిని ఒక పెడనుండి కొట్టవలసిందని మా దళం, ఒకటి పంపాము—జనరల్ యమా గిషీ నాయకత్వాన జపాను సేనలు పింగ్‌టింగు లోనూ. దాని పడమటి భాగంలోనూ ప్రవేశిం చాయి. మాకూ వాళ్ళకీ ఒక యుద్ధం జరిగింది.

ముందుకు పోతే నుయ్యి, వెనక్కి పోతే గొయ్యి.

కొద్దిమంది సేనతో మేము మాటోకోను వశ పర్చుకొని చాలమందిని చంపాం. జపానువారిని ఒక రోజే ఆపుచేయ గలిగాం. వారు ముందుకు సాగిపోతూంటే మేము ప్రక్కకు తప్పి దాక్కొ న్నాము—జపాను సేనలు సాగిపోతున్నాయి. ముందు కాల్బలాన్ని వెళ్ళిపోనిచ్చాం. మధ్య భాగం వచ్చింది. రాధారీ, ఏర్పాటుచేయుట వార్తాహరణము, ఈ భాగం పని. దానిమీద పడ్డాం—ముందు జపాణా కాల్బలం. వెనుక జపాణా కాల్బలం. మధ్య సంబంధం తెగగొట్టి వేసే సరికల్లా, జపానువారిలో అరాజకం వచ్చే సింది. భయంకలిగి అటుగు ఎటూ పడలేదు. అంతే. అక్కడ సైన్యం అంతా ఒక క్రమంలో ఏర్పాటు చేసుకొని యుద్ధానికి తలపడవలసి వచ్చింది. అహోరాత్రులు [illegible] రోజులు జరి గింది ఆ యుద్ధం. మళ్ళీ ఇల్లాగే జరుగుతుందే మోనని, సరియైన మార్గాన పోయేముందు జపాణావారు చుట్టుప్రక్కల అంతా వెతుకుటకై కొన్ని రోజులు పట్టింది. దీనివల్ల శత్రువులలో కొంచెం చనిపోయారు. తూర్పు షెన్సీలో మా వాళ్ళకూ సహాయం చేశాము. జపానువారి సప్ల యిలు కొన్ని రోజులు ఆపుచేయాలనే ఉద్దే శ్యంతో చేసిన యీఅటకాయింపు సఫలమైంది

ఇందువల్ల మేము నేర్చుకొన్న విష యాలు. మా చిన్న పరికరాలతో జపాను సేన లను ఎదిరించడం కష్టం. కాని గొరిల్లా పద్ధతి అవలంబించి వారు కదలి పోయేటప్పుడు వాళ్ళకు దొరకకుండా, ఎడాపెడా, మధ్యనా కొట్టి నట్లయితే, జపాణా సేనల క్రమం చెడి పోయి అలస్యం అవుతుంది. వాళ్ళనుకొనిన ప్లానంతా నాశనం చేయగల్గుతాం. ఇందులో అంతే జరిగింది. కొద్దిమంది సేనతోనే యింత హడావుడి చేసి వారికెంతో నష్టం కల్పిస్తే ఇంక కొంచం సహాయం వచ్చినట్లయితే వారిని ఓడించే వాళ్ళము.

4

మా గొరిల్లా సేనలు పూషింగ్‌లోని టోమా క్వాణ సెప్టెంబరు 10వ తేదీని ప్రవేశించాయి. సెప్టెంబరు 23వ తేదీని జపాను సేనలను ఎదు ర్కొన్నాం. హోపే, చారార్ రాష్ట్రాలలో బాగా లోపలి గ్రామాలలోకి చొచ్చుకుపోయి 16 ప్రాం తాలు వశం చేసుకున్నాము—ఎక్కడికక్కడ విరోధుల రాధారీ సౌకర్యాలన్ని-జపాను ఏర్పర చిన ప్రభుత్వాన్ని కూలద్రోసి, నాశనం చేస్తూ చీనా జాతీయ ప్రభుత్వం స్థాపించడం. ప్రజల కందరకు ఆయుధాలు సప్లయి చేయడం మొదలుపెట్టాము.

గొరిల్లా యుద్ధాలతో ప్రజలకు ఉత్సాహం ఇచ్చాం.

ఈ విధంగా జప్సాణాకు వెనుకవైపున జపాణా వ్యతిరేక ప్రచారం, జరుగుతూ వుండేది. తాము ప్రచారం చేయడమే కాకుండా కట్టుదిట్టమైన ప్రజా సైన్యాలు కూడా తయారుచేసి వారూ మేమూ కలసి జపాను సప్లయిలను తుదముట్టించే టందుకు పూనుకొనే

వారము—దీనివల్ల జపానువారు ఇరుకులో పడి చాలా బాధ పడుతున్నారు. అసలంతా ఎందుకో మా గొరిల్లా సేనలను ఊడ్చి వేసేందుకు జపానువారు 30,000 సైన్యం పంపించారు. వాళ్ళని ఎన్నో యుద్ధాలలో ఓడించేశాము.

సంగ్, యంగ్ అనే, మా సేనాధిపతులు ఇద్దరు సేనలలో జపానువారి సప్లయిలు చెదర గొట్టడమే కాకుండా, వారి సేనలు ఎక్కడ ఎక్కడికి పోతూ వున్నదీకూడా చూసి తెలియ జేస్తూ వుండేవారు. దీనివల్ల ఉత్తర చీనా ప్రజ లలో ఉత్సాహం హెచ్చిపోయి, వారు తమంత రామే జపానువారిని ఎదిరించి పోట్లాడడం ప్రారంభించారు. అక్కడ జపాణాచే ఏర్పాటు చేయబడ్డ ప్రభుత్వం జపాన్‌వారికి ఏసహాయము చేయుటకు సాహసించనైనా లేకపోయింది. గత్యంతరం లేక జపాణావారు రైల్వేస్టేషను లన్నిటను, డిపోల వద్దను సైన్యాలను కాపలా పెట్టుకొనవలసి వచ్చింది.

దీని నుండి మేము నేర్చుకొన్న పాఠాలు. కొత్తగా జపానువారిచే ఆక్రమింపబడిన చోట్లకు మా గొరిల్లా సేనలను పంపాలి. జపానువారు జయించి పోయిన ప్రదే శాలలో మా ప్రభుత్వమును పునస్థాపించి ప్రజ లను కట్టుదిట్టం చేసి విరోధి సేనల సప్లయిలు వగైరాల్ని నాశనం చేసి తీరాలి.

ఈ లోపుగా మా పని వల్ల మేము సరియైన కార్య విధానాన్ని అవలంబిస్తూ మా గొరిల్లా లున్నంత కాలం ప్రజల కేమీ భయం లేదని ఋజువు చేసి, ప్రజాసైన్యాలు తయారు చేయాలి. ఈ విధంగా జపాణావారికి వ్యతిరేకంగా చిన్న చిన్న గొరిల్లా గుంపులు పెద్ద పెద్ద సైన్యాలను తయారు చేయ గలుగుతాయి. దీనితో పెద్ద పెద్ద [illegible]ను కూడా విధ్వంసం చేయడానికి [illegible]ది.

5

[illegible]పోయింది. మేము జపాన్ [illegible]ము. దీనివల్ల జపాన్‌వారు ఎంత[illegible]. గొరిల్లాలను ఓడించ దానికి, కా[illegible] చేసుకోడానికి ఇటగాకీ సేనాని సేనలు వెనుకకు పోవలసి వచ్చింది. మమ్ము షెన్సీకి ఈశాన్యము, వాయువ్య మూల లలో చుట్టుముట్టుటకు 30,000 మందిని పం పారు జపాన్‌వారు. వీరికి తోడు మిలిటరీ పోలీసులను వెనుక భాగాలలో కాపలా పెట్టు కున్నారు. మా దళానికి సంగ్ సేనాని. జపాన్ వారు టాటంగ్ షేషిన్‌మీదుగా 500,2000 లుగా విడిపోయి అందరూ వేరువేరు మార్గాల బయలుదేరారు. ప్రజల అండ వుండడంవల్ల, మాకు ఎప్పటికప్పుడు ప్రజలు యీ కబుర్లు అందించేవారు, —మేము ముఠాకూ, ముఠాకూ మధ్యకుపోయి ఎడాపెడాకొట్టి పోతూ బయటికి తప్పించుకొన్నాం. ఇంతా శ్రమపడి వెళ్ళితే జపాన్‌వాళ్ళకు మాజాడే కనిపించలేదు. విసిగి జపాన్ సేన తిరిగి వచ్చివేసింది. మేము టాటంగ్ యమెన్‌క్వాన్ మధ్య వారి రాధారీలు వగైరాల్ని పాడుచేశాము. మమ్మల్ని చుట్టుముట్టి హత మార్చాలనుకున్న జపాన్ సేనలను 30,000 మందిని ఈవిధంగా ఓడించాం.

ప్రజా సహాయం మాకు బాగా ఉంది.

హోపే, చారార్ రంగంలో, జపాణావారు, టాంకులు, విమానాలు ఆశ్వికదళంతో, 20,000 మందిని మా పైకి పంపించారు—ఎన్నో పట్ట ణాలు పల్లెలూ పట్టుకున్నారు. కాని ప్రయోజనం ఏముంది? వాళ్ళు ముందు జయించుకు వెళ్ళడం మా గొరిల్లాలు మళ్ళీ జయించి ప్రభుత్వం ఏర్పాటుచేసి కట్టుదిట్టం చేయడం మామూలు పద్ధతి అయిపోయింది. మా గొరిల్లా సేనలో కొంతమ చనిపోయినా, అలాగే కట్టుదిట్టంగానే, వున్నాయి. పైగా జప్పాణావారిని 3000 వరకూ చంపి వారి టాంకులు, సప్లయిలు. కొన్ని మేము పట్టుకొన్నాం. జపాణావారి దురంతాలు (యిల్లు తగులబెట్టడం వగైరాలు సహించలేక) ప్రజలే జపాణావారిని ఎదిరించి ఇంకా పట్టుద లతో పోట్లాడడం ప్రారంభించారు.

ఈ ప్రాంతంలో జపానువారి దాడి సాగు తూనే వుంది. పోష్టింగ్ నిచియా ట్యాంగ్‌లలో వున్న జప్పాణా సేనలను జోడించి, తూర్పు వైపుకు పోతూవున్న మా సేనపైకి పంపారు. మా సేనలు, గొరిల్లాలు, చీనా ప్రజలు ఒకటై, జపానువారిని ఎదిరించారు. 80 పెద్ద తుపాకులు, ఇంకా కొంత సామాను పట్టుకొని ఆ పెద్ద సైన్యాన్నంతా రూపు మాపేశాము—మా సేనలు, స్వయంగా జపానువారిని ఎదిరించిన అన్ని

సహకారం మాకు వున్నంతకాలం జప్పాణావారు కూడా గొరిల్లా పద్ధతి ఉపయోగించి మాపై బడ్డ ప్పటికీ, మేము నాశనం అవడానికి బదులు వాళ్ళను మేమే నాశనం చేస్తున్నాం. లోపం కూడా మాలో ఒకటి ఉంది. యీ గొరిల్లా ముఠాలు కొంచెం పెద్దవి పంపిస్తేనే విరోధులు ఒక్కడు కూడా మిగలకుండా నాశనం చేయ కలుగుతాం. టానుటీణా యుద్ధానికి జపాణావారు 5000 సైన్యం పంపారు, మేము, పరిసర ప్రాంతాలు బాగా పరిశీలించి, రక్షణ కట్టుదిట్టాలు చేసి, ప్రజలనే వాళ్ళ మీదికి ఎదుటికి మేము పంపి, ఎడా పెడా కొట్టడం ప్రారంభించాం.చాలా సేపు పోట్లాడి జపాణా సేనలు వెనుకకు తిరిగి పోయాయి.

గుణపాఠం.

ఈ యుద్ధాల అనుభవాలనుబట్టి మేము నేర్చుకోవలసినవి ఏమిటి? మేమేకాదు బల మగు దేశాలచే, ఆక్రమింపబడే బలహీన దేశా లన్నీ కూడా యిది తెలుసుకోవాలి. శతృబల



జంగ్ - కై - షేక్ దంపతులు

రంగాలలోనూ మాకీ క్రింది గుణపాఠాలు తెలి శాయి. (1) పెద్ద పెద్ద జపాణా సేనలకు ఊపిరి ఆడకుండా చేస్తున్నాము (2) యుద్ధం చేస్తూవున్న వేర్వేరు ముఠాల పనుల నన్నిటినీ, సమన్వయించు కొంటున్నాము (3) మా ప్రభు త్వం కట్టుదిట్టం చేసుకుంటున్నాం—ప్రజలకు మా ప్రభుత్వం మీద, పరిపాలనా పద్ధతిమీద విశ్వాసం హెచ్చిపోతోంది. (4) మైదానాలలో కూడా గొరిల్లా యుద్ధం సాగించగలము అని రుజువైనది—వేయేల, సేనలు, ఎక్కడికక్కడ ప్రజలతో కలసిపోతే వాటిని విరోధి నాశనం చేయనేలేడు.

చెంగ్ టింగ్ టియాన్ రైల్వేకి దక్షిణంగా యుద్ధం జరిగినప్పుడు, రైల్వే లైను పాడుచేసి, జప్పాణావారిని బాధ పెట్టాం. మా గొరిల్లాముఠా లను తరిమేటందుకు వాళ్ళు గొరిల్లా పద్ధతిని అవలంబించి ముఠాలు పంపేవారు: ఏ ముఠా ఎక్కడ వుందో, అది ఎల్లా వస్తోందో ప్రజలు పట్టుకవచ్చి మాకు పూసగుచ్చినట్టు చెప్పేవారు. మమ్మల్ని నాశనం చేయడానికి వస్తే వారి నంద రిని డిశంబరు 22,—27 ల మధ్య మేమే నాశ నం చేశాం. ఇటువంటి జయాలకు మొదటి కారణం ప్రజా బలం, వారి సహకారం. రెండోది వేర్వేరు దళాలుచేసే యుద్ధాన్ని సమన్వయించు కోడం. మా ధైర్యం,మూడోది. ప్రజా బలం


గాన్ని ఓడించడానికి గొరిల్లా యుద్ధమే ప్రధాన ఆయుధం అని గమనించాలి - ఈ ముఠాల యుద్ధాన్ని సమన్వయంచేసుకొంటూ ముఖ్య మగు ప్రదేశాలను సంరక్షించుకొంటూ పని చేయాలి. విరోధి సైన్యాలను పదే పదే కొల్లగొడుతూ. చంపుతూ కొంత కాలము సాగించే సరికి, వాళ్ళు బలహీన మవుతారు. ఎక్కడ ఎప్పుడు కావాలంటే అక్కడ అప్పుడు విరోధిసేనలను మట్టుబెట్టుటకు కావలసిన బలం సైన్యం ఏర్పాటు చేసుకోగలుగుతాం.

ఈ యుద్ధం సేనలేకాదు చేయవలసినది. ఇది ప్రజలచేత కూడా చేయించాలి. విరోధి సేనలను చెల్లాచెదురుచేసి. రాధారీలు అడ్డుచేసి వాళ్ళకు ఊపిరాడకుండా చేయాలి. వారికి చిక్కిన మన ప్రదేశాల నుండి వాళ్ళకు సేనలుగాని, సప్లయిలుగాని రాకుండా చేయాలి. ఇట్టి యుద్ధ ములో విరోధుల బలం తగ్గుతుంది. కాని గొరిల్లా యుద్ధం ఒక్కటే మనను కాపాడలేదు. విరోధులను బాధించగలదు, వారి ముందు నడక ఆపుచేయగలదు. జయం పొందాలంటే ఒకవంక మన గొరిల్లాసేనల సహాయంచే మరొకవంక మనసేనలు రంగంలో ఎదుట నిలబడి యుద్ధం చేయాలి.-ఎదుటబడి పోరాడే సేనలు, ప్రతి అంగుళం స్థలం కాపాడుతోంటే పక్కలనుండి వెనుక నుండి గొరిల్లాలు కొల్ల

కొట్టుతూ ఉండాలి. ఈ అన్నిటినీ సమన్వ యించుకొంటే మన విరోధులను ఓడించ గలుగుతాం. అంతేగాదు. ఇట్టి పద్ధతులు మనం అనుసరిస్తే విరోధిసేనలు మకాములు కూడా వదలి ఇవతలికి కూడారావు.

ఈ విధంగా అన్ని రంగాలలోనూ అవలం బిస్తే, విరోధులు ముందుకు (offensive) పోవుటకు బదులు, స్వరక్షణలోకి దిగవలసి వస్తుంది. మనం వారిని తరిమే స్థితికి వస్తాము. అంతా మన విరోధులను నాశనం చేసేం దుకు సమయం కనిపెట్టి యుద్ధం చేయాలి. వాళ్ళ సేనలు సాగిపోయే సమయంలో పెద్ద పెద్ద ముఠాలుగా వాళ్ళపైబడి సేనలకు, ఆయుధసామాగ్రిని, సప్లయిలను రాకుండా వశపర్చుకొనుటకు, విరోధులు బలమంతా కేంద్రీ కరించి నపుడు ముందుగా కట్టుదిట్టం చేసుకొని మనం కూడా ఎదుటే నిలచి, ప్రతి అంగుళం కాపాడుకొంటూ, గొరిల్లాలతో ఎడాపెడా వెనుక ఎదుటా సమన్వయించుకొని అన్ని వైపులా విరోధిని ఎదిరిస్తూ, పైనుండి విమానాలను కూడా జోడిస్తే, బ్రహ్మాండమగు జయం కలిగి తీరుతుంది. ఈ విధముగా ముఖ్యమగు ప్రాంతా లను కాపాడడం కష్టం కాదు—మన విప్లవ సేనలు ఒకే ఒక పంధానుపట్టి పోకూడదు, ఇతర రంగాలలో కలిగిన అనుభవాలను ఆధా రంగా తీసుకొని, మధ్య ఆర్థిక రాజకీయ, రాధారీ పరిస్థితులన్నీ గమనించి, దాని కనుకూ లమైన ఎత్తులు వేస్తూవుండాలి. జపాణావారితో మాకింకా అనుభవం చాలాతక్కువ. జీవ రక్తాన్ని ధారపోసి, చేసిన యుద్ధాలనుండి ఎన్నో విషయాలు తెలుకోవాలి మేము.

అన్నిటికంటె ముఖ్యమైన విషయం అంద రికీ చెపుతున్నాను. అది జాతీయైక్యత. షెన్సీ ప్రాంతాలలో జపానువారి ప్రయత్నాలన్నీ సున్న చుట్టి రాజకీయంగా ఎన్నో ఫలితాలు సంపా దించాం, జపానువారు కీలుబొమ్మ ప్రభుత్వాన్ని పెట్టారు. పీపింగు ప్రాంతాలలో ఆ జండాను నాశనంచేసి జాతీయ పతాకాన్ని ఏర్పాటుచేసి దాన్ని ఇప్పుడు మేమే పరిపాలిస్తున్నాము. దీనికి కారణం జాతీయ ఐక్యతయే. ఈవిధంగా జాతీయ ఐక్యత ఏర్పడని ప్రాంతాలలో జపాను వారింకా వారి ఆటలను సాగిస్తూనే ఉన్నారు. (చీల్చి పాలించుట) యీ చీనా జాతీయ ఐక్య



జపాను చక్రవర్తి

సంఘటనలో ప్రజలందరినీ, అందులో ముఖ్య ముగా సైన్యాలన్నీ కలవాలి. ప్రజలనుకూడా సేనలుగా తయారు చేస్తేయాలి. అంచథా ఒకే కట్టుగా పోరాడాలి. సేనలూ, ప్రజలూ, కలసి పోవాలి. ఇందులోనే మాజయం ఉంది. దీన్నికని పెట్టిఅమలు జరిపితే ఏనాటికైనా జయంమాదే.

రాష్ట్రం రావాలంటే బ్రిటిష్ వారితో రాయబారాలు పనికిరావు

ఆంధ్ర రాష్ట్రానికి అడ్డంకు బ్రిటిష్ ప్రభుత్వమే!

రాష్ట్రాందోళన సక్రమంగా సాగాలి!!

ఆంధ్రరాష్ట్ర సమస్య.

ప్రత్యేక భాష. లేక ప్రత్యేక చరిత్ర. ప్రత్యేక భూభాగమందు నివాసము. ప్రత్యేక మగు విజ్ఞాన సంపత్తి. స్వతంత్ర ఆర్థిక జీవనానికి కావలసిన సంపత్తిగలది ఒక జాతి. ఆంధ్రులకు ఇవన్నీ ఉన్నవి. అందుచే ఆంధ్రులకు జాతికి కావలసిన ఈ లక్షణాలతో పాటు ప్రత్యేక స్వతంత్ర రాష్ట్రముగా ఏర్పాటును గావలసిన జనావసరిహద్దులు (సరిహద్దులు) గలవు. అందుచే ఆంధ్ర రాష్ట్రమును ఏర్పరచవలసి యున్నది. సోషలిస్టు లందరూ రాష్ట్ర నిర్మాణమును పైసూత్రాల ననుసరించియే చేస్తారు. సోవియటు రష్యాలో ఉన్న వివిధజాతులు ప్రత్యేక రాష్ట్రములు ఏర్పాటుచేసి యున్నారు. కాంగ్రెసు సంస్థకూడా భాషాప్రయుక్త రాష్ట్రాలు రావలెనని యిదివరకే నిర్ణయించింది.

ఆంధ్ర రాష్ట్రము నేడే ఎందుకు రావాలి?

ఇటువంటి బ్రిటిషు సామ్రాజ్యతత్వం పోయేవరకు, సంపూర్ణ స్వాతంత్ర్యము సంపాదించేవరకు, రాష్ట్రాందోళన మానివేయ మనమంటే అర్థము లేదు. సోషలిస్టులు సంపూర్ణ స్వాతంత్ర్య సంపాదనకు, రైతుల యొక్క, కూలీల యొక్క రోజు రోజు కష్టాలను పోగొట్టడానికి జరిగే పోరాటాలు అభివృద్ధి కావలెనని. ముఖ్యమని నమ్ముతారు. అదే విధంగా ఈ రోజు రోజు పోరాటాలను అభివృద్ధి చేయుటవల్లే తద్వారా సంపూర్ణ స్వరాజ్య సంపాదనము, ఆంధ్ర రాష్ట్ర నిర్మాణము, చాల అవసరమని సోషలిస్టులు నమ్ముతారు. అందుకనే ఫెడరేషను వచ్చినా రాకపోయినా, రాజకీయ హక్కుల విధుదలకోసం, పౌరసత్వ హక్కుల కోసం, కార్మిక కర్షకుల హక్కుల కోసం, ఏవిధంగా ఆందోళన పోరాటము సాగిస్తారో అదే విధంగా రాష్ట్రం కోసం కూడ సాగిస్తారు. స్వాతంత్ర్య సంపాదన కార్మిక కర్షకుల హక్కులను పెంపొందింప జేయడానికి ఏవిధంగా సాయపడు తుందో అట్లే రాష్ట్ర సంపాదన, స్వాతంత్ర్య పోరాటాన్ని అభివృద్ధి చేయడానికి సాయపడుతుంది. 1935 ఇండియా అక్టులోని ఫెడరలు రాజ్యాంగ విధానాన్ని భగ్నము చేయడానికే. కాన్స్టిట్యుయంటు అసెంబ్లీ ద్వారా నూతన రాజ్యాంగ ప్రణాళికను ఏర్పరచడానికే. రాష్ట్రాందోళన. అంతే కాని. ప్రస్తుత రాజ్యాంగ విధానములో కొద్ది మార్పులు చేస్తూ. ఆ మార్పులలో ఆంధ్రరాష్ట్రమును, లేక భాషాప్రయుక్త రాష్ట్రములను ఏర్పరచడానికి బ్రిటిషుప్రభుత్వము అంగీకరించునట్లుగాను బ్రిటిషు ప్రభుత్వపు ఫెడరలు విధానమును అంగీకరించడానికి రాష్ట్రాందోళన కాదు.

ఆంధ్ర రాష్ట్ర నిర్మాణము స్వాతంత్ర్య పోరాటానికి ఏ విధంగా తోడ్పడుతుంది?

స్వాతంత్ర్యపోరాటం కోసం ప్రజలలో రాజకీయ చైతన్యం. సంఘటనాశక్తి వృద్ధి కావాలి. వీని కోసం ప్రజా సామాన్యపు రోజు రోజు హక్కులకోసం జరిగే పోరాటాలు అభివృద్ధి చెందాలి. వీని కోసం. ప్రజలందరూ మాటాడుకున్న భాషలోనే. అన్ని వ్యవహారాలు. ఉత్తర ప్రత్యుత్తరాలు—సాగవలెను. రాజకీయ ప్రచారానికి ఆందోళనకు సాయపడుతాయి. ఇది భాషా ప్రయుక్త రాష్ట్రములో సాధ్యమైనట్లు వివిధ భాషలుగల రాష్ట్రంలో సాధ్యము కాదు.

నేడు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కమిటీ తీర్మానాలు చూడండి. క్రొత్త పన్నులను బహిష్కరిస్తూ కాంగ్రెసు మంత్రివర్గము చేసిన ప్రయత్నము నిష్ఫలము చేయుచున్నది. హాటిల్బావాలా అరెస్టును, అసమ్మతి తెల్పుతూ విమర్శ చేయుచున్నది. పోలీసు రిపోర్టుల్లో, పోలీసు సిబ్బంది మార్పు చేయాలన్నది. పోలీసు శాఖపై ప్రభుత్వానికి నడిపడే ప్రమాదము మార్పు చెందిచేయవలసి ఉన్నది, పన్నులు తీసుకోవలసిన వసూలు మొత్తాలను తగ్గించవలెను. అంటేగాక అనేక మార్పులు చేయడానికి పూనుకోవాలంది. రాజకీయాలలో ఖైదీల విడుదలలు పోగొట్టు కొనిన గ్రామోద్యోగులను మరలోనికి చేరిగి తీసుకోమంది. జమీందారియొక్క బిల్లు విషయములోనూ, రదుపరి రైతు ఋణ పరిష్కార చట్టము విషయములోనూ జమీందారీ రైతుల హక్కుల సంరక్షణములోనూ, మొత్తము మీద రైతు హక్కుల విషయమై ఆంధ్ర రైతు సంఘమువారి సూచనలను అంగీకరించింది. తుంగభద్రా ప్రాజెక్టును నిర్మించి రాయలసీమలో సదా తాండవమాడే కరవును పోగొట్టుమంది. అట్లే ఇరిగేషను ప్రాజెక్టుల విషయమై ప్రత్యేక శ్రద్ధ వహించమంది. చీరాల కాల్వల విషయమై మంత్రివర్గపు చర్య ఎప్పటి కార్మిక హక్కులను సమర్థించింది. మంత్రివర్గముపై విశ్వాసము ప్రకటిస్తూనే, లా అండు ఆర్డరు పరిపాలన చాల అవాంఛనీయంగా ఉందని, కాంగ్రెసు ఆదర్శాలకు, వాగ్దానాలకు చాల వెనుకబడి ఉందని ప్రకటించింది. కాంగ్రెసు మంత్రి వర్గాన్ని విమర్శిస్తూ, సరియైన మార్గాన్ని బెట్టడానికి ప్రయత్నించింది. కేంద్ర కాంగ్రెసు కమిటీ కూడ పై వ్యవహారమునే చర్చించింది. అయినప్పటికీ తమిళ రాష్ట్ర కాంగ్రెసు కమిటీ ఈ తీవ్ర వ్యవహారమును (Radical Stand). ఈ సరియైన వ్యవహారమును తీసుకొనక పోవడంవల్ల, ఆంధ్ర కాంగ్రెసు తీర్మానాలన్నీ బుట్టలో పోసిన పన్నీరయ్యాయి. ఆంధ్రరాష్ట్రమే ఉంటే, ఈ మార్పుల నన్నీ ఆంధ్రరాష్ట్ర మంత్రివర్గం చేత చేయించగల్గి ఉండేది. అదే విధంగా కేరళ రాష్ట్రముండే కేరళ కాంగ్రెసు కమిటీ కూడ చేయించగల్గేది.

నేడు రాజకీయముగా వెనుకబడి యున్న తమిళనాడులో ఆంధ్రరాష్ట్రాన్ని జతపర్చి యున్నందున, తమిళనాడు, ముందుకు వెళ్లుతూ ఉండే ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసును, వెనక్కి లాగేస్తూఉంది. ప్రత్యేక రాష్ట్రముగా ఉన్నందు వలననే తీవ్ర కాంగ్రెసు సంఘములుగల సంయుక్త రాష్ట్రాల మంత్రివర్గము, కాంగ్రెసు కార్యక్రమాన్ని అచరణలోకి పెట్టుచూ, మిగిలిన రాష్ట్రాల నన్నింటికి ఆదర్శప్రాయ మవుతూఉంది. ఏవిధంగా కాంగ్రెసు రాష్ట్రాల చేతలు కాంగ్రెసేతర రాష్ట్రాలలో (బెంగాలు, పంజాబు సింధు, అస్సాములలో) కూడ ప్రజాచైతన్యాన్ని ప్రజా పోరాటాన్ని, రేకెత్తించుచున్నాయో, అట్లే కాంగ్రెసు రాష్ట్రములలోకూడ ముందంజ వేసే యు. పి. (సంయుక్త రాష్ట్రాల) మంత్రివర్గము మిగిలిన కాంగ్రెసు రాష్ట్రములలో రాజకీయ చైతన్యాన్ని, కాంగ్రెసు కార్యక్రమాన్ని అమలులో పెట్టడాన్నీ, తద్వారా స్వాతంత్ర్య పోరాటాన్నీ ఎక్కువ చేస్తూఉంది. యు. పి. తోపాటు ఆంధ్ర కేరళాలు కూడ ప్రత్యేక రాష్ట్రాలుగ ఉండే మార్గదర్శకంగా ఉండేవి. ఒక రాష్ట్రానికి బదులు మూడు రాష్ట్రాలు ఈ తీవ్ర పంథాను త్రొక్కితే, స్వాతంత్ర్య పోరాటాని కెంత దోహదగా ఉండేదో; స్వాతంత్ర్య పోరాటము ఎంత ముందుకు వెళ్లేదో!

ఆంధ్ర రాష్ట్రములోనే కాంగ్రెసు మంత్రివర్గముచేసిన లోపాలను రానివ్వకుండా కాంగ్రెసు కార్యక్రమమును అచరణలో పెట్టి ఉన్నట్లయితే, కాంగ్రెసు ఎంత బలపడియుండేదో! స్వాతంత్ర్య పోరాటము ఎంత ముందుకు వెళ్లి యుండేదో వేరే చర్చించ నవసరము లేదు. రైతు కార్యక్రమమును అచరణలోకి తెచ్చి యుండే రైతులను కాంగ్రెసులోకి ఎంత ఎక్కువగా తీసుకురాగల్గి యుండేదో! తుంగభద్రా ప్రాజెక్టుతో రాయలసీమలో కాంగ్రెసు ఉద్యమము ఎంత విజృంభించి యుండేదో? ఈ అభివృద్ధికూడ మిగిలిన రాష్ట్రాలలో ఎట్టి ఫలితాలను, మార్పులను కారణమయ్యేదో?

వెనుకబడియున్న తమిళనాడును వదలుదము, దానిని రాజకీయంగా యథాస్థానములోనే ఉంచుదమని కొందరు వాదించవచ్చు. ఇది ఎంతమాత్రమూ సబబుకాదు. కేవలము ఒకే భాషారాష్ట్రంగా ఉన్నపుడు ప్రజలందరికి అర్థమయ్యేటట్లు వ్యవహారాలన్నీ ఆభాషలో జరుగుతాయి. కాబట్టి తద్వారా తమిళనాడు కూడ ముందుకు వెళ్ళుతుంది. అంతేగాక వెనుకబడి యున్న దేశాలను ముందుకు తీసికొని రావడానికి మార్గము. అభివృద్ధి చెందిన ప్రాంతాలు దానిలో ఒకభాగమై ఉండి వ్యక్తిత్వాన్ని తద్వారా తమ అభివృద్ధిని కూడ పోగొట్టుకోవడము కాదు. వెనుకబడియున్న సంస్థానములను ముందుకు తీసుకురావడానికి బ్రిటిషు రాష్ట్రములు స్వదేశ సంస్థానాలలో చేరాలనీ ఎవరూ అనరు. అనవసరమే గాక స్వదేశ సంస్థానాలు బ్రిటిషు రాష్ట్రాలలోనైనా అభివృద్ధి చెందేవరకు, ఫెడరేషనులో వారిలో చేరడము, అసంభవమని కూడ ఆందోళన చేస్తున్నారు. అందుచే వెనుకబడియున్న రాష్ట్రాలను ముందుకు తీసుకువచ్చుటకు మార్గము, ముందుకు వెళ్లిన రాష్ట్రాలు తమ అభివృద్ధి మూలంగా ప్రజలలో ప్రజా చైతన్యానికి పరోక్షంగా సాయపడడముతోపాటు. ప్రత్యక్షంగా కూడ అన్నివిధాల తమ శక్తికొలది సాయము చేయుటయే.

రాష్ట్రాందోళనానికి రాజాజీపై నున్న అసంతృప్తి కారణం కాదు.

రాజాజీ అంటే ఆంధ్రులకు కిట్టదని అనియూ, రాజాజీ ఏమి చేసినా ఆంధ్రులకు అనుమానమే ననియూ, రాజాజీపై [illegible] నున్న ఈ అసంతృప్తియే ఆం[illegible] నకు కారణ మయినదని కొం[illegible]

ఆంధ్రులకు రాజాజీపై అ[illegible] దీనికి కారణం రాజాజీ తమి[illegible] ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు తీ[illegible] లవుతూ ఉంటే, తంపుల[illegible] లన్నీ బుగ్గిపాలై పోతూ ఉండే. ఆంధ్రులు అన్నము లేక హాహాకారాలు చేస్తూంటే తుంగభద్రా ప్రాజెక్టు జోలికి పోక 2 కోట్ల రూపాయలతో పాపనాశం విద్యుచ్ఛక్తి స్కీము పోతే ఆంధ్రులలో అసంతృప్తి ఏర్పడించిందంటే ఆశ్చర్య మెందుకు?

తిరిగి రాష్ట్రాందోళన ముమ్మరముగ సాగడానికి కారణం ఈ అసంతృప్తి కాదు. ఆంధ్రులకు అన్నము కావాలి. ప్రాజెక్టులు కావాలి. పోలీసు దౌర్జన్యాలు పోవాలి. నిర్బంధాలు తొలగాలి. పౌరసత్వ హక్కులు కావాలి. వీనితో పాటువీని కోసం కూడ రాష్ట్రమూ కావాలి, రాష్ట్రములో పాటు, రాష్ట్రము కోసం కూడ దేశ స్వాతంత్ర్యం కావాలి. ఇవి ఏవీ రానందున బయలుదేరిన అసంతృప్తి పెడమార్గాన బడింది. ఎందు కంటే ఈ రాష్ట్రాందోళనను నెపంగా తీసికొని జస్టిసుపార్టీలాంటి జాతీయ విద్రోహులు కాంగ్రెసు మంత్రివర్గంపై ప్రజలకు దురభిప్రాయము కలిగించడానికి, పూనుకుంటున్నారు. పికెటింగు కూడ ఆరంభించాలని ప్రచారం చేస్తూ ఉన్నారు. శాసన సభా సభ్యులు రాజీనామా ఇవ్వాలనికూడా అంటున్నారు. ఈసమస్య మిగిలిన సమస్యల నన్నింటిని మరచిపోయేటట్లు చేయకల్గుతూ ఉంది. ప్రజా సామాన్యాని కంతకూ, ఆంధ్రరాష్ట్ర సమస్య జీవన మరణ సమస్యగా పరిణమించినట్లు భ్రమ ఇతరులకు కల్గిస్తూ ఉంది. ఇతరులకే గాక రాష్ట్ర నాయకులకు కూడ కల్గించింది. సోషలిస్టులు కూడ ఈ ప్రవాహములోకి కొట్టుకుపోవడం. సోషలిస్టులూ, కాంగ్రెసు నాయకత్వము వెంటనే మేల్కోవాలి. ఆంధ్ర రాష్ట్రం ఎంత అవసర మయినా, దానికోసం మన మెంత ఆందోళన చేయవలసిన అవసరత ఉన్నా, ఆంధ్రరాష్ట్ర సమస్యలాంటి ప్రధాన సమస్యలు మనలను ప్రతి రోజు ఎదుర్కొంటూ ఉన్నాయని, అలాంటి సమస్యలలో ఆంధ్రరాష్ట్ర సమస్యఒకటి మాత్రమే అనిమరవకూడదనిగుర్తిస్తే ఆంధ్ర రాష్ట్రోద్యమానికి, కాంగ్రెసు ఉద్యమానికి, స్వాతంత్ర్య ఉద్యమానికి అంత మంచిది.

ఆంధ్రరాష్ట్రము రానిదే, మిగిలిన సమస్యలను గూర్చి ఆంధ్ర ప్రజలను ఎదుర్కొనే రోజు రోజు కష్టాలను గూర్చి ఆలోచించడము నిష్ప్రయోజన మంటారు కొందరు. ఈవిధంగా అనుకోడానికి కారణం రాజాజీయే మన కోర్కెలకు అడ్డువస్తున్నాడనే పొరపాటు అభిప్రాయమే. మన ఆకాంక్షలకు నిజమైన అడ్డంకి, ఆంధ్రరాష్ట్రమున్నా అడ్డము వచ్చే బ్రిటిషు ప్రభుత్వ మనేది ఒకటి నేడు కూడ మన దేశములో ఉన్న దనే విషయము దీరు మరచి పోతున్నారు.

రాజాజీ చేసిన లోపాలను, పొరపాటులను మనము సవరించుకొనేటట్లు చేయలేక పోవడం మన అశక్తతను తెల్పుతుంది. కాంగ్రెసు శాసన సభా సభ్యుల పార్టీ మీటింగులో, ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కమిటీ చేసిన సూచనలను విమర్శనలను ఆచరణలో పెట్టమని ఎంతమంది ఆంధ్ర శాసన సభ్యులు పట్టుపట్టారు? ఈ విషయాలను గూర్చి పార్టీ మీటింగులలో చర్చలయినా జరిగినాయా? ఈ విషయాలను గూర్చి దేశములో కాంగ్రెసు కమిటీగాని, శాసన సభా సభ్యులు గాని చేసిన ఆందోళనచే కూర్చుకొనిన ప్రజా బలము ఎంత? కేవలము తీర్మానముల ద్వారా చేసినంత మాత్రాన రాజాజీ గాని, పై కమిటీలు గాని అంగీకరించునని భావనతో ఉండినాము కాబోలు! ఆ సిద్ధాంతాన్ని నేటికైనా విడచి, ప్రజాందోళన అవసరతను గుర్తించి నందులకు సంతోషము. కాని ఈ ప్రజాందోళనము ఒక్క విషయములోనే, ఒక్క విషయము మైననే కేంద్రీకరింప జేయుట, పోరాటాన్ని వక్రమార్గాన త్రొక్కునట్లు చేయుటయే అని కూడ గ్రహించాలి.

పార్టీ సభలో గాని, శాసన సభలో గాని, ప్రజా సామాన్యమందు గాని మూగ నోము అవలంబించిన ప్రజా హక్కుల కోసం కాంగ్రెసు శాసన సభా సభ్యులు, కాంగ్రెసు కమిటీలు ఆందోళన సాగించియుండే, ప్రజా సంఘటన కావించియుంటే, రాజాజీ బ్రిటిషు ప్రభుత్వపు బొత్తిడికి లొంగక పౌరసత్వ హక్కులను కాపాడియుండే వారు. క్రొత్తపట్టణపు నిషేధము పోయేది. బాటిల్వాలా అరెస్టు ఉండేది కాదు. పోలీసుల విధా, పోలీసుల రిపోర్టులు, బొంబాయి, బీహారు, యు. పి. మధ్య పరగణాలు, ఒరిస్సాలలో వలె లేకుండా పోయేవివి. చీరాల కాల్వలకు కారకులగు ఉద్యోగులు, శిక్షింప బడకుండుట, కాల్వలకు గురియైన కార్మికులకు నిరుద్యోగము ఉండేదికాదు. పోలీసుల దౌర్జన్యాలు అణిగి ఉండేవి. లంచగొండితనము తగ్గియుండేది. రైతుల కష్టాలు తగ్గి కాంగ్రెసు ముందుకు వెళ్ళియుండేది. తుంగభద్రా ప్రాజెక్టును మూలకుత్రోసి, పాపనాశం హైడ్రో ఎలక్ట్రిసు స్కీమును 2 కోట్ల రూపాయలు ఒప్పు పెట్టడానికి రాజాజీ, బ్రిటిషు విద్యుచ్ఛక్తి సంపెనీవారు తమ లాభాలపై బ్రిటిషు బుద్ధి ప్రజల మూలంగా తెచ్చిన ఒత్తిడికి లొంగి యుండడు.

ఆంధ్రరాష్ట్ర సమస్యను చిత్తశుద్ధితోను ప్రేమతో రాజాజీ చూచియుండేవారు. ప్రత్యేక ఆంధ్రరాష్ట్రము స్వాతంత్ర్య పోరాటానికి దోహదమని ఎంచి, దానికి అడ్డు వచ్చే బ్రిటిషు ప్రభుత్వమును ఎదిరించి యుండేవారు.

అయితే మనమిప్పుడేమి చేయాలి?

రాయబారాలతో రాష్ట్రము రాదు.

బ్రిటిషు ప్రభుత్వంతోటి రాయబారాలతో రాష్ట్రము వస్తుందని సోషలిస్టులు ఏనాడు నమ్మలేదు. నమ్మరు. కాని రాయబారమువల్ల నష్టమేమున్నదని అనుకోరు. ఆంధ్ర కాంగ్రెసు నాయకులు ఫెడరేషను రాకముందే రాష్ట్రం కోసం రాయబారము వెళ్లితే ఫెడరేషనును కాంగ్రెసు అంగీకరించడానికి తయారైయున్నదని లోకానికి చాటడానికి బ్రిటిషు ప్రభుత్వం వారు కొంటున్నదనడములో అర్థము లేదు. ఆంధ్ర రాష్ట్రము వస్తే ఫెడరేషనును భగ్నము చేయడానికే ఉపయోగిస్తుంది. ఆంధ్ర రాష్ట్రము ఇచ్చినంత మాత్రాన ఫెడరేషనును అంగీకరిస్తామని ఆంధ్ర రాయబారము చెప్పి యుండేది కాదు. ఫెడరేషను రాకపూర్వమే రాష్ట్రము కావాలనే రాయబారము, రాష్ట్రము ఇచ్చినందు మాత్రాన ఫెడరేషనును అంగీకరిస్తారనడము అర్థములేని వాదన. ఒకవేళ బ్రిటిషు ప్రభుత్వము ఆవిధంగా ఒప్పు అభిప్రాయాన్ని లోకానికి చాటినా, కాంగ్రెసు దానిని ఖండించగలదు. లోథియను, సామ్యూలు, తైప్రాయి లిఖితిగో లతో సంభాషణలు, వివిధ రాష్ట్రములలో మంత్రి పదవుల లీసికోవడము, బ్రిటిషు ప్రభుత్వానికి ఫెడరేషనును ఆచరణలో పెట్టడానికి సాధ్యమవుతుందని, కొద్ది మార్పులతో కాంగ్రెసుకూడ అంగీకరిస్తుందని లోకానికి చాటడానికి కావలసినంత అవకాశాలు కలిగించాయి. అంత మాత్రముచేత కాంగ్రెసు నాయకులు ఆపనులను మానివేయనవుడు రాయబారము వలన వచ్చే నష్టమేమిటో అర్థము కావడము లేదు. వర్కింగు కమిటీ రాయబారము వద్దని తీర్మానించి ఆంధ్ర దేశములో అనవసర అలజడి కల్గించ కల్గింది. మిగిలిన సమస్యల నన్నింటిని ఆంధ్ర కాంగ్రెసు నాయకులు నైతము మరచిపోయే టట్లు చేయగల్గింది.

అందుచేతనే రాయబారమును వెళ్ళనిచ్చి యుండవలసినది. రాయబారము వెళ్ళిన పిదప రాష్ట్రనిర్మాణానికి కావలసినంత ఆందోళన, పోరాటము బ్రిటిషు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆంధ్ర కాంగ్రెసు నాయకులు సాగించి యుండేవారు. నేటివలె రాజాజీ మీద, భారత కాంగ్రెసు వర్కింగు కమిటీ మీద విరుచుకుపడే వారు కారు.

శాసన సభలో తెలుగులో మాట్లాడినంత మాత్రాన రాష్ట్రము రాదు.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు వర్కింగు కమిటీ, విశ్వవిద్యాలయము పరీక్షాలలోను, పాఠశాలలోను తెలుగులోనే చదువు చెప్పాలనీ, బ్యాంకులు, మ్యునిసిపాలిటీలు, జిల్లాబోర్డులు కోర్టులు తెలుగులోనే తమ వ్యవహారము. అన్నియు జరుపుకోవాలనీ హెచ్చరిక గావించింది. ఆంధ్రుల మధ్య శిక్షణ, వ్యవహార దక్షత, రాజకీయ పరిజ్ఞానము, మామూలు జనములో కూడ కల్గాలంటే అన్ని వ్యవహారాలు తెలుగులోనే జరగాలి. భాష, సాంస్కృతము, విజ్ఞానము, కళలు వృద్ధిపొందాలన్నా తెలుగులోనే వ్యవహారాలన్నీ జరగాలి.

మద్రాసు శాసన సభలో తెలుగు సభ్యులంతా తెలుగులోనే మాట్లాడి పిలయునసీ, ఇతరులు తమ తమ మాతృ భాషలో గాని, ఇంగ్లీషులో గాని మాట్లాడిన తెలుగులోకి తర్జుమా చేయించి ఇవ్వవలసినదిగా కోరవలయు ననియు మరిమొక తీర్మానం కూడ రాష్ట్ర కాంగ్రెసు వర్కింగు కమిటీ చేసింది.

ఈ తీర్మానములోని మూల సిద్ధాంతము సరియైనదే. 5 కోట్ల ప్రజలకు బదులున వెళ్ళి, వారి శ్రేయస్సు కోసం చట్టాలు చేసేటప్పుడు, జరిగే చర్చ లన్నీ ప్రతినిధుల ద్వారా పూర్తిగా గ్రహించడానికి, ప్రజల యొక్క భావాలను, కోర్కెలను చక్కగా చాటడానికి వచ్చి రాని ఇంగ్లీషు ఉపయోగించడం మాతృ భాషను ఉపయోగించడము పరిహాసాస్పదము. అది అందరికి తెలియని భాషాంతరీకరణము కూడ అవసరమే. ఇది ఇంతేగా దేనివలు, వెళ్ళిన ప్రతినిధులు మూగ ప్రతినిధులు అప్పుడే గాని ప్రజా ప్రతినిధు లగుదురు. కాని ఆరు భాషల్లోకి ప్రతి ఉపన్యాసము, ప్రతి ప్రశ్నా, ప్రతి సమాధానము భాషాంతరీకరించాలని యుంటుం చంటే శాసన సభా కార్యక్రమము సాగి దనుట నిజమే. ఈ వాదనే భాషాప్రయుక్త రాష్ట్రము లేని శాసన సభా కార్యక్రమము ఎంత బూటకమో, నిజంగా ప్రజా ప్రతినిధి సభ కాదో తెలియ జేయడానికి పూర్తిగ పనికి వస్తుంది. అందుచే ప్రత్యేక రాష్ట్రాన్ని నిర్మించడానికి అవసరం, వెంటనే నిర్మించాలనిన అవసరమును ఇది లేక తెల్లము చేస్తుంది.

భాషాప్రయుక్త రాష్ట్రాలు వచ్చేవరకు ప్రస్తుతపు శాసన సభలు నిజమైన ప్రజా ప్రతినిధి సభలుగా పని చేయజాలవు. ఈ లోటును రాజ్యాంగంగా మనము సహించక చేసే దేమీ లేదు. యుక్తవయస్సు వచ్చిన వారి కందరికీ ఓటు లేక ఎన్నుకోడిన శాసన సభ లోపభూయిష్టము అయినా దానిని రాజ్యాంగంగా అంగీకరించి ఉన్నదానినే పోరాటానికి ఉపయోగిస్తున్నాము. అదే రీతి శాసన సభా కార్యక్రమము ఎక్కువమందికి అర్థమయ్యే భాషలో సాగిస్తూ, ఎవరి మాతృ భాషలో వారు మాట్లాడడానికి కూడ అధికారము ఏర్పాటుచేసి పని సాగించవలసి ఉంటుంది. అంటే ఇప్పటి మాదిరి వలె సాగించాలి.

శాసనసభా కార్యక్రమము జరిగినందువా చేసినంత మాత్రాన ఆంధ్ర రాష్ట్రము దగ్గరపడదు. ఇది స్వల్ప ప్రభుత్వ విదల్చజాలదు. రాజాజీమీద ఒత్తిడి కలిగించి, రాజాజీకి గుణపాఠము చెప్పవచ్చు కావచ్చు కాని, బ్రిటిషు ప్రభుత్వముపై ఒత్తిడి తెచ్చేపద్ధతి కాదు. బ్రిటిషు ప్రభుత్వముపై ఒత్తిడి తీసుకురావడానికే ఆంధ్ర రాష్ట్రము వస్తుందనుకోవడము నేల విడిచి సాముచేయడమే.

రాష్ట్రము రావడానికి ఏమిచేయాలి.

ఆంధ్ర రాష్ట్రము ఇప్పుడే, నేడే, స్వాతంత్ర్యము రాకముందే రావాలని మనము కోరడంలో ఉద్దేశం రాజాజీమీద పక్షపాతం, ప్రత్యేక రాష్ట్రమువస్తే మనవారు కొందమంది మంత్రులు, ఉన్నతోద్యోగు లవుతారని కాదు. మనము రాష్ట్రాన్ని నేడే కోరడానికి కారణం.

1. ప్రజాసామాన్యపు ఆర్థిక హక్కులను పౌరసత్వ హక్కులను వృద్ధి పొందించడానికి.

2. దీనిమూలంగా ప్రజా సామాన్యంలో రాజకీయ చైతన్యాన్ని పెంపొందింపజేసి స్వాతంత్ర్యాన్ని త్వరలో సంపాదించడానికే మనము రాష్ట్రాన్ని స్వాతంత్ర్యము రాకముందే నేడే రావాలని కోరుచున్నాము.

అంటే రాష్ట్రసంపాదన స్వాతంత్ర్య సంపాదనకు ఒక ప్రధాన విషయముగా మనము చూస్తున్నాము. అందుచే సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని దగ్గరపరచే మిగిలిన ప్రజాపోరాటాలను కూడ ఇంత ప్రధానంగానే చూడాలి. వానికోసం మనము పూర్తిగా ఆందోళన సాగించాలి. రాజాజీగాని, మద్రాసు కాంగ్రెసు మంత్రివర్గముకాని మునుపు చేసిన పొరపాటులను తిరిగి చేయనివ్వకుండా జాగ్రత్తపడాలి. వానిని సవరించుకొనేటట్లు చూడాలి.

దీనికి మార్గము రాష్ట్రకాంగ్రెసు శాసన సభా పార్టీలో రాజాజీ యొక్క రాజీనామా బెదిరింపులకు లొంగక నిర్మొగమాటంగా పార్టీ సభ్యులు మంత్రివర్గపు పొరపాటులను విమర్శించాలి, అవసరమయితే దిద్దుకోకపోతే, వ్యతిరేకంగా పార్టీ సభలో ఓటు చేయాలి. శాసన సభలో మంత్రివర్గాన్ని విమర్శించడానికి కాంగ్రెసు సభ్యులకు కూడ హక్కు ఉండాలి. యు.పి.లో ఉండే మద్రాసులో ఎందుకు ఉండకూడదు? ప్రజా సామాన్యములోకి వచ్చి ఆందోళన సాగించాలి. అఖిల భారత కాంగ్రెసు కమిటీ తీర్మానము ఏర్పరచుకొనేటట్లు చూడాలి. దానికోసం కావలసిన ప్రజాందోళన చేయాలి.

ప్రజా హక్కులను సంపాదించడానికి ప్రజాందోళన శాసన సభల బయటకూడ చేయాలి. కాంగ్రెసు మంత్రివర్గం కూడ ప్రజాందోళన లేనిచో పొరపాటులు, చాల ప్రమాదకరమైన పొరపాటులు కూడ బ్రిటిషు బురాక్రసీ ఒత్తిడి వలన చేస్తుంది.

ఈ విధంగా ప్రజా హక్కుల కోసం పోరాటము సాగిస్తూ రావాలి. ఆంధ్ర రాష్ట్రము ఆంధ్ర ప్రజల యొక్క హక్కు. పౌరసత్వ హక్కులు ఏ విధంగా ప్రజల ఆర్థిక హక్కుల సంపాదనకు తోడ్పడుతాయో, అట్లే ఆంధ్ర రాష్ట్రము, పౌరసత్వ హక్కులు, నిజమైన ప్రజా ప్రభుత్వమును సంపాదించడానికి తోడ్పడుతుంది.

అందుచే ఆంధ్రరాష్ట్రం కోసం చేసే ఆందోళన స్వాతంత్ర్యం కోసం, పౌరసత్వ హక్కుల కోసం, ప్రజా సామాన్యం యొక్క ఆర్థిక హక్కులకోసం జరిపే పోరాటములో ఒక భాగంగానే ఉంటుంది. ఉండాలి.

ఆంధ్రరాష్ట్రం కోసం ఉద్యమము తీవ్రం కావాలంటే, బీద రైతులు, కూలీలు, ప్రజా సామాన్యమంతా దాని కోసం ప్రయత్నించాలంటే ఈ క్రింది కోర్కెలను గూర్చి ఆందోళన చేయాలి.

1. తుంగభద్రా ప్రాజెక్టు.
2. 5 ఎకరముల లోపువారికి అప్పు రద్దు చేసి పరపతి కలిగేటట్లు ఏర్పాట్లు చేయడము.
3. రూ. 250 ల లోపల ఆదాయముగల రైతులకు పన్ను లేకుండా చేయడము.
4. రైత్వారీ రైతుల పన్ను హక్కు లన్నీ జమీన్దారీ రైతులకు కలుగజేయడము.
5. నీటి పారుదలలు ఎక్కువ చేయడము.
6. వ్యవసాయ కూలీలకు, పారిశ్రామిక కూలీలకు కనీసపు జీతము, సెలవులు, నిరుద్యోగ భృతి ఏర్పరచడము.
7. నిర్బంధ ప్రాథమిక విద్యను నెలకొల్పడము.
8. దేశభాషలలో వ్యవహారా లన్నీ సాగించడం.

పది సంవత్సరాలు గడిస్తే ఇతర దేశాల కంటె

రష్యాలో ప్రతి వ్యక్తి అనుభవించే స్వాతంత్ర్యం ఎక్కువ

"[illegible]"

సిడ్నీ వెబ్, బియాట్రిస్ వెబ్

[[illegible] (ఫేబియన్ సోషలిస్టులు) వీరు రష్యా పరిస్థితులు [illegible] రష్యాను గురించి వీరు చెప్పిన వాక్యాలు యథాస్థితిని [illegible]చేస్తాయి.]

"[illegible] 1917 వ సంవత్సరం [illegible] 20 వ [illegible] సంవత్సరములో [illegible] సమయం.

[illegible] (లక్ష్యం, లేక గాలోపు)లో [illegible].

[illegible] 1917 లో [illegible] అక్టోబరు [illegible].



రష్యా బాలుడు

[illegible] ప్రజలు [illegible] పొంగిపోయే [illegible] ప్రస్తుతం [illegible] సామాన్య [illegible].

యనగాని వారు [illegible]. ప్రపంచంలో [illegible] సోవియట్ యూనియన్‌లో సామాన్య [illegible]. బుద్ధి వైద్యముతో [illegible] సంపాదించ గలుగుతున్నారు. వారిసంఖ్య [illegible] హెచ్చింది. ఇవన్నీ 1917 వ సంవత్సరంలో పాశ్చాత్య అర్థశాస్త్ర వేత్త [illegible] సాధ్యముకాని [illegible]. కాని, 1937 వ సంవత్సరములోనో ఇరవై సంవత్సరాలు గడచిన [illegible]. సోవియట్ యూనియన్ [illegible] అర్థశాస్త్రజ్ఞులు [illegible] నిజంగా సాధ్య [illegible].

గత పది సంవత్సరాలలో వృద్ధిచెందిన [illegible] ప్రజల శరీరారోగ్యం, [illegible] వృద్ధిచెందాయి. ప్రజలు [illegible] యిప్పటికీ సోవియట్ యూనియన్ [illegible] ప్రచారం చేస్తున్నారు. కాని ప్రతి సంవత్సరం జనసంఖ్య [illegible] వృద్ధిచెందు [illegible]. యూరోపా ఖండంయొక్క [illegible] దేశాలన్నీ [illegible] ఎంతలేని [illegible] జనాభా వృద్ధి [illegible], ఒక్క సోవియట్ యూనియన్‌లో [illegible] వృద్ధి [illegible]. ప్రజల [illegible] జార్ చక్రవర్తి కాలంలోకంటె [illegible] తగ్గింది. అన్నిటి [illegible] ముఖ్యమైన విషయం ఏమంటే, విశాలమైన యీ దేశంలో, శక్తి సామర్థ్యములుగల పురుషులుగాని, స్త్రీలుగాని నిరుద్యోగ [illegible] లేనేలేము. అట్టి నిరుద్యోగ సమస్య [illegible] తలచడంలేదు....

సాంఘిక నిర్మాణంయొక్క సోవియట్ [illegible] విషయాలలో [illegible] జరిగే పనులన్నిటి లోను. సమాజ జీవితంయొక్క అన్ని శాఖలలోను. [illegible] ప్రజల [illegible] గురించి [illegible]. ప్రపంచంలో యే దేశంలోను [illegible] సోవియట్ యూనియన్‌లో [illegible]. కొన్ని సంవత్సరాల క్రితం [illegible] అనేకమందికి [illegible]. [illegible] అప్పటిలో ఉండే అస [illegible] రొలగించబడ్డాయి. కార్మిక సంస్థ [illegible] సంఘంలోను [illegible] లక్ష [illegible] యింత [illegible] జరగడమే [illegible] పురుషుల [illegible] స్త్రీల సంఖ్య సమానంగా ఉంటుంది. [illegible] జనసంఖ్య గల పట్టణాలలోను, [illegible] జనసంఖ్యగల [illegible] పరిపాలనా బాధ్యతను నిర్వర్తించే ప్రభుత్వోద్యోగులు జీతములు తీసుకొనే వారుకాదు.

[illegible] ప్రజాసేవ చేస్తారు. ఒక్క మాస్కో



రష్యా [illegible]

నగరంలోనే 50,000 మంది స్త్రీలు, పురుషులు యీ విధంగా పనిచేస్తున్నారని లెక్కలవల్ల తెలుస్తోంది.

....ప్రజా [illegible] పరిపాలన అంటే అనేక నిర్వచనాలున్నాయి. వాటి అన్నిటికంటె ముఖ్య విషయం ఏమనగా, వ్యక్తి స్వాతంత్ర్యం ఎంతవరకు ఉన్నదనే సమస్య. శబ్దములలోను, నిర్వచనముల లోను గల యుక్తి ప్రయుక్తులను ప్రస్తుతం విడచి పెట్టువాము. ఆలోచించవలసిన ప్రధాన సమస్య యేమంటే, నేటి సోవియట్ యూనియన్‌లో ఉన్న పరిస్థితులనుబట్టి చూస్తే, ఆ దేశంయొక్క భావిదశలో వ్యక్తి స్వాతంత్ర్యం యిప్పటికంటె తగ్గుతుందా, వృద్ధి చెందుతుందా అనేది....

....సుమారు ఒక్క పది సంవత్సరాలు గడిస్తే, ఇతర దేశాలకంటే సోవియట్ యూనియన్‌లో ప్రతి వ్యక్తి అనుభవించే స్వాతంత్ర్యం ఎక్కువ అని ప్రత్యక్షంగా కనబడగలదు. ఈ విధంగా తలంచుటకు [illegible] స్పష్టంగా చెప్పవచ్చును. లాభముల కొరకు పోటీ పద్ధతిపై సంపద నంతటినీ ఉత్పత్తి చేసే పెట్టుబడిదారీ విధానం [illegible] ఉంది. తమ ఆర్థిక జీవనంపై ప్రజల [illegible], సంపదలోను, సమాజ [illegible] అసమానత్వముతో కూడుకొనియుండే ఇతర దేశాలు, [illegible] ఎంత యెక్కువ అభివృద్ధి చెందినప్పటికీ, వ్యక్తి స్వాతంత్ర్య విషయంలో మాత్రం సోవియట్ యూనియన్‌తో సమాన స్థితికి [illegible] అసంభవం.

..ఇంక [illegible] ప్రపంచమంతా సాంఘికం గాను, ఆర్థికంగాను సర్వనాశనం [illegible] సూచనలు కనపడుతోంటే, సోవియట్ యూనియన్‌లో అమలులోఉన్న విధానం ఆదేశాన్ని [illegible] కూడిన స్వర్గరాజ్యంగా మార్చివేసింది.

(అక్టోబరు విప్లవంయొక్క 20 వ వార్షికోత్సవం కొరకు సిడ్నీవెబ్, బియాట్రిస్‌వెబ్ గార్లచే వ్రాయబడిన వ్యాసం నుండి.)

'సత్యం—అహింస' అంటే?

సోమనాథలహిరీ

(గత సంచిక తరువాయి)

సోషలిస్టు ఫిలాసఫీ ఒక్కటే సత్యం కోసరం రాజీలేని పోరాటం సాగిస్తుందని, సోషలిస్టు వైరన్యమే హింసను లగ్గించుటకు [illegible] అవుతుంది.

మనం సర్దార్‌గారిని పూర్తిగా మరచి పోయాం. అహింసా సూత్రానికి తీవ్ర భాష్య కారుడాయన.

కుతంత్రం లేకుండాను, బింకగాను (ఆయన స్వభావం అది) రెండునెలల క్రిందట కరన్‌లో



ఆచార్య కృపాలినీ

ఇలాచెప్పారు.

"సత్య—అహింసా మార్గాలనుండి తప్పడం వలన మనం పొందిన విజయాన్నికాస్తా పోగొట్టు కొంటాం. చెడు జమీందార్లు, తమ పద్ధతిని మార్చుకోపోతారా, వాళ్ళగొయ్యిని వాళ్ళే త్రవ్వు కుంటారు. కాని, మనం వాళ్ళమీద ఒకదెబ్బ గొట్టి ఒక విషపూరిత వాతావరణాన్ని కల్గించడం దేనికి?"

జమీందార్లు చెడువారు కాకపోయినా, రైతులను, సాధ్యమైనంత ఎక్కువ శిస్తు చెల్లించవలసినదని నిర్బంధిస్తారు. ఇక చెడ్డ జమీందారు సంగతి చెప్పనక్కర లేదు. రైతును కొడతారు. అన్యాయంగాఅక్రమంగా డబ్బులాగుతారు; పంట కోసుకుపోతారు. భార్యా పిల్లలను అవమాన పరుస్తారు. దీనికై అసమ్మతి చూపితే రైతు ఇల్లు తగులబెడతారు. దురదృష్టవశాత్తు ఇండియాలో చెడ్డ జమీందార్లే ఎక్కువ. ఈవిధంగా హింసించడం జమీందార్లకు కూడా సాధారణమే. కాని పటేలుగారి సిద్ధాంత ప్రకారం ఈ చెడ్డ జమీందార్ల దుష్కృత్యాలను ఎదిరించరాదు. ఎదిరిస్తే సత్య — అహింసా మార్గాలనుండి తప్పినవారౌతారు. ఈ పవిత్రనమైన బీజాక్షరాలను జపిస్తూ పోయి పటేల్‌గారు, వర్కింగు కమిటీవారు గావించిన తీర్మానాన్ని — హింసను పురికొల్పినందుకు అపరాధులగు వారిని శిక్షించుటకై నిర్బంధచర్యకు (అంటే హింసాయుత చర్యకు) పూనుకోవలెనన్న తీర్మానాన్ని-సపోర్టు చేశారు!

హింసను పురికొల్పేవారు, పటేలుగారి లెక్కప్రకారం విషపూరిత రాజకీయవేత్తలు.

అందుచేత అవసరమైతే వారిని కఠినంగా అణచాలి. కాని అచెడ్డ జమీందార్లలాగానే, ఈవిష పూరిత రాజకీయ వేత్తలనుకూడావాళ్ళ గొయ్యిని వాళ్ళనే ఎందుకు త్రవ్వుకోనీయరాదు? కాంగ్రెసు మంత్రివర్గాల ద్వారా, హింసను ఉద్రేకపరిచే వారిని ఒకదెబ్బ గొట్టి "ఒక విషపూరిత వాతావరణాన్ని" సృష్టించడం దేనికి?

అహింసా సత్యాలను బాగా భాష్యీకరించే వారును-ఈ వడిదుడుకు శబ్దాలను మరో సిద్ధాంతాల వారిని అణచడానికి ఆయుధంగా ఉపయోగించుకొనే టటువంటి వారును ఐన పటేల్ మహాదేవ దేశాయి, కృపాలినీగార్లను వదలి పెడదాం. గాంధీగారు మాత్రం, ఆయన అహింసాసూత్రాల వలన కలిగే ఫలితాలకు బద్ధుడవడానికి నిజంగా ప్రయత్నిస్తారు. అందుకనే ఆయన "గూండా" (రౌడీ) లకు కూడ ప్రేమ చూపించమంటారు. ఆయన సుస్థిరంగా అహింసాత్మకంగా ఉండాలని ఎంతగానో వాంఛించినా, అసిద్ధాంతపు తర్కవిహీనపు పునాదులే, భౌతిక పరిస్థితులను ఎదుర్కొనవలసి [illegible]. ఈ సిద్ధాంతాన్ని మరచి గవర్న [illegible] నోటిద్వారానే ఈ [illegible].

[illegible] అవకాశాలు)కు పూనుకొ[illegible] చేస్తున్నప్పుడు:-లేక వారిద చేసినా [illegible] పోయినా—ఒకటి మాత్రం నిశ్చయం. హింసను ఉద్రిక్త పరచడం గాని, హింసా పూరితంగా కనపడే ఉపన్యాసాలను గాని, ఒకవేళ వారు (మంత్రులు) హింసాయుతంగా ఉన్నా రనిపించికొని నప్పటికినీ, సహింప జాలరు. (హరిజన్ 1937 అక్టోబర్ 23.)

ఒక రాజకీయ సిద్ధాంతాన్ని ఒప్పుకొంటే పూర్తిగా ఒప్పుకోవాలి. లేదా పూర్తిగా తిరస్కరించాలి. ఆ సిద్ధాంతం వల్ల వచ్చే ఫలితాలను అది ఎదుర్కొగలిగి ఉండాలి. లేదా దానిని నెట్టి పారవేయాలి. పర్యవసానం ఏమంటే అహింస ఈ పరీక్షకు నిలవగల సిద్ధాంతంగాదు.

పైన వ్రాసిన దానినంతనూ బట్టి ఇది స్పష్టమౌతుంది. అహింసను బలపరచే వారందరూ మొదట అహింసతోనే బయలుదేరుతారు. కాని యదార్థ పరిస్థితుల వల్ల: ప్రభుత్వము ఎక్కడెక్కడ వారి రాజకీయాలను సమర్థించు చుంటుందో, ఎక్కడెక్కడ ప్రభుత్వ వ్యతిరేక కార్యాలు (వాదనకోసం దానిని ప్రభుత్వ హింసకు వ్యతిరేక కార్యాలు అని పిలుద్దాం) వారు బోధించే రాజకీయాలకు అడ్డు తగులుతాయో, అక్కడక్కడ, వారు (గాంధీ వాదులు) మాటిమాటికి గవర్నమెంటు హింసను సమర్థించే పరిస్థితికి వెనక్కిపోతున్నారు.

ప్రభుత్వనిర్మాణం దేనిపై ఆధారపడిఉన్నది? అను సామాన్య ప్రధాన సూత్రాలను [illegible]

ప్రభుత్వం అనేది సంఘటితమైన హింస అనే నిర్వివాదమైన విషయాన్ని చూడకుండా కళ్ళు మూసుకొంటారు. సాయుధులగు పోలీసులు, మిలిటరీ, జైళ్ళు, వీటితో, ప్రతి ప్రభుత్వమూ పాలింపబడే పక్షంయొక్క తిరుగుబాటును అణచివేస్తుంది.

అందుకనే ఈ అహింసామంత్రాన్ని జపించే ఛాంపియనులు, ఎక్కడెక్కడ కాంగ్రెసు మంత్రుల ద్వారా గవర్నమెంటు మెషినరీ తమ చేతుల్లో ఉండని తలుస్తారో, అక్కడక్కడ పాలింపబడే ప్రజల ఆశయాలకు విరుద్ధంగా నున్న గవర్నమెంటు నిర్బంధ విధానాన్ని (పౌరసత్వ హక్కులకు వారిచ్చిన వాగ్దానం సాధ్యమైనంత వరకు బొత్తిగా అబద్ధమని కన్పడకుండా ఉండేటట్లు) సమర్థిస్తారు. కాని ఈవిషయంలో గొప్ప తప్పుచేస్తున్నారు. గవర్నమెంటు ఇంకా వీరిదికాదు అనే విషయం మరచిపోతున్నారు.

సంపూర్ణ స్వాతంత్ర్య సిద్ధికై, కాంగ్రెసు కార్యక్రమం ద్వారా, పనిచేయుచున్న వివిధ సిద్ధాంతాలుగల రాజకీయ వేత్తలునూ, ప్రజా సామాన్యమునూ, ఏదో అధికారం ఉన్నదని తలంచుచున్న ఆ అధికారాన్ని, వారి (మంత్రుల) చేతిలో పెట్టారు అన్న విషయం మరచ [illegible] (అహింసావాదులు) ప్రజలను [illegible] ప్రత్యేక రాజకీయ [illegible] ప్రత్యేక పక్షానికి [illegible] కాంగ్రెసుకూ తామ [illegible] అధికార ఛాయలనే ఛళాయించుదామనే [illegible] రతలో బ్రిటిష్ సామ్రాజ్యమనే పెద్ద దయ్యాన్ని ఒకదాన్ని కూలద్రోయవలసి ఉన్నదనీ, అలా కూలద్రోయడానికి వివిధ అభిప్రాయాలు గల భిన్నపక్షాల వారందరూ కలసి, దృఢంగా జీవన్మరణ పోరాటం సాగించాలనీ, వారు మరచి పోతారు.

తమ గందరగోళ ప్రభావాలను ప్రతివారి నెత్తినా రుద్దాలనే ప్రయత్నంతో గవర్నమెంటు బలాన్నికూడా ఉపయోగించి, వివిధ రాజకీయాభిప్రాయాలుగల వారిని అణచడంతో, వారు జాతీయ ఉద్యమ ఐక్యతను బలహీన పరుస్తున్నారు. అలా చేయడంలో సామ్రాజ్య వాదాన్నికూడ బలపరచిన వారౌతున్నారు.

కమ్యూనిస్టులు—హింస.

కాని కొన్ని ప్రత్యేక పరిస్థితులలో వారే హింసను బోధిస్తున్నారు. రైతులను తిరస్కరించ వద్దని, జమీందార్ల హింసను పరోక్షంగా బలపరుస్తారు. ఈ మాటల ప్రతిధ్వనులు ఇంకా అంతర్ధానం కాకముందే ప్రజల వద్దకు వెళ్ళి "సోషలిస్టులూ, కమ్యూనిస్టులూ హింసను ప్రేరేపిస్తున్నారు. వారిని జాతీయ ఉద్యమాన్నుండి తరిమివేయాలి." అంటూ చెబుతారు. సర్దార్ పటేల్‌గారు "హిందూదేశపు విజ్ఞానానికీ, ఆచార పరంపరలకు విరుద్ధంగా, పాశ్చాత్య భావాలచే తను, హింసా చిహ్నమగు ఎర్రజెండా చేతను [illegible]దేకము పొందవలద"ని బీహారు రైతులకు [illegible] ఇచ్చారు. (అమృత బజారు పత్రి[illegible] పటేలుగారి ఉపన్యాసం. ఏప్రియల్ 10.)

ఇంకేం! ప్రజలంతా ఎర్రజండా వాళ్ళు మరియు హింసావాదు లని అనుకుంటారు.

కాని సర్దార్ పటేల్‌గారు సోషలిస్టుల కమ్యూనిస్టులపై మోపిన నింద ద్వేషపూరితమైనది. సోషలిస్టులు, కమ్యూనిస్టులు [illegible] అనాగరికతకు వ్యతిరేకంగా నాగరికతనూ [illegible] వారిలో సోషలిస్టులు, కమ్యూనిస్టు [illegible] మొదటివారు.

కమ్యూనిస్టు సిద్ధాంతమే 'సత్యము'. రాజీలేని, స్థిరమైన ఛాంపియన్.

సర్దార్ పటేలు, ఆయనలాగే తలిచే ఇతరులు, సిద్ధాంత రీత్యా 'అహింస'ను బోధిస్తారు. కాని పరిస్థితులను ఎదుర్కోవలసి వచ్చినపుడు, హింసను ఉపయోగించుట, బలపరచుట, వారు ఆచరణలో చేయవలసి వచ్చిన పని.

వాదరహితమైన గాంధీ విధానముపై వారి కున్న అభిమానం అడ్డుపడుతోంది గాని లేక పోతే వారూ కమ్యూనిస్టులు చెప్పే సూత్రీకరణానే (formulation) చెప్పవలసి వచ్చే[illegible]. వారి మాటలకూ [illegible] వల్ల వచ్చే తేడాను [illegible] ప్రజలలో కలిగే అనుమానాన్ని అణచ [illegible] ఉత్సాహపూరిత [illegible] ప్రయా[illegible] వస్తోంది.

[illegible] కోసం [illegible] శాస్త్రీయ [illegible] పరిశీలించి, [illegible] దా[illegible] అంతు తేలేవరకూ దాన్ని అవలం[illegible]



వల్లభాయి పటేలు

దానికి వెనుదీయరు. వారు హింసను ప్రచారం చేయరు. హింస మనపై రుద్దబడవచ్చునని భవిష్యత్తు చెప్పుతారు.

ప్రస్తుత సామాజిక విధానంలోనే హింస [illegible]మిడి ఉంది.

హింస [illegible]స్తుత సామాజిక విధానం [illegible]

([illegible]4 వ పేజీలో)

రష్యా జపాను పర్యవసానము ప్ర

జకోస్లొవేకియా సమస్య

చైనా జపాను యుద్ధం —

జకోస్లొవేకియాపై హిట్లర్ సన్నాహం

జకోస్లొవేకియా సమస్య పూర్తికాలేదు. ఎలా పూర్తి అవుతుంది. సూడెటన్ జర్మనులకు, జక్ ప్రభుత్వానికీ సంధి ఏర్పడాలంటే రెండు పక్షాలలోనూ, సామరస్యభావం ఉండాలి. కాని సూడెటన్ జర్మనులు అలాంటిభావమే ప్రదర్శించడం లేదు.



జకోస్లొవేకియాను మ్రింగి వేయదలచిన హిట్లర్.

జక్ ప్రభుత్వం తలపెట్టిన సంస్కరణలు వారికి నచ్చడం లేదు. విజ్ఞానానికి, విద్యకూ సంపూర్ణ స్వాతంత్ర్యం లభించే అటానమీ మైనారిటీవారికి ఇస్తామన్నారు. కాని ఒక ప్రత్యేక రాష్ట్రం అన్ని హక్కులలోనూ జక్ ప్రభుత్వం ఈయదు. కారణం అలా ఇస్తే, లభించిన రాష్ట్రాలను పాలించేది జకోస్లొవేకియావాసి జర్మనులు కాదు. జర్మనీలోని నాజీ ప్రభుత్వం. ఇది అవాగి [illegible] అరాచకము. [illegible]

ఇందువల్లనే [illegible] రెండు విషయాలు తెలిసిన బ్రిటన్ నేడు రన్సిమన్‌ను జకోస్లొవేకియాకు పంపింది. ఇతని ప్రయాణం [illegible] ఇదివరకే మనం చెప్పాం.

ఈ మధ్యనే రాజుగారి ప్రయాణం ద్వారా ఫ్రాంసు-ఇంగ్లండు సంభాషణలు జరిగాయి. నేడు ఫ్రాంసును రెండు సమస్యలు ఎదుర్కొన్నాయి. ఒకటి జకోస్లొవేకియా సమస్య. రెండవది స్పెయిన్ సమస్య. స్పెయిన్‌లో ఫాసిస్టులు జయించితే ఫాసిస్టులు దాని చుట్టూ మూగుతారు.

ఇంకోప్రక్క జక్ ప్రభుత్వాన్ని రక్షించాలసిన బాధ్యత ఉంది. ఇదే సమయం చూసి బ్రిటిష్ ప్రభుత్వం ఫ్రాంసును లొంగదీసింది. తాను జకోస్లొవేకియాను రక్షిస్తాను అనీ, ఫ్రాంసు మాత్రం తన సరిహద్దుల ద్వారా ఆయుధాల ఎగుమతిని స్పెయిన్ రిపబ్లిక్‌కు పంపవలదనీ కోరింది. మరి కొన్ని బూటకపు పక్షపాతపు వాగ్దానాలతో, స్పెయిన్ సరిహద్దులను ఫ్రెంచివారు మూసేటట్లు చేయగల్గింది. అది జూలైలోని మాట. ఇంకా రెండు నెలలు గడవలేదు. అపుడే జకోస్లొవేకియాను ఎసరు. స్పెయిన్ విషయమై ఎన పట్టు గడిచింది. ఇక జకోస్లొవేకియా, ఏష్యాల విషయంలో ఫ్రాంసును బుట్టలో వేయాలని బ్రిటన్ ఎత్తు. రన్సిమన్ రాయబారం ద్వారా, జర్మనులకు ఎక్కువ హక్కుల నిప్పించి, జక్ ప్రభుత్వములో మిలిటరీ దళాలు ఏర్పరచుకొనేటట్లు చేయాలని బ్రిటన్ కోరిక. దాని తర్వాత, రష్యాను విడిచి, ఫ్రాంసు, ఇంగ్లండు, ఇటలీ, జర్మనీలు తటస్థంగా ఉండేటట్లు ఒక ఒడంబడిక. ఈ తాటస్థ్యం వల్ల, జకోస్లొవేకియా ఏమవుతుందో చూడండి. తప్పక ఫాసిస్టులు విజృంభిస్తారు, ఇక రష్యా పైకి ఒక్క దెబ్బన పడవచ్చు. ఇది బ్రిటన్ ఆలోచన. ఇంత దురాలోచన మనసులో ఉంచుకొనే ప్రపంచ శాంతి రక్షకులు తామేనని, క్రిందటిసారి జకోస్లొవేకియాను అపాయనుండి రక్షించినది తామేనని ఛాంబర్లేను ప్రగల్భాలు కొట్టాడు.

కాని రన్సిమన్ రాయబారంతో హిట్లర్ సంతృప్తి చెందలేదు. రన్సిమన్ రాయబారం ఫలించక పోవచ్చు. అందుకనే మాటి మాటికి జర్మనీ కాలు దువ్వుతున్నది. సరిహద్దులలో ప్రభుత్వ విమానాలు దాటి వచ్చినందులకు, జర్మనులు కారాలు మిరియాలు నూరారు. ప్రభుత్వం క్షమాపణ గోరినా లెక్కచేయలేదు. ఏవో బెదరింపులు బెదిరించారు.

డాక్టర్ హోడ్జా అధికార రీత్యా సూడెటన్ జర్మనులతో సంభాషణలు సాగించారు. ప్రతిపక్ష నాయకుడగు హెర్ కంట్, హెర్‌రోషి లను కలిసికొన్నారు. సంభాషణలు సాగుచున్నాయి. రన్సిమన్ కూడ వివిధ పక్ష నాయకులతో సంభాషణ సాగించాడు. కాని తానెవరికీ శత్రువు కాననీ, అందరికీ మిత్రుడననీ తెల్పుకొన్నాడు.



జక్‌ను రక్షించుకొనేందుకు సిద్ధంగా ఉన్న ప్రధాని హోడ్జా.

కాని ఈ సంభాషణల ఫలితంపై హిట్లరు ఆశ పెట్టుకొన్నట్లు తోచదు. జకోస్లొవేకియాపై దండెత్తవలసి వస్తే ఇటు ఫ్రాంసుతో గూడ తలపడటానికై సంసిద్ధంగా ఉండాలని యత్నం చేస్తున్నాడు. అందుకే రైన్ లాండ్‌లో యుద్ధ సన్నాహాలు త్వరిత గతిని సాగిస్తున్నాడు.

ఫ్రాంకో మూగనోము

నేడు యుద్ధమంతా ఎబ్రోనదీ తీరాన కేంద్రీకరింప బడింది. గతవారం ఈ ప్రాంతాల యందు ప్రభుత్వ విజయ పరంపరలను చూచాం. కాని ఇపుడు ఇరుపక్షాలకు తీవ్ర యుద్ధం సాగుచున్నట్లూ, విద్రోహులే అప్పటప్పుడు గెల్చుచున్నట్లు విద్రోహ వార్తలు తెల్పుచున్నాయి.

విద్రోహులు తమ ఆయుధ విమాన బలాలను వృద్ధి చేసుకొని దాడి సాగించారు. ఎబ్రో దక్షిణ తీరాన ప్రతి రాత్రి రిపబ్లిక్, సైన్యాలు ఆహారం, ఆయుధాల కోసరం శ్రీఘ్రం కదులుతున్నాయి. కాని ప్రొద్దుననే విద్రోహుల విమానాలు వాటిని కూల్చుతున్నాయి.

ఒకవైపున వలంటీర్ల విరమణ విషయమై సంభాషణలు సాగుతున్నా ఇటాలియను సప్లయి ఆగలేదు. క్రొత్తగా వచ్చిన బాంబుల విమానాలతో ఫ్రాంకో విజృంభించాడు. అగ్విలాస్ వద్ద బాంబులచే 12 గురు మరణించారు. 24 మంది గాయపడ్డారు.

విద్రోహ వార్తల ప్రకారం, రిపబ్లిక్ పది రోజుల యుద్ధంచే దక్షిణ భాగాన ఓడిపోయిందనీ, 20 వేలమంది ప్రభుత్వ సైనికులు చనిపోయారనీ, చాలమంది లొంగుటకు సంసిద్ధులయ్యారనీ తెల్పుచున్నాయి. పడమటి భాగములో కూడ ఫ్రాంకో 200 విమానాలతో, టాంకులతో, హఠాత్తుగా ప్రభుత్వ సైనికులపై బడ్డారు. 3 వేలమంది ప్రభుత్వం వారు చని పోయి ఉంటారని, 2 వేలమంది ఖైదీలయ్యారనీ విద్రోహుల అంచనా. విద్రోహులు అలికాంటి నగరంలో కూడ 10 బాంబుల వేశారు. ఎబ్రో దక్షిణభాగాన ప్రభుత్వం అపజయం పొందినట్లునూ, తక్కినచోట్ల విద్రోహులను తరుమ గొట్టినట్లునూ, ప్రభుత్వ సైన్యాలు చెప్పుచున్నాయి.

మొత్తం మీద ఈ యుద్ధరంగంలో ప్రభుత్వం ఎక్కువ దెబ్బ తింది. ఆహారం, ఆయుధ సామగ్రుల కొరతయే గాకుండా, ప్రకృతివలన కూడ నష్టం కల్గింది. ఎండ వేడిమి, దుమ్ము బాగా బాధించుతున్నాయి.

ఇస్తున్నారు. ఇక ఇటాలియన్ సహాయ మాగలేదు. క్రొత్త టాంకులు, విమానాలు, సైన్యం ఫ్రాంకోకు పోతూనే ఉన్నాయి. టెరూల్—వాలెన్షియా మధ్య జరిగిన యుద్ధంలో ఇటాలియనులు జులై 13—24 తేదీల మధ్య మరణించిన ఆఫీసర్లు 27 గురు. ఇతరుల మరణ సంఖ్య 205. ఇంకా 140 మంది ఆఫీసర్లు, 1478 మంది ఇతరులూ గాయపడ్డారు. ఒక్క 12 రోజులలోనే ఇంత జరిగితే గతించిన రెండేళ్ళలోనూ, ముస్సోలినీ ఫ్రాంకో సహాయార్థం ఎంతమందిని బలి గావించాడో!

స్పానిష్ సమస్య త్వరలో పరిష్కరించాలనుకొన్న ఛాంబర్లేను ఆట సాగలేదు. ఫ్రాంకో ఇంతవరకు వలంటీర్ల విషయమై జవాబే ఇవ్వలేదు. రెండవసారి బ్రిటన్ హెచ్చరిక గావించి చూచా, అయినా ఫ్రాంకో [illegible] అవలంబించాడు. కారణం—నిజంగా వలంటీర్లందరూ పోతే ఏం కేవ మిన్నాడు? స్పానిష్ ప్రజానీక మంతా ప్రభుత్వం పైపే [illegible] వలంటీర్లు ఉపసంహరణ ఒక నాటకమే. అయినా, దానిలో కొంత దెబ్బ ఫ్రాంకోకు తగిలక మానదు. అందుకే ఈ మౌన వ్రతం.

అయినా బ్రిటిష్ ఫాసిస్టుల కోసమే ప్రాకులాడుతున్నది. అలికాంటిపై బాంబుల వేయడంతో బ్రిటిష్ కాన్సల్ గాబ్రియల్ చనిపోయాడు. మరో బ్రిటిష్ నౌక ఫ్రాంకో [illegible] వారాచే తగలబెట్టబడింది. ఆ నౌకలో ఒక నావికుడు కూడా గాయపడ్డాడు.

అయినా ఛాంబర్లేను తన రాజనీతి నిమానడు. "భయంకర ప్రదేశాలకు"! తమనౌకలు పోయా



ఫ్రాంకోకు సహాయపడుతున్న ముసోలినీ.

జూలైలో ఫ్రెంచి సరిహద్దులు మూసినప్పటి నుండి ఆయుధ ఆహార పదార్థాలు సరిగ్గా అందటం లేదు. ఇతర ప్రభుత్వాలు తెచ్చే బొగ్గు, ఆహారపదార్థాల [illegible] నౌకలను ఫ్రాంకో ముంచివే

సంఘర్షణల పంచ యుద్ధమా ?

— స్పానిష్ యుద్ధం —

రష్యా జపాను ఘర్షణలు

యని సమర్థిస్తాడు. ఛాంబర్లేను ఈ నీతి అతని పార్టీలోనే అసహ్యం కల్గించుచున్నది. ఎన్ని అవమానాలు చేసినా, ఎన్ని నౌకల ముంచినా, ఎందరు బ్రిటిషర్లను చంపినా ఛాంబర్లేనుయొక్క "ఈ శాంతి ప్రయత్నం" ఏమిటి? బహిరంగంగా ఫ్రాంకోకు సహాయం గావించడం.

జపాను ఆటలు సాగటం లేదు.

చైనా—జపాను యుద్ధం [illegible]విధిగా సాగుతున్నే ఉన్నది. కాని జపాను ఆటలు సాగుటలేదు. జపాను ఒక [illegible] తీవ్ర యుద్ధం గావించుతున్నా ఇంకొక [illegible] వార్తలు వస్తున్నాయి [illegible] భాగాలలో కూడ [illegible] అంతర్జాతీయ కార్మిక [illegible] చైనా ప్రతినిధి మాట్లాడుతూ (జినీవాలో) [illegible] గొరిల్లా యుద్ధాలకు సాయపడ్డారనీ, జపాను [illegible] వశపరచుకొనబడ్డప్పటికీ, సమయం వచ్చినపుడు మాతృదేశం పక్షాన పోరాడే వారికి సహాయం చేశారనీ తెల్పాడు. ఇది జపానుకు ఖయిదీలయిన కార్మికుల విషయం. జపాను ఆక్రమించుకొన్న నాల్గు రాష్ట్రాలలోను జపాను తన ప్రభుత్వం నెలకొల్పలేక పోయిందనీ, ఆరాష్ట్రాలలో పట్టణాల చుట్టూ 10 మైళ్ళ ప్రదేశమూ, రైల్వే లైను చుట్టూ ఒకటి రెండు మైళ్ళ మాత్రం జపాన్ చేతిలో ఉన్నదనీ, తక్కినదంతా చైనా ప్రజల హస్తాలలోనే ఉన్నదనీ అతడు చెప్పాడు.

జపాను యుద్ధంలో తనకు ఓటమి సంభవించిన కొలదీ క్రూరకృత్యాలు హెచ్చిస్తున్నది. విమానాలతో బాంబుల వర్షం కురిపించుచున్నది. హాంకో నగరంపై జపాను విమానాలు ఎగిరాయి. చైనా విమానాలు వాటిని ఎదుర్కొన్నాయి. జపాను విమానాలను 12 టిని పడగొట్టినవి. చైనావి 6 విమానాలు నష్టమయ్యాయి. కాని జపాను వార్తలు మాత్రం 37 నష్టమయ్యినట్లు తెల్పుచున్నాయి. హాంకోకు 36 మైళ్ళ దూరాన, యాంగెట్సీ నదీ తీరాన జపాను విమానాలు 6, బాంబుల గురిపించాయి. దాని ఫలితంగా చైనా కస్టమ్సు క్రూయిజర్ కమాండర్ అగు జె. బి. గ్రాలే మరణించాడు. ఇతడు బ్రిటిష్‌వాడు.

ఒక్క హాంకోతోనే జపాను సంతృప్తి పడలేదు. నాంచాంగ్‌లో యుద్ధ కార్యాలయాలపైన, రైల్వే లైన్లపైన విపరీతంగా బాంబుల వర్షం కురిపించింది. యాంగెట్సీ తీరాన నౌకలపై కూడ బాంబుల విసిరింది. హాంకోపై బాంబులు వేయడంవల్ల చైనా విమానాశ్రయములో 15 విమానాలు నాశనమయ్యాయి.

కాంటన్‌పై బాంబుల విసిరిన ఫలితంగా, 102 మంది చనిపోయారు. 159 మంది గాయపడ్డారు.

ఇంతటితో జపాను క్రూరకృత్యాలు ఆగలేదు. "హాంగ్‌చౌ"లో, బ్రిటిష్ హాస్పిటల్‌లో బలవంతంగా ప్రవేశించి గాయపడిన 103 చైనా వారిని పట్టుకపోయారు జపానువారు.

ఇక ఉత్తర చైనాలో జపాను ఇదివరకు సల్పుతున్న పెద్దదాడి ఆగిపోయింది. చైనా గొరిల్లా సైన్యాలు జపాను జయించిన ప్రదేశాలను తిరిగి వశం చేసికొంటున్నాయి. జపాను నియమించిన మేజస్ట్రేటులు ఉత్తర చైనాలో పలాయన మంత్రం పఠిస్తున్నారు.



జంగ్—కై—షేక్
విజయం తమదే అంటాడు.

ఇటు యాంగెట్సీ ఉత్తర తీరాన కూడ చైనాయే జపానుపై దాడి సాగించింది. కియూకియాంగ్‌కు 25 మైళ్ళ దూరంలోనున్న 'హుయాంగ్‌మీ' వద్ద చైనా విజయం పొందినది చైనా సేనలు ముందుకు సాగినయి. జపాను సైనికులు 2000 మంది మరణించారని తెలుస్తున్నది.

పాపం! జపాను ఆటలు చైనాలో సాగుట లేదు—ఒకప్రక్క గిల్లి కజ్జా పెట్టుకొంటున్నది రష్యాతో. ఇంకోప్రక్క తమ దేశంలో ఆర్థిక దుస్థితి ప్రబలింది. "చాలీచాలని ఆహారాన్ని సరిపెట్టుకొనుటయే దేశభక్తి"అని ప్రచారంచేస్తున్నారు. కొద్దిమంది పెట్టుబడిదారుల కోసం మిలటరీవారి అధికార తృష్ణకోసం జపాను ప్రజాసామాన్యం బాధ పొందుతున్నది.

రవీంద్రనాధ ఠాగూర్ వ్రాసిన జాబుకు జవాబువ్రాస్తూ, జంగ్-కై-షేక్ హిందూదేశ సానుభూతికి కృతజ్ఞత చూపాడు. జపానుదాడిని అరికట్టి ప్రాచ్యదేశ విజ్ఞాన్ని నిలబెట్ట ప్రయత్నించుతానని విజయం తుదకు తమదేనని జంగ్-కై-షేక్ వ్రాశాడు.

రష్యా-జపాను సంఘర్షణ

రోజూ రోజూ జపాను-రష్యా సంఘర్షణ వార్తలు విపరీతంగా వస్తున్నాయి. నేటి వార్తల ప్రకారం, రష్యా—జపాను సంఘర్షణ ఒక చిన్న సంఘర్షణ కాదనీ, ఒక యుద్ధ ప్రయత్నమే అని అనుకొనునట్లు టోకియో వార్తలుతెల్పుచున్నాయి. సరిహద్దులలో 20 వేల సైన్యాలు, 2 వందల టాంకులు, 2 వందల విమానాలు రష్యావారివి తిరుగుచున్నాయి, అని జపాను వార్తలు అంటున్నాయి.

రష్యా—జపాను ఘర్షణను గురించి ఎక్కువగా, టోకియోనుండియే వార్తలు వస్తున్నాయి. మాస్కో వార్తలు తక్కువ ప్రచురించబడుతున్నాయి. సరిహద్దు ఘర్షణలు తీవ్రరూపం చెందినప్పటికీ ఈ వార్తలనమ్మి ఎవరిది తప్పో అని నిర్ణయించ రాదు. జపాను అనేక రకరకాల వార్తలు ప్రచురిస్తున్నది. మొదటి సరిహద్దులను దాటినది తామేగాక, రష్యాయేయని చెప్పుతున్నది. రష్యా సరిహద్దుల దాటివచ్చి బాంబుల కురిపించు చున్నదని చెప్పుచున్నది. ఇంతేగాక అప్పుడపుడు రష్యా సైనికులు ఓడిపోయినట్లు, విమానాలు కూలి పోయినట్లు, సైన్యాలు వెనక్కి మరలినట్లు వింత వింత వార్తలు ప్రచురించుతున్నది.

దీనిని బట్టి, శాంతికోసం పాటుబడేది రష్యా అను పేరును పోగొట్టి రష్యాను అపనిందల పాలు చేయతలచుకొన్నది, జపాను. రష్యా బలహీనమైనదని కూడా భ్రమింప జేయటానికి [illegible] రష్యా పరాభవ వార్తలను కూడా ప్రకటించుచున్నది. కాని ఈ మాత్రం రాజకీయ [illegible] ఇది సమ్మ [illegible] రష్యాపై అసహ్యం [illegible], రష్యాయే యుద్ధానికి దారి తీస్తున్నట్లు ప్రపంచానికి చూపించాలని ఇలా జపాను ప్రయత్నిస్తున్నది.

లిట్వినాఫ్‌తో, జపాను విదేశ రాయబారి సంప్రదింపులు కూడ రష్యాపై ఏవగింపు కల్గించడానికే జపాను సాగించింది. జపాను సంధికి సిద్ధమయినట్లూ, రష్యా ఒప్పుకోనట్లూ ప్రపంచానికి ప్రదర్శించాలని జపాను కోరిక.

కాని లిట్వినాఫ్ చక్కగా జవాబు చెప్పాడు. ముందు సరిహద్దులు దాటి, రెడ్ ఆర్మీని నష్టపరుస్తూ, వెనుక సంధి సంధి అంటూ పరుగెత్తుకవచ్చే జపాన రాయబారి సూచనలను తిరస్కరించాడు. ఏ షరతులు లేకుండా జపాను వెనక్కి మరలి పోవాలన్నాడు. కాని జపాను, ఒక తటస్థపు కమీషను వేసి విచారించే వరకు ఎవరి స్వాధీనంలో ఉన్న ప్రదేశాలలో వారు ఉండాలని జపాను రాయబారి కోరాడు. దీనివల్ల జపాను ముందు దాటి, తాను ఆక్రమించుకొన్న ప్రదేశాన్ని రక్షించుకోవాలన్న కోర్కె స్పష్టపడుతుంది. కాని లిట్వినాఫ్ దీని కంగీకరించ లేదు. 1886 రష్యా—చైనా సంధిని జపాను కాపాడాలని తెల్పాడు. కాని జపాను దాని సంగతే తెలియనట్లు మాటాడుతుంది.

దీని వల్ల సరిహద్దు ఘర్షణలు ఆగలేదు. రష్యాలో చొరబడ్డ జపానువారిని రష్యావారు తీవ్రంగా తరుముతున్నారనటలో సందేహం లేదు కాని ఈ ఘర్షణలు తీవ్రరూపం చెంది రష్యా-జపాను యుద్ధం క్రింద పరిణమిస్తవా అనేదే సమస్య. దీనికి రష్యా-జపాను పూర్వ సంబంధం తడవాలి.

రష్యా—జపానులకు ఏదో విధంగా ఛావమే పూర్వంనుంచీ ఏర్పడింది. జార్ వర్తుల కాలంలో రష్యా-జపాను సంబంధం రెండు సామ్రాజ్యాల మధ్య ఘర్షణ. [illegible] రష్యాలో సోవియట్ ప్రభుత్వం ఏర్పడేటప్పటికి మరో రూపం తాల్చింది. ఇపుడు రెండు రాజకీయ సిద్ధాంతాలకే విభేదం వచ్చింది. రష్యాలో కార్మికుల ప్రజాస్వామ్య రాజ్యం ఏర్పడితే, జపాను, దాదాపు మిలటరీ ఫాసిజం అవలంబించింది.

సోవియట్ రష్యా [illegible] భావం, జపాను 1931 లో మంచూరియాను ఆక్రమించు కొనడంతో వృద్ధిపొందింది. మంచూరియాకు 3 భాగాలనూ రష్యా ఉన్నది. ఇటు జపాను మరియొకదాడికి సన్నాహాలు. అటు రష్యా, ఆత్మరక్షణకు సన్నాహాలు గావించి[illegible]

దానితో సరిహద్దు ఘర్షణలకు [illegible] గత సంవత్సరవు జపాను ప్రధాన మంత్రియైన హయాషీ చెప్పిన ప్రకారం 1931 నుంచి నేటి వరకు 2400 సంఘర్షణలు జరిగాయట. అంటే దినానికి ఒక సంఘర్షణ అన్నమాట. ఎన్ని సంఘర్షణలు జరిగినా, ఆప్రాంతాలలో రష్యా ఆత్మరక్షణబలం అద్వితీయమైనది. అందుచేత జపాను రష్యా దాకను ఆగలేక పోయింది. లిట్వినాఫ్ ఇదివరకే 1931-32 లోనూ, 1933 లోనూ ఇతర దేశాలపై దండెత్తకూడదని ఒడంబడికనూ, సరిహద్దులలో తగవుల దర్యాప్తుకి కమిషన్ నియమించాలనీ, జపానును కోరాడు. కాని అనాడు జపాను అంగీకరించలేదు. కాని నేడు జపాను కమీషన్ అని ఎందుకు కోరుతున్నది?

జపాను ముందుగా "చంగ్ కూ ఫెంగ్" వద్ద పర్వత భాగాల్ని ఆక్రమించింది. ఇది జపాను చేతిలో ఉంటే రష్యాభూతము వైపూ, పోసియెట్ వద్ద రష్యా నౌకాశ్రయం మీద ఒక [illegible]. ఇపుడు ఉన్నపాటిని [illegible] ఉంటుంది. అని [illegible] చెప్పే [illegible] కొంత ఆక్రమించవచ్చు. అవసరమైతే [illegible] ను తొలిసివుచ్చవచ్చు. ఇది జపాను ఊహ. అందుకనే లిట్వినాఫ్ గట్టిగా జవాబు చెప్పాడు. ముందు రష్యా ప్రదేశాలనుండి జపాను వెనక్కి పోవాలని.

ఈ ఘర్షణలు జపాను కోరి తెచ్చుకొన్నా ఇది పెద్ద యుద్ధానికి సిద్ధమయిన కాదు. ఇటు చీనాలో, అటు రష్యాపైన జపాను యుద్ధం చేయలేదు. అలా యుద్ధం చేయడానికి కమ్యూనిస్టు వ్యతిరేక ఒడంబడిక ప్రకారం ఇటలీ, జర్మనీల తోడ్పాటు గావాలి. అవి [illegible] సాయం చేసే పరిస్థితులలో లేవు.

కాని ప్రపంచ యుద్ధ[illegible] ఇలా కవ్విస్తూనే ఉంటుంది జపాను. ప్రపంచ యుద్ధం అంటే, రన్సిమన్ రాయబారం [illegible] హిట్లర్ జకోస్లొవేకియాపై దండెత్తటమే. స్పెయిన్ వ్యవహారం పూర్తిగాక పోవడంవల్ల, రష్యానుండి ఫ్రాన్సు విడిపోక పోవడంవల్ల బ్రిటన్ ఇంకా వక్ర మార్గాలద్వారా జర్మన దాడిని కొంత ఆలస్యంచేసి, సూడెటను జర్మనుల బలం హెచ్చించాలని యత్నిస్తున్నది. అవన్నీ కొనసాగకపోతే హిట్లరే ప్రపంచ సంగ్రామానికి కారకుడు కావచ్చు. అనాటి వరకు ఈ సరిహద్దు ఘర్షణలు సాగుతూ ఉండవచ్చు.

అహింస

(పేజీ [illegible])

[illegible] వాదులు హింసా [illegible] జయించారనే విష [illegible] దాన్ని ఆ స్థానంలో [illegible] కన పునాదిని కూల [illegible] యత్నాలన్నిటినీ, ఎదుర్కొ [illegible] ఐలాన్ని, హింసా విధా [illegible] సామ్రాజ్యవాదం ప్రయోగిస్తుంది.

[illegible] గాంధీగారు కూడా కాదనరు. గతంలో [illegible] సంఘాలూ, [illegible] ఓ, స్పెయిన్ [illegible] తేట [illegible]

[illegible] నిస్టులను నిం [illegible] వాని [illegible] విద్యా [illegible] నిస్టు శరే. [illegible] సమాధాన [illegible]

"[illegible] పెట్టుబడి [illegible] కార్మికవర్గం [illegible] కార్మికులు [illegible] యంత్రం, మొదలగు వాటిని [illegible] నమ్మకాలనియు చెప్తారు. జరిగే సంఘటనలు ఇందుకు [illegible] చేస్తున్నాయి"

"[illegible] ఒక ఉపమానము ఇస్తాను. [illegible] ఒక శాస్త్రజ్ఞుడు పరిశోధించి, గుణశా [illegible] ఫలాని ఇన్ని సంవత్సరాలకు, ఫలాని [illegible] లో ఒక భూకంపం [illegible] తే. అక్క [illegible]

[illegible] ఏర్పడి, అవి [illegible] యాభైమో నర్వమో [illegible] వచ్చు. ఇవీ న్యాయ [illegible]. అంతేకాని "ఎప్పుడో శాస్త్రజ్ఞుడు భూకంపాలు రావాలం [illegible] మన ఇళ్లూ వాకిళ్లూ కూలిపోవాలను. [illegible] వాడిని [illegible] జనాను [illegible] కాని మనకి అక్కర్లేదు" (ఈ "భార [illegible] సాంప్రదాయానికి విజ్ఞానానికి వ్యతిరేకమ [illegible]" అన్న పటేల్‌గారి [illegible]) మేమెప్పుడూ [illegible] ఉంటున్నాం. ఈ శాస్త్రజ్ఞుడిని దేశంలోంచి తరిమి వేయండి. [illegible] భూకంపాల కిష్టద్దు" అని [illegible] మాక్డోనాల్డుకు పెళ్లి [illegible] ఇంకేవ [illegible] అంటారా? ఇల్లా అని చర్చిల్లిగోంలో శాస్త్ర [illegible] భూకంపాలు వద్దని తీర్మానము [illegible] లో ప్యాస్ చేయిస్తే చెల్లుందా. కమ్యూ [illegible] గాని, కార్మిక వర్గ ఉద్యమానికి సంబం [illegible] ఏ మనిషీ గాని హింసను, అంతస్థ్యు [illegible] ప్రచారం చేయరు. [illegible] కూడా. [illegible] హింసను [illegible] అంత మొండిగా లంటారు కమ్యూనిస్టులు. వీటిని తొలగించే ఎందుకు వీటికి మూలకార [illegible] తొలగింపడంద్వారా సరియగు మార్గాన్ని అవలంబిస్తారు కమ్యూనిస్టులు—పోరాట పూరిత మైన యీ ప్రపంచంలో యిందుకై పోరాటం సాగించాలి. కాని ఎంత కాల మైతే, కార్మిక వర్గం పెట్టుబడిదారీ వర్గపు హింసకు దాసోహం చేస్తుందో, పోరాటాన్ని తప్పించకోవడమే గాక,

పెట్టుబడిదారీ విధానం సామ్రాజ్యవాదం వ్యాపిం చేటందుకు సహాయభూతం అవుతుందో, అంత కాలమూ ప్రపంచములోని హింస వృద్ధి అవు తూనే ఉంటుంది." పటేలుగారికి అదే సమా ధానం ఇస్తున్నాను.

హింస తప్పదు అని మైనా కమ్యూనిస్టులు సోషలిస్టులు చెప్పరు. ఏ విధమైన హింసా [illegible] చరిత్రలో విప్లవాలు, కొన్ని సాగా యని ఒప్పుకుంటారు. 1832 లో ఇంగ్లాండులో సంస్కరణల బిల్లు ద్వారా, అనేకవు [illegible] [illegible] చేతినుండి బ్రిటిష్ పెట్టుబడిదారీ వర్గా నికి రాజకీయ అధికారం [illegible].

[illegible] ప్రపంచంలో ఫాసిజం [illegible] సాగిస్తున్నటువంటి హింస [illegible] జ్వాలలో [illegible] సామ్రాజ్య వాదం [illegible] మొదలగు [illegible] చూస్తే వారు [illegible] లో [illegible]. అట్టి [illegible] వారి [illegible] నుండి తప్పించుకొనుటకు [illegible] మెలకువగా వుండి పనిచేయ వలసిన [illegible]

బ్రిటన్‌లో గాని అమెరికాలో గాని కార్మిక వర్గానికి, సోషలిస్టు భావాలు ఉన్నాయని కూడా ఏ మాత్రము తెలియని రోజులలో వచ్చిన సమ్మెలలో ఎన్నడూ కనివిని ఎరుగని హింస ప్రదర్శింప బడింది. ఇంగ్లాండులో 1860 ప్రాం తాలలో షెఫీ దురంతాలకు దారితీసిన పారిశ్రా మిక తగాదాలూ, 1892 లో అమెరికాలో వచ్చిన హోమ్‌స్టెడ్ సమ్మెలూ ఇందుకు నిదర్శ నాలు.

ఇది స్వాభావికం. "కార్మిక వర్గంలో వచ్చిన [illegible], అసహాయతే హింసగా పరిణమిస్తుంది.

"కార్మికులు సంఘాలుగా ఏర్పడి, తమ హక్కు లేమిటో, వాటి నెల్లా స్థాపించుకోవాలో [illegible] తెలుసుకుంటే, [illegible] హింస ప్రయోగింప బడేటే [illegible] ముందుగా కార్మికులు హింసకు [illegible]" అని జాన్ స్ట్రేచీగారు చెప్పినది [illegible]. సమాజంపై పెట్టు బడిదారీ వర్గము వర్గ పోరాటాన్ని [illegible]. [illegible] పరిస్థితులలో నిస్సహా యులై, నిరాశాంధకారంలో మున్న ప్రజలకు సోషలిస్టు చైతన్యమనే దివ్య జ్యోతి లేక

కమ్యూనిస్టు పెనుభూతం!

"యూరోపు ఖండాన్ని నేడొక పెనుభూతం ఆవహించింది; అదే కమ్యూనిజం".

ఈ వైనాన్ని 1848 లో కారల్‌మార్క్సు తన కమ్యూనిస్టు ప్రణాళికలో వ్రాశారు.

ఇదే భయం యీనాడు ఇండియాలో కూడా వ్యాపిస్తోంది. నేటి పత్రికలలో మదరాసు ప్రభుత్వ ప్రకటన ఒకటి చూడగలరు. దానిప్రకారం, కమ్యూనిస్టులు దేశంలో అరాజకం, అల్లకల్లోలం వ్యాపింపజేస్తున్నారనీ, అట్టి [illegible] ప్రజలు కొన్ని మదరాసు ప్రభుత్వ [illegible] ఉన్నవనీ, కమ్యూ[illegible] [illegible] ప్రోత్సహిస్తే ప్రమాదం [illegible] వ్రాయబడింది.

[illegible] ఉద్యమాలు గవర్నర్లకూ [illegible] కాని, బ్రహ్మాండమైన [illegible] పదవులలోఉన్న [illegible] విషయం.

ఇట్టి ఆరోపణతోనే [illegible] ప్రధాన ప్రభుత్వం కాంగ్రెసు సంస్థను నిషేధించింది. రాజగోపాలాచారిగారు ఆరోజుల ఒక్కసారి జ్ఞాపకం తెచ్చుకోవాలి.

కాన్పూరు [illegible] రోజుల్లో మిల్లు యజమానుల యిట్టి ఆరోపణలకే జవా బుగా, యు. పి. కాంగ్రెసు ప్రభుత్వం "కమ్యూనిజం ఒక రాజకీయ సిద్ధాంతం. అది [illegible] విధానంవల్ల [illegible]; రాజకీయ సిద్ధాంతాలను ప్రచారం చేయుట [illegible]". అని ప్రకటించింది.

కమ్యూనిస్టులు ప్రజలను హెచ్చరిస్తారు. ఇంతే వారు చేసేది.

కార్మికులలో సోషలిస్టు చైతన్యం హింసను తగ్గిస్తుంది.

ప్రపంచంలో కార్మిక వర్గం సాగించిన గత పోరాటాల చరిత్రను పరిశీలించి చూడండి. కార్మికులలో సోషలిస్టు చైతన్యం ఉన్న చోటా, పారిశ్రామిక తగాదాలను వెన్నంటి వచ్చే హింస చాలావరకు తగ్గిపోయింది, అమె రికా కార్మిక వర్గంలో అన్నిచోట్లకన్నా సోష లిస్టు చైతన్యం తక్కువ. ఆ కార్మికవర్గం హిం సలో అన్నిటికన్న మొదటిది—ఇంకొకటి. ఇంతవరకూ అమెరికా కార్మికోద్యమ చరిత్రను (chequered) చిత్రవిచిత్రము గావించిన [illegible], ఐ. డబ్ల్యు. డి. డబ్ల్యు వంటి అతివాద కార్మిక సంఘాలు కాదు చేసినది, రాజకీయ జ్ఞానం కించిత్తు కూడా లేని కార్మిక సంఘాల సభ్యులున్ను, అతి నిపుణులగు వృత్తి సంఘ సభ్యులగు కార్మికులున్ను గావించినవే.

[illegible] యీ పోరాటంలో దారీతెన్నూ [illegible] తగాదా హింసాపూరిత తిరుగుబాటుగా పరిణ మిస్తుంది. అగ్రహంలో తమ దుస్థితికి మూల కారణమగు విధానాన్ని గాక ప్రత్యక్షంగా కను [illegible] ఉండే, యజమానులనో లేక యంత్రాలనో [illegible] కార్మికులు విరుచుకుపడతారు. సోషలిస్టు చేతన [illegible] గుడ్డితనాన్ని పోగొట్టి ఈ తీవ్రత నంతనూ యీ దుస్థితికి మూలకారణమైన విధానానికి వ్యతిరేకంగా సాగే పోరాటంగా మార్చి, మానవ సమాజాన్ని పునర్నిర్మాణం చేసేటందు కుప యోగించే శక్తిగా తయారుగావిస్తుంది. ఈ విధంగా గుడ్డి కోపాన్నీ హింసనూ ఇది కనీసపు స్థాయికి తగ్గిస్తుంది.

గాంధీ వాదులు హింసను పరోక్షంగా బలపరుస్తూ "అహింస, సత్యాలను" పంకిలం చేస్తున్నారు.

వర్గ సామరస్యం బోధించే (అనగా కార్మిక వర్గం, పెట్టుబడిదారీ వర్గాలకు ఒకే ప్రయోజ నాలున్నా యనే) గాంధీ వాదులు ప్రస్తుత సమాజంలో ఇమిడివున్న హింసను గుర్తింప డానికి అంగీకరించుట లేదు. వీరంగీకరించక పోయినా పెట్టుబడిదార్లు సామ్రాజ్యవాదులూ అనుదినం సాగించే హింస, నిర్బంధమూ పెట్టుబడిదారీ వర్గానికి కార్మిక వర్గానికి మధ్య గల తగాదాలూ ఎప్పటివలెనే వున్నాయి. పెట్టుబడిదారీ వర్గలాభాలను కాపాడవలసిన గాంధీ వాదులలో చాలమంది పీడింపబడే ప్రజా సామా న్యంపై ప్రయోగింపబడే హింసను ఆమోదిం చక తప్పుటలేదు. ఇది వారిని పరస్పర విరుద్ధ స్వభావులుగా చేస్తోంది. పెట్టుబడిదారులయొక్క యు సామ్రాజ్యవాదుల యొక్కయు హింసను అప్తు తగులకూడదు అనే అర్థమిచ్చి 'సర్వా హింసలను' ఖండిస్తూ పరోక్షంగా పెట్టు బడిదారీ వర్గానికి, సామ్రాజ్యవాదులకూ యీ విధంగా సహాయభూతు లగుచున్నారు.

"సత్యమును" ఈ బూటకం అనే ఊబిలో నుండి ఉద్ధరించి దానిని చైత్యంలో నిశ్చలంగా సంరక్షించుట సోషలిస్టుల కర్తవ్యం. ఈ కర్త వ్యాన్ని నిరాఘాటంగా నెరవేర్చుటకు సోష లిస్టు సిద్ధాంతమే బలమయిన ఆధారం. శాంతికి సోషలిస్టు సూత్రాలకే సరిపడింది.

ఆచరణలో కూడ, జమీందార్లు, పెట్టుబడి దార్లు, సామ్రాజ్యవాదులూ తమను ఎన్ని హింసలు పెట్టి బాధిస్తూవున్నా, వాటిని భరింప జాలని స్థితికి తామే పోయేవరకూ పీడిత జన సామాన్యం వాటిని సహనంతో సహించనియే పోతూంటాయి. గాంధీవాదులు లగాయితు, అన్ని తరహాల జనులకూ కూడా గాంధీగారి సర్వా హింసల సిద్ధాంత మందలి లోపాన్ని గూర్చి నచ్చి చెప్పవలసిన బాధ్యత సోషలిస్టులపై నున్నది. సత్య స్థాపనకై నిశ్చలంగా ఎప్పటి వలెనే పోరాడుచూ, కాంగ్రెసు ఆశయమందలి శాంతిని, గూర్చియు, దానికై వలయు పోరా టాన్ని గూర్చియు ప్రజల కందరకునూ తెలియ జేయాలి. నేడు ప్రపంచంలో హింస, క్రౌర్యము తాండవమాడుతూ దిన దినాభివృద్ధి నందుచున్నా యని ప్రతి కమ్యూనిస్టూ, ప్రతి గౌరవనీయుడును అంగీకరిస్తున్నారు. యూరప్‌లోనూ ఆసియా లోనూ ఫాసిజం స్వైర విహారం చేస్తోంది. భారత దేశంలో హింసకు వ్యతిరేకంగానూ, సత్యము నకు అపార్థాలు కల్పన కాకుండానూ, స్థిరంగా పోరాడుతూ జాతీయ పోరాటమందు ఐక్యతను స్థాపించి బలపరచినచో, ఫాసిస్టు దుండగాలను మనం అరికట్ట గలుగుతాం.

ఆంధ్రరాష్ట్ర విద్యార్థి ఉద్యమం

విద్యార్థులపై గత మాసములో సోషలిస్టులు గావించిన తీర్మానము.

1920–21 సహాయ నిరాకరణోద్యమంలో విద్యార్థులను, పాఠశాలలు విడిచి వేసి పాలనా [illegible] బహిష్కరించమని ఆదేశించిన కాం గ్రెసు. అందుకు కారణాలు: —

(1) జాతీయుల వ్యతిరేకమనీ, రాజభక్తి భావాలను పురిగొల్పుతుందనీ.

(2) [illegible].

(3) ప్రస్తుత విద్య కాంపోజించినవల్ల నిరు ద్యోగ సమస్యలో నిరుపయోగమనీ.

విద్యార్థి ఉద్యమం, కాంగ్రెసు ప్రారంభించిన సామ్రాజ్య వ్యతిరేక పోరాట ఫలితంగా పుట్టింది.

1922 నాటికి, కాంగ్రెసు ప్రత్యక్ష పోరాటాన్ని విరమించింది. తరువాత 1929 వరకు చట్ట సమ్మతి మార్గాలు త్రొక్కింది.

1920–21 లో విద్యార్థులలో రేకెత్తబడ్డ జాతీయ భావాలు, సామ్రాజ్య వ్యతిరేకోద్యమాలు 1924 లో ఆంధ్ర రాష్ట్ర విద్యార్థి మహా సభలో ప్రదర్శిత మైనవి. ఎంత అస్పష్టమైనా, విద్యార్థి ఉద్యమం ఇంతటితో ఒక సంఘటనా రూపం పొందిన దని చెప్పవచ్చు. కాని అప్పటి కాంగ్రెసు వలె మితవాద ధోరణిలో నడిచింది. ఏవో కొన్ని తీర్మానాలు చేయడం, విందులు వినోదాలు జరపడంలో 1936 నాటికి 13 మహా సభలు గడిచినవి. కాకపోతే కొంత స్పష్టంగా జాతీయ భావాలు వెల్లడించింది. ఇది మొదటి దశ.

రెండవ దశ

1928 లో ఏర్పడ్డ ఆర్థిక మాంద్యం, 1930–31, 32, 33 ఉద్యమాలు, ఆర్థికంగాను రాజకీయంగాను, సాంఘికంగాను హిందూ దేశంలో బ్రిటిషు సామ్రాజ్యవాద విద్యా విధానం యొక్క నిజ స్వరూపాన్ని ఎక్కువ బాగా విశదపరచినవి. ఉద్యమాలలో జైళ్ళకు పోయిన కొందరు విద్యార్థులు, యువకులు, విద్యకై ఉత్తరహిందూస్థానానికి పోయిన కొందరు విద్యార్థులు సోషలిజంతో పరిచయానికి వచ్చారు. దీనివల్ల హిందూదేశానికి స్వాతంత్ర్యం సోష లిస్టు ప్రభుత్వ స్థాపనతోనే సాధ్యమని, ఇందుకు జరిగే విప్లవంలో కార్మికులు నాయకత్వానికి వస్తారని, కర్షకులు, విద్యార్థులు, యువకులు, మొదలైన పీడిత ప్రజా సామాన్య మంతా ఈ నాయకత్వం క్రిందికి రావాలని అభిప్రాయాలు ప్రచారం చేయబడ్డాయి.

1935 మధ్యకాలానికి, సంపూర్ణ స్వాతంత్ర్య సంపాదన, ప్రస్తుతం జాతీయ పోరాటానికి నాయకత్వం వహించి వున్న బూర్జువాల చేతకా దనీ; అందుకు పీడిత ప్రజా సామాన్యం (కార్మి కులు, కర్షకులు, విద్యార్థులు, స్త్రీలు) యొక్క సామ్రాజ్య వ్యతిరేక సంస్థలతో కూడిన జాతీ యైక్య సంఘటన నిర్మించాలనే భావాలు—అంత ర్జాతీయంగా, ఫాసిజానికి, యుద్ధానికి వ్యతిరే కంగా ప్రజా సంఘటన [Peoples Front] ఏర్పరచాలన్న భావాన ననుగు ణ్యంగా—మన దేశంలో సోషలిస్టులకను [illegible] గాయి. ఈ ఉద్దేశముతో విద్యార్థుల [illegible] తరగతులు—ఎక్కువగా సోషలిస్టులు [illegible] వారి కనీసపు ఆర్థిక రాజకీయ హక్కు [illegible]

ఉన్న ప్రచారం ఎక్కువైంది. స్థానిక విద్యార్థి సంఘాలు ఏర్పడటం మొదలు పెట్టినవి. కాని ఈ సంఘాల కార్యక్రమం ఇంకా నిశ్చితం కాలేదు. నిర్మాణం గాని, ఆఫీసులు గాని లేవని చెప్పవచ్చు.

1936 లో అఖిల భారత విద్యార్థి సంఘం ఏర్పడినది. విద్యార్థులు సర్వ సాధారణమైన కనీస హక్కుల ప్రణాళిక ఏర్పడిన ఉద్దేశం. 1937 లో ఎసెంబ్లీ ఎన్నికలలో విద్యార్థులు తీవ్రంగా పాల్గొన్నారు. దీని వలన విద్యార్థి సంఘాలు ప్రత్యేకముగా ఏర్పడటానికి అవకా శం కల్గింది. 1937 మే నెలలో విశాఖపట్టణం విద్యార్థులు కొందరు ఆంధ్ర రాష్ట్ర విద్యార్థి సంఘ మేర్పరచి, దానిని అఖిల భారత సంఘా నికి అనుబంధించా లనుకున్నారు.

1937 లో కొత్తపట్టణం పాఠశాలకు ఆంధ్ర దేశ మంతటినుండి కాలేజీ, హైస్కూళ్లలో చదువుకునేవారు వచ్చారు. వీరిలో చాలమంది విశేషాన్ని ఉల్లంఘించి జైలుకు పోయారు. తెనాలిలో విడుదల అయిన వెంటనే, ఇంకొం దరితో కలిసి (వీరిలో చాలమంది సోషలిస్టులు) గుంటూరులో ఆంధ్ర రాష్ట్ర విద్యార్థి మహా సభ జరప నిశ్చయించారు. కనీస హక్కుల ప్రణా ళికతో కూడిన విజ్ఞప్తి విరివిగా పంచిపెట్టబడ్డది. మహాసభ అధ్యక్షుడు కామ్రేడ్ డాట్లివాలా 15 రోజులు ముందుగానే వచ్చి, ఆంధ్ర దేశ మం తటా విద్యార్థులలో తీవ్రమైన ప్రబోధం చేసిగం టారు. స్థానిక సంఘాలు కొత్తవి ఏర్పడ్డవి. ఉన్నవి పని చేయ మొదలు పెట్టినవి.

ఈ లోపల, అంతకు ముందు ఉన్నదా లేదా అన్నట్లు నడుస్తున్న పాత విద్యార్థి ఫెడరేషను. జరుగబోయే దానికి 14 వ మహా సభగా పరిగ ణించి తీర్మానించ మన్నారు.

1937 ఆగష్టు చివర వారంలో ఆంధ్రవిద్యార్థి ఫెడరేషన్ 14 వ సమావేశం జరిగింది. ఆంధ్ర రాష్ట్ర విద్యార్థుల కు సంబంధించిన కనీసహక్కు లను గురించిన నిశ్చితమైన తీర్మానాలు చేయ బడ్డవి. హక్కుల ప్రణాళిక, నియమావళి. [Constitution and charter of demands] తయారైంది.

ఆ రోజుల్లో యం. యన్. రాయ్. ఆంధ్ర దేశానికి రావడం జరిగింది. విద్యార్థి సంఘం మీద చిన్న చూపు చూచారు. దానిలో రాయిస్టు విద్యార్థులు కొందరు, అసంతృప్తి చెందిన పూర్వ ఫెడరేషన్ అధికారులు కొందరు, ఏదో గిల్లి కజ్జా పెట్టుకున్నారు. కాని ఇది, సిద్ధాంత బలాన్ని పొందిన నూతన ఆంధ్ర విద్యార్థి ఫెడ రేషన్ ధాటి ముందు నలిగి నశించి పోయింది.

మూడవ దశ.

ఆంధ్రరాష్ట్ర విద్యార్థి మహాసభ జరిగిన తరువాత ఆంధ్రదేశ విద్యార్థులలో నూతనో త్సాహం రేకెత్తింది. వారి హక్కులను గురిం చిన చైతన్యం, వాటిని సాధించుకునే పట్టుదల ఎక్కువైనవి. అందుకు వారు తీవ్రంగా సమ్మెలు సాగించారు. నవంబరు మొదటి రోజుల్లో ఆంధ్రదేశంలో మొట్ట మొదలుగా, విద్యార్థుల కనీస హక్కుల కోసం [illegible] హైస్కూలులో బ్రహ్మాండమైన స[illegible] పరిపూర్ణ జయం పొందింది. [illegible]

స్కూలు సమ్మె కూడా జయప్రదంగా జరిగింది. ఈ సమ్మె, కృష్ణా జిల్లాలోని సమ్మెలకు దారి తీసింది. విద్యార్థుల కనీస కోర్కెలలో తీవ్ర మైన కోరిక డిటెన్షన్లు రద్దు చేయాలని. యీ కోర్కెమీద మొట్ట మొదటి సమ్మె గుంటూరు క్రిష్టియన్ కాలేజీలో జరిగింది. చాలా బలంగా జరిగిన ఈ సమ్మెకు ఆయువుపట్టు సామ్యవాద దృక్పథం కలిగిన విద్యార్థులే. నాయకత్వం వహించింది కూడా ఈ సోషలిస్టు విద్యార్థులేనని చెప్పాలి. డిటెన్షన్లు రద్దు కావాలనే కోరికపైన జరిగిన మొట్ట మొదటి సమ్మె గనుక చరిత్రా త్మక మవడమేకాకుండ, ఇందులో నాయకత్వం చేసిన లోపాలవల్లకూడ ఇది చరిత్రాత్మకమైన దనియే చెప్పాలి.

లోపాలు.

(1) [illegible] గా ఉన్న మేనేజి మెంటుతో [illegible] చూసి [illegible] విద్యార్థులకు బాధ్యులైన ప్రతినిధులు పై [illegible] ఒత్తిడి [illegible] లేదు.

(2) [illegible] ఎక్కువగా విమర్శించి వారి సానుభూతిని పోగొట్టుకున్నారు.

(3) సమ్మెకు నాయకత్వము వహిం చిన విద్యార్థులు, [illegible] రాయబారము లాడించారు.

(4) రాజీ షరతులను ఒప్పుకొన్నప్పుడు [illegible] విద్యార్థి ప్రతినిధుల కాన్వా సింగు.

(5) పురజనుల నుండి ఒత్తిడి తీసికొని వచ్చుటకు తగినంత ప్రయత్నించ లేదు.

వీనివల్ల సమ్మె పూర్తిగా జయం పొంద లేదు. తరువాత ఆంధ్ర దేశమంతటా హై స్కూళ్లలోను, కాలేజీలలోను ఈ డిటెన్షన్ల కోసం మీద సమ్మెలు జరిగినవి. ఒకటి రెండు తప్ప మిగిలిన అన్నిచోట్ల పూర్ణంగా జయం పొందినవి.

తరువాత విశాఖపట్టణం మెడికల్ కాలేజి విద్యార్థులు, తమ కాలేజి డిగ్రీలు ఎన్ని విన్న పాలు పంపుకున్నా గుర్తింపబడలేదని సమ్మె చేశారు. ఆరోగ్య శాఖామంత్రి రాజన్‌గారు అన్ని సంగతులు చక్కబడేటట్లు చూస్తామని వాగ్దానం చేయడంచేత సమ్మె చాలించారు. ఆ వాగ్దానం అప్పటికి ఇప్పటికి అలానేవుంది.

ప్రస్తుత స్థితి.

ఆంధ్రరాష్ట్ర ఫెడరేషను ఏర్పడ్డ తరువాత విద్యార్థి ఉద్యమంలో సమ్మెలుతప్ప చెప్పుకో దగ్గ కార్యక్రమమేమీ జరగలేదు. సమ్మెలలో పుట్టిన విప్లవ చైతన్యానికి ఫలితంగా మంతెన వారిపాలెం ఆర్థిక రాజకీయ పాఠశాలకు 60 మంది పైగా విద్యార్థులు వచ్చారు. మహాసభలో ప్యాసైన కనీసకోర్కెల ప్రణాళిక, కార్యక్రమం తీర్మానాలు, నియమావళి, అచ్చు వేయించి పంచిపెట్టబడలేదు. ఫెడరేషన్‌కొక ఆఫీసుగాని, సభ్యుల లిస్టుగాని; ఉత్తర ప్రత్యుత్తరములు గాని లేవు. జిల్లా ఫెడరేషన్లు ఏర్పడ్డవి. వాటి స్థితి యింతే. విప్లవ చైతన్యం ఎక్కువైనా, సిద్ధాంత బలం బాగా కలుగలేదు. విద్యార్థి సోద రులకు కాంగ్రెసు, విద్యార్థి మహాసభకు సంఘ ప్రాతినిధ్య మివ్వాలి. కాంగ్రెసు ఛునాదిమీద ఐక్యసంఘటన నిర్మించాలని మాటలు చెప్పారే గాని, కాంగ్రెసు ప్రాథమిక సంఘాలకుగాని విద్యార్థి ప్రాథమిక సంఘాలకుగాని, దైనందిన కార్యక్రమం లేకపోవడంతో దినదిన సంబం ధంకూడా లేకపోయింది. ఏదో ఎలెక్షన్లలో పాల్గొనటం మాత్రం జరిగింది. అక్కడక్కడ దినోత్సవాలు జరపడంలో సోషలిస్టు పార్టీ, యువజన సంఘాల జాయింటుకు తమపేరు తీర్చ టం మాత్రం జరిగింది. ఒకవేళ చురుకుగా ఉత్సవాలు జరిపినా, కాంగ్రెసు సంఘాలతో సంబంధం లేకుండ జరిపినవి. ఇది స్థానిక సోషలిస్టు పార్టీకి, కాంగ్రెసు సంఘానికి వున్న సంయుక్త సంఘటన (U. N. F.) కార్యక్రమాన్ని అనుసరించి వుంటుంది. రాష్ట్రం మొత్తంమీద అన్ని విద్యార్థి సంఘాలు సోషలిస్టు పలుకుబడి క్రింద ఉన్న వని చెప్పవచ్చును. మొత్తంమీద విద్యార్థి ఉద్యమంలో సెక్టేరియనిజం ఎక్కువగా అగు పడుతుంది. దీనికి కారణం కాంగ్రెసు సంఘా లతో కలసి చేయగల దైనందిన కార్యక్రమం నిర్ణయించక పోవడం. విద్యార్థుల సమ్మె పోరా టాలలో కాంగ్రెసు నాయకులుగాని, సంస్థలు గాని తోడ్పాటు పుచ్చుకోకపోవడం.

రాష్ట్రంలో అధికారం వహించి యున్న కాంగ్రెసు మంత్రి వర్గం వారు సమ్మెలు జరుగు నంతకాలము మాట్లాడకుండ వూరుకున్నా, ఇటీ వల రెండు కమ్యూనిక్కులు ఇచ్చారు. వీటి వల్ల కాలేజీ, హైస్కూలు అధికారుల చేతుల్లో నిరంకుశాధికారాలు పెట్టబడ్డాయి. బందరు, కాకి నాడ కాలేజీలనుండి, సమ్మెలలో పాల్గొన్న వారినీ, విద్యార్థి సంఘాలను నడేపేవారిని కొం దరు విద్యార్థులను పంపివేశారు. దాదాపు అన్ని చోట్ల పూర్వపు రాజీ ఒడంబడికలు ఉల్లంఘింప బడుతున్నాయి. (గుంటూరు, బందరు, నెల్లూరు)

ముందు కర్తవ్యం:—అవసరంగా ఆఫీ సులు నెలకొల్పాలి.

విద్యార్థుల సాధారణ కనీసపు కోర్కెలను స్థానిక ఇబ్బందులను గురించి ప్రచారం చేస్తూ స్థానిక సంఘా లేర్పరచాలి, సభ్యులను అలాగే చేర్పించాలి.

స్థానిక సంఘాలు పూర్వము సమ్మెల సం దర్భంలో జరిగిన రాజీ షరతులు ఆచరణలో ఎంతవరకు వచ్చినవో, విద్యార్థులకు, స్కూలు అధికారులకు తెలియజేస్తూ వుండాలి. (వ్రాత మూలకంగా)

తల్లి దండ్రుల కోసం, ఇతర ప్రజల కోసం, అర్థ మయ్యేటట్లు ఈ విషయమై కరపత్రాలు వేయించి పంచిపెట్టాలి.

విద్యార్థుల కోర్కెల గురించి, సంఘాల దిన చర్యలను గురించి, ఉపాధ్యాయులకు, లెక్చరర్లకు తెలియ జెప్పాలి.

ప్రతి వారం విద్యార్థి సంఘ సభ జరగాలి. (దీనికి సభ్యులు కాని ఇతర విద్యార్థులు కూడా రావచ్చును. కాని ఓటింగు హక్కు వుండదు).

(మిగతా 17 వ పేజీలో)

రేషియో కపట నాటకంతో ★ ★ రైతు కొంపలు నిలువున కూలిపోతున్నాయి!

మారకపు రేటే (రేషియో) పరిశ్రమలకు దెబ్బగొట్టింది,

మన దేశపు రైతుల ఋణభారాన్ని వృద్ధి చేసింది.

ఇండియాలోని, మిగతా ప్రపంచములోని ప్రస్తుత ఆర్థిక పరిస్థితులు, వానిలోని నూతన మార్పులు, హిందూదేశపు రూపాయి రేషియో సమస్యను ప్రధాన సమస్య గావించినాయి. అమెరికా, ఇంగ్లండు, జర్మనీ, మిగతా ఐరోపా ఖండం, ఒకదాని తరువాత మరియొకటి వరుసవరుసగ భయంకరమైన ప్రపంచ ఆర్థిక దుస్థితిలోనికి పడగొట్టబడుతున్నాయి. దుస్థితి బహు తీవ్రంగా ప్రపంచాన్నంతా ఆవరించుకొని పోతున్నది. దీని ఫలితంగా, యెన్నడూలేని దరిద్రం, నిరుద్యోగం, ఆర్థిక కష్టనష్టాలు ప్రపంచం అంతటా ప్రబల మవుతున్నాయి. హిందూదేశపు పత్తి, తదితర ప్రధాన వస్తువులు మొదలగు వాటియొక్క ధరలలో అపారమైన పతనం సంభవించటంతోటి, యిండియాలోకూడ వ్యవసాయదారులను సమీపిస్తున్న ఆర్థిక మాంద్యపు గాలిదుమారపు సూచనలు కాన్పిస్తున్నాయి. ఇండియా ప్రజా సామాన్యంయొక్క కొనుగోలు శక్తిని, వ్యవసాయపు వస్తువుల ధరలను వృద్ధిచేయటమనేది ముఖ్య సమస్య అయింది. ఈ సమస్యను పరిష్కారము చేయజాలక పోవటంవల్ల, హిందూదేశపు ఆర్థిక నిర్మాణానికి తీరని ముప్పు వాటిల్లుతుంది. పరిశ్రమ, వ్యాపారము, వ్యవసాయము దిగజారిపోవడం అవుతయి. దరిద్రం, నిరుద్యోగం మొదలగు కష్టనష్టాలు పెరుగుతాయి. హిందూదేశపు పరిశ్రమయొక్క అభివృద్ధి అతి సంఖ్యాకులైన కార్మిక కర్షకుల మీద ఆధారపడియున్నది. ధరలు పెంచేందుకు, పరిశ్రమలలో తయారుచేసే వస్తువులను కొనుటకు అవసరమైన ధనాన్ని రైతుకు సమకూర్చేందుకు సకాలంలో సమ పాయాలు ఆలోచించక పోయిన, దేశీయ అంగడి పూర్తిగా మటుమాయ మవుతుంది.

ఇండియా ప్రభుత్వంయొక్క మారకపు విధానాన్ని పరిశీలిస్తేనేగాని ఈ విపరీత పరిస్థితుల కన్నిటికీ కారణాలు బోధపడవు. మన దేశం బ్రిటిషు పెట్టుబడిదారీ వర్గం చేతుల్లో ఉన్నది. కాబట్టి, మన దేశంలోని వస్తువుల ధరలు, ప్రభుత్వం తనయొక్క ఆర్థికావసరములను తీర్చుకొనేందుకు, విదేశపు పెట్టుబడిదార్ల బొక్కసాలు నింపటానికి, మన దేశపు రూపాయికి, వారి దేశపు స్టెర్లింగు పౌండుకు మధ్య నిర్ణయించిన మారకపు రేటును అనుసరించేటట్టుగా చేయబడినయి. ప్రభుత్వం ప్రస్తుతపు అధిక మారకపు రేటును వదులుకోనిదే, ధరలలో పెరుగుదల యేమాత్రం సాధ్యం కాదు. ప్రస్తుతపు 1 షిల్లింగు 6 పెన్సీల మారకపు రేటు, కరెన్సీలో (నాణెం) ఉచితమైన తగ్గుదల మూలంగా ప్రవేశపెట్టబడినది. 1 షిల్లింగు 6 పెన్సీల రేషియో చట్టబద్ధం కావించబడిన సంవత్సరం నుండి 1926-1930 సంవత్సరాల మధ్య, యిండియా కరెన్సీ నూటికి 18 మొదలుకొని 20 దాక కుంగిపోయింది. ఒక్క 1930 లోనే కరెన్సీలో 38 కోట్లు పడిపోయినయి. దీని ఫలితంగా, కలకత్తా యిండెక్సు సంఖ్య ప్రకారం, నూటికి 31 శాతం ధరలు పడిపోయినయి. 1925, 1930 సంవత్సరాల మధ్య సగటు ధరలు 148 నుంచి 101 వరకు దిగజారినయి. ఈ పతనమంతా కొంతవరకు ప్రపంచ కారణాలవల్ల సంభవించినప్పటికి, 1 షిల్లింగు 6 పెన్సీల మారకాన్ని నిలబెట్టటానికిగాను తక్కువ రూపాయి ధరలే (Lower rupee prices) ఉండాలనుకుంటున్న ప్రభుత్వంయొక్క రేషియో విధానం ఆ పతనాన్ని మరింత అభివృద్ధి పరిచింది.

ఈ అధిక మారక రేటుకు (High-Exchange) ప్రధాన పునాది. ఎక్కువ రూపాయి ధరలు వృద్ధిచేస్తున్న యీ మారకపు రేటును, ధరలు అట్లు [illegible] పడిపోతున్నప్పుడే, నిలబెట్టబడగల్గుతుంది. దీనివల్ల యిండియా రైతాంగానికి, యిండియా వ్యాపారానికి నివారణ కల్గించటం యీ విధంగా అసాధ్యం. బ్రిటిషు పెట్టుబడిదార్లయొక్క యిండియా ప్రభుత్వంయొక్క స్వలాభాలను కాపాడుతున్న యిండియా రేషియోకు వాటి లాభాలు అర్పించబడుతున్నాయి.

1924 అక్టోబరులో రూపాయి మారకంతో 1 షిల్లింగు 4 పెన్సీలలో సమానమయింది. అది బంగారంతోటి యుద్ధానికి లోగడ ఉన్న సమానతను పొందింది. ఈరేటు ప్రకారం యిండియా వ్యవసాయదారుడు 1 సవరస విలువగల వస్తువులను యెగుమతి చేసినట్లయితే, 15 రూపాయిలు అలాగ్గా తెచ్చుకునేవాడు. కాని అకస్మాత్తుగా 1925 జూన్ కల్లా మారకపు రేటు 1 షిల్లింగు 6 పెన్సీలు అయింది. రూపాయి ప్రకారముండే ధరలు నూటికి 12½ చొప్పున పడిపోయినయి. దీని ప్రకారం వ్యవసాయదారుడు మొదటగా యే వస్తువులకైతే 15 రూపాయిలను తెచ్చుకునేవాడో ఆ వస్తువులకే 13 రూపాయిల 5 అణాలనే తెచ్చుకోటం మొదలయింది. రూపాయి యొక్క యీ వింతమైన పెరుగుదల, హిల్టన్ యంగు కమీషన్, యిండియా-కరెన్సీ మారకముల గురించి భోగట్టా జరుపుతుండగానే సాగింపబడిన కరెన్సీ కుతంత్రాలవల్ల, అమితమైన కరెన్సీ తగ్గుదలవల్ల, సృష్టించబడింది.

ఇండియా ప్రభుత్వం కృత్రిమంగా ధరలను తక్కువ మట్టానికి పడగొట్టింది. అధిక మారకపు రేషియో యే, రూపాయికి బంగారు ప్రమాణం ప్రకారం ఉన్న ధరలకు మధ్యనున్న నిజమైన సంబంధాన్ని సూచిస్తున్నదని, ప్రభుత్వపు జోక్యం లేకుండానే ఆర్థిక పరిస్థితులవల్ల తీసుకురాబడిన స్వాభావిక రేషియో విధానమని వారు వాదించారు.

రాయల్ కమీషన్‌వారు యీ వచ్చిమోసాన్ని ఒప్పుకోవటానికి మనస్కరించారు. 1 షిల్లింగు 6 పెన్సీల రేషియోను ప్రవేశపెట్టుటకు సూచించారు. 1926 లో ప్రభుత్వం దానిని చట్టబద్ధం కావించారు. అప్పటినుండి హెచ్చించబడిన ఈ రేషియో యిండియా ధరలలో తీరని మాంద్యం కల్గించ సాగింది.

ధరలను తగ్గించటం మూలంగా ప్రభుత్వము హిందూదేశపు ఉత్పత్తిదారుని పూర్తిగా హతమార్చేసింది. పంటలు విలువ నూటికి 12½ చొప్పున పడిపోయింది. సగటుధరలయొక్క కలకత్తా యిండెక్సు సంఖ్య 1924 నున్న 173 నుంచి 1926 లో 148 కి తగ్గింది. రైతులు చెల్లించే డబ్బుయొక్క వస్తువిలువ నూటికి 12½ చొ॥ హెచ్చింది. పరోక్షపు పన్నులు హెచ్చు పెరిగినయి. కరెన్సీని బ్రహ్మని తిమ్మని, తిమ్మని బ్రహ్మని చేసి 1 షిల్లింగు 6 పెన్సీలకు అంట కట్టటంవల్ల, ప్రభుత్వం రైతుల పన్నుల భారాన్ని యెక్కువ చేయటమేకాకుండా వారియొక్క ఋణాలనుకూడ యెక్కువ చేశారు.

అధిక మారకం యిండియా పరిశ్రమలకుకూడ హానికరం. దీనివల్ల కార్మికుల వేతనాలు తగ్గింపబడతాయి. 1 షిల్లింగు 6 పెన్సీల రేటుతోటి బ్రిటిషువారి, యితర విదేశీయుల వస్తువులు యిండియా మార్కెట్టులో పోటీ ధరలకు అమ్మబడుచుండును. ఈ అధిక మారక విధానం విదేశీయుల పరిశ్రమలకు లాభసాటి. ఇండియా పరిశ్రమలకు నష్టదాయకం. దీని ఫలితంగా సమ్మెలు, మిల్లుల మూసివేతలు యెక్కువైనవి.

ఈ అధిక మారకపు రేటు విదేశాలనుంచి దిగుమతులను వృద్ధిచేస్తున్నది. ప్రభుత్వానికి కస్టమ్సు నుంచి నిలకడైన ఆదాయాన్ని చేకూరుస్తున్నది ప్రభుత్వం ఆదాయాన్ని యే మాత్రం తగ్గనివ్వటంలేదు. ప్రభుత్వమీ విధంగా, హిందూదేశపు ప్రజలను నష్టపరుస్తూ, లాభాలపై లాభాలను పొందుతున్నది. రైతులను అధిక ఆదాయాన్నుంచి దూరం చేయటం మూలంగా, ప్రభుత్వం, కస్టమ్సుపై వచ్చే ఆదాయంలో ఒడుదుడుకులు లేకుండా కాపాడగల్గుతున్నది. హోమ్ చార్జెస్‌పైన యెంతో ధనాన్ని కూడబెట్టుకో గలుగుచున్నది. ఈ కూడబెడుతున్న ధనమంతా యెక్కడిదంటే రైల్వేల కొరకు; బ్రిటిషు ప్రభుత్వానికి ఈస్టు యిండియా కంపెనీకి యివ్వవలసి స్టెర్లింగు ఋణాన్ని చెల్లించుట కొరకు; బ్రిటిషు ఉద్యోగీయుల కుటుంబ అలవెన్సులు, సెలవు అలవెన్సులు, పెన్షన్లు మొదలగు వాటికొరకు; యిండియా చెల్లించవలసిన కప్పం. 1938-39 ఆర్థిక స్టేటుమెంటు ప్రకారం ఈ కప్పం 45 కోట్ల రూపాయిలు అయింది. ఇండియా చెల్లించలేక పోతున్నప్పటికి, రైల్వే భాగస్థుల పెద్ద పెద్ద డివిడెండ్లు, హెచ్చు జీతాలు, గొప్ప గొప్ప పెన్షన్లు

యథావిధిగానే గుంజుకోబడుతున్నయి. వీటినన్నిటిని చెల్లించే భారమంతా హిందూదేశపు రైతుమీదనే నెట్టబడుతున్నది.

ఈ దొంగ పద్ధతులద్వారా ప్రభుత్వం ఆర్థిక మాంద్యానికి లోగటి సంవత్సరాల్లో తన బడ్జెటును లోటుబాట్లు రానివ్వకుండా సరిసమానంగా నిలబెట్టుకునేది. 50, 55 కోట్ల రూపాయిలవరకు ఉండే సైనిక వ్యయమును ఆహూతిచేయ గల్గుచున్నారు, రాష్ట్రాలకిచ్చు ధనాన్ని యివ్వమని ప్రకటించగల్గారు.

ఈ బూటక నాటకం యింతటితో ఆగలేదు. రైతు దివాలా తీస్తున్నా ప్రభుత్వాన్ని నిలబెట్టుకుంటూ, దానియొక్క పెట్టుబళ్ళకు సాయబడుతూ ఉండవలసిన బాధ్యతను వహించటమే కాకుండా, హిందూదేశంలో పెట్టుబడి పెట్టిన బ్రిటిషువారి, యితర విదేశీయుల, పెట్టుబడిమీద యెక్కువ వడ్డీయికూడ చెల్లిస్తున్నాడు.

1925 లో యింగ్లండు యెన్నో నష్టాలకు లోనైన తరువాత బంగారు ప్రమాణానికి వచ్చింది. పారిశ్రామిక లాభాలు, బ్యాంకింగు, ఆర్థిక లాభాలకొరకు వదులుకోబడినవి. స్టెర్లింగు హెచ్చింపబడింది. లండను యిదివరకు మోస్తరుగా ఆర్థిక సౌభాగ్యంతోటి, ప్రపంచపు అంగడిగా తులతూగాలంటే యీ మార్పు చాల అవసరం. దీనితోటి అధిక లాభాలు రాబట్టుకోటం మొదలుపెట్టింది. బ్రిటిషువారి ఆర్థిక దోపిడి యొక్క చరిత్రలో దీనికిముందు మరియొక నిదర్శనం ఉన్నది. హిందూదేశపు సంపద నంతటిని బ్రిటనుకు చేర్చుకోటానికి 1922 లో ప్రభుత్వం అధిక మారక విధానాన్ని అవలంబించింది. 2 షిల్లింగుల రేషియోను నిలబెట్టే ప్రయత్నములో 35 కోట్ల రూపాయిల యిండియా ధనాన్ని ఖర్చుపెట్టేసింది. కాని యీ ప్రయత్నము విఫలమయిపోయింది.

ఎక్కువ తక్కువ మారకపు రేషియోలమధ్య జరుగుతున్న సంఘర్షణ యింగ్లండుకు యిండియాకు మధ్యనున్న రాజకీయ సంబంధాలను సూచిస్తున్నది. బ్రిటిషు యింపీరియలిజం యొక్క స్వలాభాలను అనుసరించి రూపాయి ఒకప్పుడు స్టెర్లింగు పౌండుకు, మరియొకప్పుడు బంగారు ప్రమాణానికి అంటకట్టబడుతున్నది. ఇంగ్లండు 1925 లో బంగారు ప్రమాణాన్ని అవలంబించినప్పుడు, ప్రభుత్వం రూపాయిని బంగారానికి అంటకట్టింది. ప్రపంచంలోని ప్రతిదేశము మారకపు విధానంలో యుద్ధానికి లోగడిమట్టాన్ని చేరుకోటానికి విశ్వప్రయత్నాలు చేస్తున్నప్పుడు బ్రిటిషు అధికారులు రూపాయియొక్క విలువను నూటికి 12½ చొ॥ హెచ్చు చేయాలన్నారు. 1931లో యింగ్లండు బంగారు ప్రమాణాన్ని వదిలేసినప్పుడు, రూపాయి బంగారు నుంచి విడకొట్టబడి, యింగ్లీషు స్టెర్లింగుతోటి ముడిపెట్టబడినది. ఇట్లా చేయవలసినదిగా యిండియా సెక్రటరీ యిండియా ప్రభుత్వాన్ని నిర్లక్ష్యంచేసి ఫర్మానాను యిచ్చాడు. రూపాయిని స్టెర్లింగుకు అంటకట్టటంతోటి దాస్యసంబంధం పూర్తి అయింది. రూపాయి బంగారుతో సంబంధించబడి యున్నప్పుడు, రూపాయి స్వతంత్రంగా ఉంటున్నది కదా అనే భ్రమ ఉండేది. కాని స్టెర్లింగు సంబంధంతోటి, రూపాయి దానికి పూర్తిగా బానిస అయిపోయింది.

ఇంగ్లండు బంగారు ప్రమాణంనుంచి విడిపోయిన దగ్గరనుంచి, యిండియానుంచి అధికంగా పోతున్న బంగారు ప్రవాహంయొక్క సహాయంవల్ల రూపాయి రేషియో కాపాడబడింది. ఇండియానుంచి బంగారు యెగుమతి లేకపోయినట్లయితే, మారకం పూర్తిగా భగ్నమయిపోయేది. బంగారంయొక్క యెక్కువ ధర, గ్రామాలలోని రైతుల దుస్థితి, రెండు కలసి బంగారు యెగుమతికి తోడ్పడినవి. 1931-38 సంవత్సరాలలో యెగుమతి చేయబడిన బంగారం యొక్క మొత్తపు విలువ 316 కోట్ల రూపాయిలు, 1920 నుంచి యిండియా దిగుమతి చేసుకున్న బంగారము అంతా అదృశ్యం అయింది. ఈ ప్రవాహమంతా ప్రజలయొక్క కొనుగోలు శక్తిలోని పెరుగుదలను తెలిపే వ్యాపార సంబంధమైన చెలామణీ యని నచ్చచెప్పటానికి ప్రభుత్వం చాలా వృథా ప్రయత్నాలు చేసింది. కాని దానికి విరుద్ధంగా నిరూపించ బడింది.

రూపాయి రేషియోకి యివ్వబడుతున్న కృత్రిమ సాయం పల్చబడంగానే, మారకం ప్రభుత్వాన్ని కష్టాల పాలుచేసింది. బంగారు యెగుమతులు యిస్తున్న సాయం బలహీన మవడంవల్ల, రేషియో కొద్ది రోజులనుంచి పడిపోయే సూచనలను కన్పరిచింది. పెట్టుబడిదార్లలో యెక్కడిలేని భీభత్సం కల్గించింది. దీనివల్ల యిండియా వ్యాపారంలో తీరని నష్టాన్ని పొందటం చాలవరకు సంభవం. అటువంటి పరిస్థితులలో, మారక విధానమంతా కూలిపోతుంది. అప్పుడు ప్రభుత్వం తన ఆర్థిక దురవస్థను ఒప్పుకోవలసి వస్తుంది. ప్రభుత్వం యిండియాను మరింత దోపిడి చేసి యింగ్లండుకు పెద్ద పెద్ద మొత్తాలను పంపించటానికి అటువంటి పరిస్థితిని పూర్తిగా ఉపయోగించుకొని తీరుతుంది.

"వాములు మింగే స్వాములవారైన" యీ రూపాయి రేషియోను ఏవిధానైనా సంరక్షించుటకు ప్రభుత్వం కంకణం గట్టింది. కిందటి ఆర్థిక క్షోభలో సంభవించినట్టుగా, ప్రపంచ దుస్థితికి యిండియాను గురికానివ్వకుండా ఉంచదలుచుకున్నట్లయితే, ప్రస్తుత ఆర్థిక మార్పులు ప్రస్తుత మారకపు విధానాన్ని మార్చమని కోరుతున్నయి.

ఇండియాలోని పరిస్థితి భయంకర రూపం తాలుస్తున్నది. పారిశ్రామిక విధానం పడిపోకుండ నిలబడి ఉన్నదంటే, ఆదాయం, ఉత్పత్తి, చైనా-జపాను యుద్ధం, కారణాలు అయినప్పటికీ పరిశ్రమలకు తీరని ముప్పు వాటిల్లబోతున్నదనే అనుమానాలు రోజు రోజుకు యెక్కువగుతున్నయి. కొద్దికాలంలో గుడ్డల మిల్లులలోని నైటుషిఫ్టులు ఆపబడవచ్చు. గుడ్డల మిల్లుల యజమానులు రాబోతున్న ఆర్థిక దుస్థితి యొక్క నిజమైన సూచనగు రేషనలైజేషన్ (అనగా కొంతమంది పనివారలను తీసేసి ఉన్నవారల చేత యంత్రాల స్పీడు యెక్కువచేసి, అధికమైన పనిని చేయించుకోటం) ప్రవేశ పెడదాం అనుకుంటున్నారు.

ప్రస్తుత మారక విధానం మూలకంగా ప్రధాన వస్తువుల తక్కువ ధరలు శాశ్వతమగుతున్నయి. ఇండియానుంచి పోతున్న బంగారు ప్రవాహం హిందూదేశపు ప్రజా సామాన్యంయొక్క కొనుగోలు శక్తిని మరింత తగ్గించింది. దేశీయ అంగడి రోజురోజుకు దిగజారుతున్నది. రైతులయొక్క దరిద్రం హెచ్చటంతోటి హిందూదేశపు పరిశ్రమలు నాశనం కావటానికి సిద్ధంగా ఉన్నయి. ప్రజా సామాన్యం యిటువంటి హానికరమైన పరిస్థితిని తెలుసుకొని, యెక్కువ ధరలను, రూపాయి వెలయొక్క తగ్గుదలను, యిండియాయొక్క ఉత్పత్తిదారుల రక్తాన్నంతా పీలుస్తున్న ప్రస్తుత రేషియో విధానమును పూర్తిగా రద్దుపరచమని కోరాలి. రూపాయి రేషియోను మార్చటం నామమాత్రపు విషయమేకాదు. ఇది జాతీయ ఆదాయాన్ని ప్రజలకు అందుబాటులో ఉండేట్లు చేయటానికి; విదేశ పెట్టుబడిదారునికి, దోపిడి గావిస్తున్న యిండియా ప్రభుత్వానికి, పోతున్న వ్యాపార లాభాలను యిండియా ప్రజలవైపు మరల్చటానికి; సాధనంగా ఉంటుంది. ఎక్కువ ధరల కొరకు, యిండియా రైతుయొక్క కొనుగోలు శక్తిని కాపాడమని, మనం సల్పే పోరాటాన్ని, మారకపు రంగంమీద పోరాడాలి.

ఇండియా ఈ రేషియో కపటనాటకాన్ని తెలుసుకొన్నది. అదింకేమాత్రం ఆ నాటకాన్ని సహించలేదు. తీవ్రపోరాటం ద్వారా, తీవ్ర ఆందోళన ద్వారా నిర్దాక్షిణ్యంగా దానిని తుదముట్టించి తీరుతుంది.

— నేషనల్ ఫ్రంటు నుండి.

ఆంధ్ర రాష్ట్ర విద్యార్థి ఉద్యమం

(15 వ పేజీ తరువాయి)

దిన దిన కార్యక్రమం.

జాతీయ, అంతర్జాతీయ రాజకీయాలమీద, అభివృద్ధి కరమైన సారస్వతం మీద, చర్చలు ఉపన్యాసాలు,

అప్పుడప్పుడు ఉపన్యాస పోటీ, వ్యాసరచన పోటీలు, ఆటలలో పోటీలు (సంఘంలో చేరకపోయినా సంఘ ఆశయాన్ని ఒప్పుకునే వారందరు పోటీచేయ నర్హులుగా వుండాలి) వాలంటీరుదళాలు. రాత్రి పాఠశాలలు.

లెక్కలు. (Statistics) దీనినిగూర్చి విద్యార్థులు తెలుసుకోవాలి.

నిరుద్యోగులు - విద్యావంతులు.

,, - విద్యలేనివారు.

కార్మికులు:—కుటుంబ ఖర్చులు-అప్పులు.

అధ్యయన తరగతులు.

విద్యాస్థలలో పనిచేసేవారు, మద్రాసు ఎడ్యుకేషనల్ రూల్సు, ఇతర రాష్ట్రీ నిబంధనలతో పోల్చి చదవాలి.

జాతీయ. అంతర్జాతీయ విద్యార్థి ఉద్యమాలు, కొన్ని విద్యా విధానాలు (వార్ధా విద్యా విధానం ప్రత్యేకంగా) జాతీయ ప్రజా విప్లవంలోను, సోషలిస్టు విప్లవంలోను విద్యార్థులభాగం, వీనిని గూర్చి తెలసికొని వుండాలి.

జాతీయ దినోత్సవాలు జరపాలి, రాష్ట్రీ మంతటా ఈ క్రింది వాటి విషయమై విద్యార్థి ఫెడరేషన్ ఆందోళన చేయాలి. రాష్ట్రం మొత్తంమీద ఉద్యమం లేవదీయాలి.

మద్రాసు విద్యాచట్టం 8వ అధ్యాయం రద్దు చేయాలి.

గవర్నమెంటు విద్యార్థులపైని ప్రకటించిన కమ్యూనిక్కలు రద్దు చేయాలి.

డిటెన్షన్లు రద్దుచెయ్యాలి.

హెచ్చించిన జీతాలను పూర్వపు రేటుకు తగ్గించాలి.

విశాఖపట్టణం మెడికల్ డిగ్రీల విషయమై ఆందోళన సాగించాలి.

పార్టీ బాధ్యతలు.

బాగా చురుకుగా పనిచేసే విద్యార్థి సోదరులను, సోషలిజంలో నమ్మినవారిని పార్టీలో చేర్చుకొని వారికి ఇతర రంగాల్లో జరిగే పోటాన్ని పరిచయం చేయాలి. జాతీయైక్య సంఘటనా విధానం బాగా బోధించాలి. స్థానిక, జిల్లా, రాష్ట్రీ పార్టీలు, స్థానిక, జిల్లా, రాష్ట్రీ విద్యార్థి సంఘ కార్యనిర్వాహక వర్గాలలోను పార్టీ సభ్యులను ఒకరి కొకరికి పరిచయం చేయాలి.

ఇదివరకు కంటె ఎక్కువగా అధ్యయన తరగతుల ద్వారా సిద్ధాంత బలం ఎక్కువయ్యేటట్లు చేయాలి. ఇతర పుస్తకాలు చదివించాలి.

జమీందార్లకు లొంగిపోయిన బీహార్ కాంగ్రెసు మంత్రి వర్గం

బీహారు పెనాన్సి బిల్లు రైతులకు అపకారం చేస్తోంది.

[illegible] ఇది ప్రధాన సూత్రం. [illegible] రైతుల క్రిమినల్ జరిపే హక్కు [illegible] జప్తు చేయుచున్నారు.

[illegible]

జమీందార్లు [illegible] బీహార్ మంత్రులు [illegible] అబ్దుల్ కలాం ఆజాద్, బాబూ రాజేంద్ర ప్రసాద్ గారలు కాంగ్రెసు [illegible] ప్రారంభించారు.

కాంగ్రెసు మంత్రులు ప్రవేశ పెట్టిన బిల్లు శాసనం అయితే, [illegible]

[illegible]

ఈ ఒడంబడికలో ముఖ్యాంశములేవో చెప్పవచ్చు:

(1) [illegible]

(2) [illegible] సివిల్ కోర్టు. [illegible]

(3) మంత్రులు, కాంగ్రెసు కమిటీలు, [illegible]

మొదటి విషయం

[illegible] 100 [illegible] జమీందారు [illegible] ఈ విధంగా అసంఖ్యాకులైన పేద రైతులను మట్టుపెట్టి,

[illegible] సాయి హారీల స్థితికి తెస్తారు.

రెండవ విషయం:— [illegible]

మూడవ విషయం:— జప్తు చేయు [illegible] సివిల్ కోర్టుకే [illegible]

నాల్గవ విషయం:— పంట జప్తు [illegible] అబ్దుల్ కలాం ఆజాదు [illegible] స్పష్టంగా ఒక క్లాజు చేర్చబడి.

[illegible] యిప్పటికంటె ఎక్కువ చెరిగిపోయి [illegible]

[illegible]



అబ్దుల్ కలాం ఆజాద్

31 వ తేదీ పట్నా రాష్ట్ర మహాసభ రైతు సభలు, జరిగాయి. జమీందార్లతో కాంగ్రెసువారు చేసుకొన్న ఒడంబడికను ఖండిస్తూ తీర్మానాలు చేయబడ్డాయి.

మదరాసు రాజధానిలో.

మదరాసు రాజధానిలో మన కాంగ్రెసు మంత్రులు [illegible] 1347, 1346 [illegible] అంతేగాని. పూర్వంకన్న అధోగతికి త్రోయకూడదు.

ఆంధ్ర దేశ జమీందార్లు యు. పి. బీహారు వారికి తీసిపోరు

— స్వామి సహజానంద్.

వివిధ రాష్ట్రాలలో రైతు ఉద్యమం.

ముసుగాల, ముక్త్యాల, గంపల గూడెం ఎస్టేట్లు

స్వామి సహజానంద సరస్వతిగారి అభిప్రాయం.

"అకృత్యములును, అమానుషములును అగు ఆంధ్ర దేశ రైతులపై జమీందార్లు చేయు దౌర్జన్యాలను, అక్రమాలను నేను తెలుసుకొన్నాను. అవి వింటూవుంటే బీహారు, యు. పి. లలోని ఏదైనా ఒకజిల్లా విషయాలు



స్వామి సహజానంద్ సరస్వతి

వింటున్నానా అనిపించింది. ఈ విషయాలను వెలుపు బయటికితెచ్చి నిస్సంకోచంగా వాటికి కారకులగు వారిని ఖండించవలసి యున్నది. ఎన్నికల దినాలలో కూడా ఆ జమీందారీలలో అడుగుపెట్టుటకు సాహసించని అప్పటి కాంగ్రెసు కమిటీలగుట్టు బయటపెట్టుటకు ఇది మంచి అవకాశము. శాసన ధిక్కారం రోజుల్లో కాంగ్రెసు ప్రధాన సేనానియైన ఆనాటి నాయకుడు (గంపలగూడెం) నేడు నిరంకుశుడైన జమీందారు అగుట చూడండి! కాంగ్రెసు పదవులను స్వీకరించుటతోడనే అతనికి స్వరాజ్యం వచ్చి వుంటుంది!

నేను మీ ఆంధ్రదేశం వచ్చినప్పుడు ఎప్పుడు ఈ ఘోరవిషయాల్ని చూడగల్గుదునాయని ఆత్రపడు చుంటిని. మీరు, [illegible] సంఘము ఈఘోర పైశాచిక దృశ్యాల్ని బయటికి [illegible], వాటిని అరికట్ట గల్గినప్పుడే మీ [illegible] పెంచగలరు."

జమీందారీ [illegible] సభ

[illegible] జమీందారీ రైతు ఉద్యమం [illegible] బడింది. దానిలో యీ క్రింది ముఖ్యమైన [illegible] లను మదరాసు ప్రభుత్వంవారు అంగీకరించ వలసినదిగా సూచించ బడింది.

1. అన్ని జమీందారీ గ్రామాలలోను శిస్తు రేట్లు ఆ జమీందారీ గ్రామాలకు సమీపంలో ఉన్న రైతువారీ గ్రామాల రేట్ల (ప్రపంచ యుద్ధానికి పూర్వం)కు మించి యుండకూడదు. అంతకంటె ఎక్కువ రేట్లను హెచ్చించకూడదు.

2. ప్రతి ఎస్టేటులోను జమీందార్లు తప్పని సరిగా సర్వే చేయించి, పట్టాదారుయొక్క హక్కులు నిర్వచించాలి.

3. కష్ట సమయాలలో జమీందారీ రైతులకు రెమిషన్ యిచ్చి తీరాలని శాసనం చేయబడాలి.

4. నీటి సదుపాయం కలుగజేసే హక్కు ప్రభుత్వమే తీసుకొని, కాలువలు - చెరువులు మొదలగు వాటి రిపేర్లకు అయ్యే ఖర్చు జమీందారు వద్ద వసూలు చేయాలి.

5. శిస్తు వసూళ్ల వాయిదాలు రైతువారీ గ్రామాలను అనుసరించి ఉండాలి.

6. జాయింటు పట్టాలను జమీందారు విడదీయాలి. అపుకుంగా, విడదీయనిచో అతడు శిక్షార్హు డగును.

8. శిస్తు వసూళ్ళు ప్రభుత్వముచే నియమింపబడు గ్రామోద్యోగులే చేయా[illegible]. గ్రామ పంచాయతీ పద్ధతి అమల్లోనికి [illegible] చేయాలి.

8. సాయ[illegible] కించి, వాటిని గ్రామస్థుల [illegible] వేయాలి.

9. మామూళ్లు, లంచాలు వగైరాలు పుచ్చుకొను జమీందారీ ఉద్యోగస్థులను కఠినంగా శిక్షించాలి.

10. అడవిలో పుల్లరి రేట్లు వగైరాలు వసూలు చేయకూడదు. రైతులు తమ గ్రామ సమీపంలో ఉండే అడవులనుండి స్వేచ్ఛగా పుల్లలు వగైరా తెచ్చుకొనే హక్కు ఉండాలి.

11. ఇదివరలో ఎట్టి ఒడంబడికలు ఉన్నప్పటికీ, పట్టాదారు భూమిలో ఉన్న ఫలవృక్షములు పట్టాదారునికే ఉండాలి.

12. రైతు సంఘాలను జమీందారు గుర్తించాలి.

13. రైతులకు - జమీందార్లకు మధ్యగల తగాదాలను పరిష్కరించడానికి ప్రత్యేకమైన ల్యాండ్ కోర్టులు ఏర్పరచాలి.

శ్రీకాకుళం.

శ్రీకాకుళం తాలూకాలో, మాకివలస కాలువ క్రిందనున్న 25 గ్రామాలలో, నాగావళినది కమెట్ట వేయడంవల్ల నీరు ప్రవహించడంలేదు. కనుక, ఇప్పుడు రైతులు తమ భూములకు తగు నీటిని సంపాదించుకొనే వరకు పన్నుల నిరాకరణం చేస్తాం, అని [illegible] కాంగ్రెసు కమిటీవారికి తెలియజేసి, సలహా అడిగారు. డా॥ క॥ కమిటీవారు రాష్ట్రీ కాంగ్రెసు కమిటీకి పర్మిషన్ కొరకు వ్రాశారు.

కాశీపట్నం

[illegible] రైతులనుభవిస్తూన్న భూమిని కాశీపట్నం జమీందారుగారు స్వాధీనం చేసుకోగానే, గోడీగుడ్డుబుహారా [illegible] కనిష్టమైన స్థితికి రైతులు దిగారు. జామీన్ సెక్షన్ క్రింద 12 గురు రైతులపై సబ్ కలెక్టరు కోర్టులో కేసులు వేయగా, జామీను యిచ్చుటకు నిరాకరించారు. రక్షణమే వారిని అరెస్టు చేయించుటకు [illegible] రైతుల పశువులను అన్యాయంగా బందిదొడ్లో పెట్టడం మొదలైన దౌర్జన్యాలు చేస్తున్నారు జమీందారుగారి మనుష్యులు. అయినా, రైతులు శాంతముగా వీడక, తమ భూములు తమకు వచ్చేవరకూ పట్టుదలతో పనిచేయుటకు నిశ్చయించుకొన్నారు. సర్వాసిద్ధం తాలూకా కాంగ్రెసు కమిటీ అధ్యక్షి [illegible] ఉ. రామంకె, బంగారం [illegible] సోషలిస్టు పార్టీ సహాయ కార్యదర్శి [illegible] రామలింగయ్యగారున్ను రైతులలో ప్రచారం చేస్తున్నారు. పట్టుదల వీడవద్దని ప్రబోధిస్తున్నారు.

కృష్ణా రైతాంగ విద్యాలయం

[illegible] లో, వచ్చే అక్టో[illegible] జిల్లా రైతాంగ విద్యాలయ [illegible] బెజవాడలో సమావేశమై తీర్మానించారు. ఆర్థిక [illegible] సంఘం, ప్రచురణ ఉపసంఘం, భోజన సదుపాయములకు ఉపసంఘం, అధ్యయన తరగతుల ఉపసంఘం. వీటిని కూడా ఎన్నుకొన్నారు.

రాజోలు తాలూకా

తూ. గోదావరి జిల్లా రాజోలు తాలూకాలో వ్యవసాయ కూలీలు [illegible] సోంపల్లి, ఈదరాడ, పొన్నమండ, అంతర్వేది మొదలైన పది గ్రామాలలో సమ్మెచేసి పూర్తిగా జయించారు. కూలి యెక్కువ చేయడమే వారి ప్రధాన కోరిక. ఈగ్రామాలన్నిటిలోను చిన్న రైతులు కూలీల కోరికలను మన్నించి, వారితోకలిసి పనిచేశారు. కాని, దిండి అనే గ్రామంలో సమ్మె మూడు నాలుగు నెలలనుంచి యిప్పటికీ జరుగుతోంది. చిన్నరైతులు సహాయం చేస్తున్నారు. కాని, భూస్వాములు, పెద్దరైతులు తమ పట్టు విడిచిపెట్టడం లేదు. చిన్నాడం అనే గ్రామంలో క్రిందటి నెల 30 వ తేదీనుంచి కూలీల సమ్మె ప్రారంభించారు. చుట్టుప్రక్కల గ్రామాలనుంచి ఇతర కూలీలెవ్వరూ భూస్వాములకు సహాయం చేయడం లేదు. చిన్న రైతులు మాత్రం సహాయం చేస్తున్నారు

(మిగతా ప్రక్క పేజీలో)

రైతులోకం

(ప్రథమ పేజీ నుండి)

ఉంగుటూరు

ఈ ఎస్టేటు మీర్జాపురం రాజాగారి స్వాధీనం లోకి 2 సంవత్సరాల క్రితం వచ్చినప్పటినుంచి ప్రజల కష్టాలు మితిమీరి పోయినాయి. పూర్వంనుంచీ వున్న అడవినుంచి ఎండు పుల్లలు, ఈతబరిగెలు మొదలైనవి ఉచితంగా తెచ్చుకొనే హక్కు యిప్పుడు పోగొట్టబడింది. ఈమధ్యనే యిద్దరు స్త్రీలు ఎండుపుల్లలు ఏరు కొంటూంటే ఎస్టేటు నౌకర్లు పట్టుకొని, తిట్టి, క్రూరంగా కొట్టారు. మరొకసారి యింటికి వాసాలు తెచ్చుకోటానికి ఈత బరిగెలు కోస్తూంటే, ఆరిన్నిటినీ ఒక ఎస్టేటు నౌకరు కొట్టాడు.

నైజాం గ్రామాలలో అన్యాయం

వరిటాల, గనియాత్మకూరు, మూగుటూరు, బత్తెనపాడు, కొండపటూరు, ఫత్తేపల్లి, మల్లపల్లి—ఈ 7 గ్రామాలు నైజాం గవర్నమెంటు క్రిందివి. బెజవాడ తాలూకా, నందిగామ తాలూకాలలో మధ్య ఉన్నాయి. ఇవి నవాబ్ జమాల్ యార్జంగు బహదూర్‌గారి జాగీరుకు చెందిన గ్రామాలు. వీటికి సివిల్, క్రిమినల్ అధికారాలున్నాయి. 3 సంవత్సరాల పంట పాడైన పక్ష విధించవచ్చును. పై 7 గ్రామాలనుండి సుమారు 50,000 రూపాయలు శిస్తు వసూలవుతుంది. శిస్తు నిశ్చయం హాలీ (నైజాం రూపాయి) లెక్కను, వసూలు మాత్రం బ్రిటీషు (బ్రిటీషు ఇండియా రూపాయి) లెక్కను జరుగుతుంది. ఈవిధంగా రూపాయ 1కి 0-2-6 వంతున నైజాం నష్టపడుతున్నాము. మాటకం కావలసినంత దొరుకుతుంది కాబట్టి నైజాం ఉద్యోగులు బందీల లోనే శిస్తు వసూలుచేస్తారు. ఏమిటి యీ అన్యాయం అని ఆడిగేవారు లేరు. జాగీర్దారుతో స్వయంగా చెప్పుకుందాం అంటే, కింది ఉద్యోగులు ఏ మనిషినీ దినం నుంచి [illegible] అని భయపడు [illegible]

[illegible] చట్టం — [illegible] తప్పిపోయారు

వంజీవరం వాస్తవ్యులు కస్తూరి మొదలైన వారినుంచి హాజీస్యాం మొదలియార్ అను రు 19,686 బాకీ రావలసి యున్నందున చెంగల్పట్టు సబ్‌జడ్జీ కోర్టులో దావా తెచ్చారు. ఋణదాతకు తాకట్టుపెట్టబడిన భూమిని ప్రతివాదులు కొన్నందువల్ల వచ్చిన యీ బాకీని ప్రతివాదులవద్దనే వసూలు చేసుకొనుటకై యీ దావా తేబడింది.

ప్రతివాదులు, తాము వ్యవసాయదార్లము కాబట్టి మదరాసు ఋణనివారణ చట్టం తమ బాకీకి కూడా వర్తిస్తుందని వాదించారు. మరియు, తాకట్టువారి భూములను కలిగియున్నప్పటికీ ఆయిను అష్టు ప్రకారం వ్యవసాయదారులు కాజాలరు. ఎందువల్లనంటే, కంజీవరం మ్యునిసిపల్ సరిహద్దులలో అరసిని సం॥ కు రు 600 లకు పైగా అద్దెవచ్చు యిండ్లున్నవి.

ఋణదాతయొక్క వాదన ఏమంటే, స్వయంగా చేసుకోబడ్డ ఋణాలకే (debts incurred) అష్టు యొక్క 8, 9 సెక్షన్లు వర్తిస్తాయి. తాకట్టు భూములను కొన్నవారు తనవద్ద స్వయంగా అప్పు తీసుకొనలేదు. కాబట్టి, పై బాకీ మొత్తం అంతా ఋణదాతకు చెల్లించి తీరాలి. అంతేగాక చట్టంలో ఋణదాత అనగా, అతడుగాని, అతని ఉత్తరువు పొందినవారుగాని అని నిర్వచించ బడింది. ఋణస్తుడు అనగా యిదే విధంగా నిర్వచింప బడలేదు. "ఋణము" అనగా ఒక వ్యవసాయదారునినుండి రావలసిన (due from) మొత్తం. కాని, పై రు 19,686 లు ప్రతి వాదులనుండి రావలసిన (due from) మొత్తం కాదు. ఈ కారణాలవల్ల ప్రతివాదులు ఋణ నివారణ చట్టంయొక్క ప్రయోజనాన్ని పొందుటకు వీల్లేదు.

సబ్‌జడ్జి ఋణదాత (వాది) యొక్క వాదనలు అంగీకరించి తీర్పు చెప్పారు. తాకట్టు భూములు కొన్నవారు ఏదైనా సరే బాకీ మొత్తాన్నంతా చెల్లించి తీరాలి.

స్త్రీలు — ఋణనివారణ చట్టం

లియమెంగపాంపమ్మాళ్ అనే పేరుగల స్త్రీ ఎవరికి రావలసిన బాకీమొత్తం, రు 1165—8—0 ల వసూలుకు ఋణనివారణ చట్టం ప్యాసు కాకపూర్వం దావా చేసి, డిక్రీ పొందియుంచెను. డిక్రీని అమలు పరచుటకు మధుర జిల్లా మునసబు మన్నార్‌గుడి జిల్లా మునసబు యొక్క అనుమతికొరకు పిటీషను పెట్టెను. కాని, యింతలో లక్షణ చెట్టియార్, మరియిద్దరు బాకీదార్లు కొత్త చట్టప్రకారం తాము చెల్లించవలసిన మొత్తాన్ని తగ్గించవలసినది అంటూ కోర్టులో పిటీషన్ పెట్టారు.

వాదిపక్షపు వాదన:—అష్టుయొక్క 4వ సెక్షన్ క్లాజు h లోని విషయంలో వర్తించదు. ఎందువల్లనంటే, ఆమె స్వాధీనంలో ఉన్న భూములు, యితర ఆస్తి విలువ రు 3000 ల కంటె ఎక్కువ విలువగలవి కాదు. కాబట్టి ప్రతివాదులు చట్టముయొక్క ప్రయోజనాన్ని పొందజాలరు.

ప్రతివాదుల వాదన:—అష్టుయొక్క 4 (h) సెక్షన్ ప్రకారం, ఋణదాత అగు స్త్రీకి రు. 3000 ల విలువగల ఆస్తికిపైన యేమాత్రం భూమి ఉన్నప్పటికీ, అష్టు ఆమెకు వర్తించి తీరును.

జిల్లా మునసబు వాది పక్షమున తీర్పు చెప్పుతూ యీ విధంగా అన్నారు: ఋణదాతయొక్క స్వాధీనంలో ఉన్న ఆస్తి అంతటి విలువ రు. 3000 లకు లోపు. భూమికూడా కొంత ఆమెకు ఉన్నది. ఆమెకు రావలసిన మొత్తం రు. 1165-8-0 లు మాత్రమే. కాబట్టి, అష్టుయొక్క 4 (h) సెక్షన్ ప్రకారం, ఋణము తోసహా ఏ స్త్రీ కైనను రు. 3000 ల విలువ ఆస్తి కంటె తక్కువ ఆస్తి ఉన్నప్పుడు, ఆమెకు అష్టు వర్తించదు. ఆమెకు కొంత భూమి ఉన్నదనే కారణం చొప్పున ఋణము తీర్చుకుండుటకు వీల్లేదు. కనుక ప్రతివాదులు మదరాసు ఋణ నివారణ చట్టంయొక్క ప్రయోజనమును పొంద జాలరు.

వ్యవసాయ కూలీల సమ్మె.

నెల్లూరు, కొవ్వూరు తాలూకాలలో అనేక గ్రామాలలో ప్రారంభించబడిన వ్యవసాయ కూలీల సమ్మె సాగుతూనే ఉంది. స్థానిక సంస్థల మంత్రి అయిన శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారి వద్దకు భూస్వాములు కొందరు రాయబారానికి వెళ్ళి, కాంగ్రెసువారే కూలీలను అక్రమంగా రైతులపైకి రెచ్చగొట్టుతున్నారని మొరపెట్టుకున్నారు. గోపాలరెడ్డిగారు సమాధానం చెబుతూ, పిచ్చుముంతలతో గింజలుకొలిచే ఆచారం వెంటనే పోవాలనిన్నీ, ఈ విషయంలో గవర్నమెంటు కఠినమైన చర్య తీసుకొంటుందనిన్నీ చెప్పారు. ఇక కూలి విషయంలోకూడా భూస్వాములు ఉమకం [illegible] దీనావస్థైన వ్యవసాయ కూలీల కష్టాలను గ్రహించి, త్వరలో ఒక రాజీకి రావలెనని హెచ్చరించారు.

అల్లూరి సత్యనారాయణ గారి

రాష్ట్రకాంగ్రెసు సభ్యత్వమునకు బై ఎలక్షను.

జిల్లా కాంగ్రెసు సంఘ కార్యదర్శి గారి లేఖ.

జిల్లా సంఘ కార్యదర్శిగా నుగు శ్రీయుత ముదిగంటి జగన్నాథశాస్త్రిగారు యీ దినము యీ పట్టణమునకు విచ్చేసి తాలూకా కాంగ్రెసు ఆఫీసులో నున్నారు. శ్రీయుత అల్లూరి సత్యనారాయణ గారిపై రాష్ట్ర కాంగ్రెసు సంఘమువారు డిసిప్లినరీ చర్య తీసుకొనినందున వారి స్థానమునకు ఖాళీ అయిన రాష్ట్ర కాంగ్రెసు సభ్యత్వమునకు నామినేషన్లు తీసికొనుటకు శాస్త్రి గారు వచ్చియుండిరి. సత్యనారాయణగారి స్థానమునకు నామినేషన్లు తీసికొన నున్నారనే సంగతిని గ్రామము లోని ప్రజలకు తెలియగానే చాల అలజడి కలిగినది. అన్ని గ్రామాల ప్రజలు తమ అసమ్మతిని యిదివరకే రాష్ట్ర సంఘానికి తెలియపర్చారు. యిప్పుడు మరల ప్రతి గ్రామమునుంచి, గ్రామ కాంగ్రెసు సంఘాలు, ప్రజలు, రాష్ట్ర సంఘం వారికి టెలిగ్రాముల ద్వారా తమ అసమ్మతులను తెలియ పరుస్తున్నారు. తమ ప్రతినిధి సత్యనారాయణగారే యనియు వారిని తొలగించుట కాంగ్రెసుకు హానికరమనియు, వెంటనే డిసిప్లినరీ చర్య రద్దుపరచవలెననియు కోరు చున్నారు.

పాలకొల్లు. 7—8—37

★

కామ్రేడ్ అల్లూరి సత్యనారాయణగారి రాష్ట్ర కాంగ్రెసు సభ్యత్వమునకు తిరిగి బై ఎలక్షను జరుపుటకు రాష్ట్రసంఘమువారు ఉత్తరువు వేయుటవలన, సత్యనారాయణగారి కానిస్టిట్యూయన్సీ గ్రామాల ప్రజలు, గ్రామ కాంగ్రెసు సంఘాలు తమ అసమ్మతిని తెలియ పరుస్తూ రాష్ట్ర సంఘానికి టెలిగ్రాము లిచ్చారు. యీ కానిస్టిట్యూయన్సీ గ్రామాల ప్రజలనేగాక తాలూకా ప్రజల నందరినీ యీ విషయము కలవరపరచి వేస్తూంది.

యీ క్రింది సంఘములు రాష్ట్ర సంఘాధ్యక్షులకు ఎలక్షన్ జరుపరాదని తంతుల నిచ్చారు.

(1) జిన్నూరు గ్రామ కాంగ్రెసు సంఘము.
(2) వడ్లవానిపల్లె ,,
(3) కొమ్ముచిక్కాల ,,
(4) కవిటం ,,
(5) వంశీత విల్లూరు ,,
(6) పోడూరు ,,
(7) మట్టపర్రు ,,
(8) వాలమర్రు ,,
(9) కాపవరం ,,
(10) చోడవరం ,,
(11) చింతపర్రు ,,
(12) వేడంగి ,,
(13) చినమల్లం ,,
(14) వేమవరం ,,

([illegible] విలేఖరి.)

ఆంధ్రరాష్ట్రకాంగ్రెసు అధ్యక్షులకు బహిరంగ లేఖ పరంపరలు!

ఆర్యా,

జిన్నూరు ఫిర్కా రాష్ట్ర కాంగ్రెస్ అభ్యర్థిత్వమునకు ఈ నెల 12 వ తేదీ లోగా బైఎలెక్షన్ జరుప బూనినట్లు తెలి తెలిసింది. ఈ ఫిర్కాలో, గ్రామ కాంగ్రెసు సంఘాలన్నీ, ఈ నియోజక అభ్యర్థి అయిన అల్లూరి సత్యనారాయణ గారిపై డిసిప్లినరీ చర్యను ఉపసంహరించుకోవలెనని తెలియపరచినవి. 1600 మంది గల మా ఫిర్కాలో సత్యనారాయణ గారికి 1116 ఓట్లు వచ్చినయి. వీరు 8 సంవత్సరాల నుండి చేయుచున్న దేశ సేవ మా వారికే గాక రాష్ట్రాని కంతకూ తెలుసు. తమకూ విశదమే. డిసిప్లినరీ చర్య రద్దు చేసి, ఎన్నికను ఆపుచేసి, కాంగ్రెసు సేవకులలో అలజడి కల్గించకుండ చేసెదరు గాక యని పదే పదే కోరుచున్నాము.

ఇట్లు,
భూపతిరాజు లక్ష్మీ నరస రాజు.
2—8—38

2

ఆర్యా,

గత సంవత్సరం జిల్లా కాంగ్రెసు, ఆధ్యక్ష కార్యదర్శు లగు అల్లూరి సత్యనారాయణ, గాడపాటి సత్యనారాయణ గార్లపై తీసికొన్న డిసిప్లినరీ చర్యలకు, వందల కొలది గ్రామ కాంగ్రెసు సంఘాలు అసమ్మతి తెలియ జేసినది మీకు తెలిసినదే. కాని ప్రజాభిప్రాయమును మీరు లెక్కపెట్ట లేదు. అల్లూరి, సత్యనారాయణ గారి స్థానే మరొకరిని ఎన్నుకొనుటకు, జిల్లా సంఘానికి అధికారం ఇచ్చారు. వెంకటగిరి, ఎజండాలో కూడా, అల్లూరి స్థానే అఖిల భారత సభ్యుని ఎన్నుకొనుటకు నిర్ణయించారు. దీన్నిబట్టి ప్రజాభిప్రాయం మీ చెవులకు కుట్టినట్లు లేదు.

అల్లూరి సత్యనారాయణ గారు 30-32 ఉద్యమాలలో చేసిన దేశ సేవ, 33 లోను, కొత్తపట్నం లాఠీచార్జీలకు గురియైన సంగతి మీకు తెలియనిది కాదు. ఇట్టి సేవకునిపై ఆంక్ష విధించిన, ప్రజలపై ఆంక్ష విధించినట్లే. జిల్లా స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చుచున్నాయి. మీ ఆంక్ష వలన, తిరిగి ఎన్నికల వలన ప్రజలలో అసంతృప్తి పెరుగుతుంది. కాంగ్రెసు శత్రువులు ఉపయోగించుకోవాలని చూస్తున్నారు. మన మందరం ఒక త్రాటిమీద నడవాలసిన రోజు లివి. తర్వాత చింతించి లాభం లేదు.

ఇప్పటికైనా ఆంక్షల రద్దుపరచుకొండి.

ఇట్లు,
6—8—38 ఉద్దరాజు రామరా[illegible]
[illegible]

3

ఆర్యా,

తన జీవితమంతయు, కాంగ్రెసు సేవకు ధారపోయు అల్లూరి సత్యనారాయణగారిపై ఆంక్ష విధించారు. మేము ఎన్నుకొనిన ప్రతినిధికి బదులుగా మరియొకరిని ఎన్నుకొన ఆజ్ఞ ఇచ్చారు. ఇది మా ఫిర్కాకంతయు అవమానము, మా స్వతంత్రము చంపుకొని, వేరొక ప్రతినిధిని ఎన్నుకొనమనుట ఆత్మ హత్యా సాదరమే. ముఖ్యంగా మా జిల్లా పరిస్థితులను ఆలోచించండి! కాంగ్రెసులో పదవులకై ప్రాకులాడుతూ, కాంగ్రెసు ప్రతిష్ఠను భంగపఱచే వారెందరో ఉన్నారు. వారిపై చర్య తీసుకోవాలిగాని ఇలాంటి వారిపైనా? ఎంతో ప్రజాందోళనను గావించినను దానికి మీరేమి సమాధాన మిచ్చిరి? ఆంక్షను తొలగించి, కాంగ్రెసులో బాధ్యతగల పదవిలోనున్న మీరు, కాంగ్రెసు గౌరవాన్ని కాపాడవలెనని పదే పదే కోరుచున్నాం.

ఇట్లు,

కె. బంగారాజు	పి. సి. సి	సభ్యుడు
కె. సుబ్బారాజు	టి. సి. సి.	,,
కె. సత్యవతీదేవి	,,	సభ్యురాలు
బి. సూర్పరాజు	,,	సభ్యుడు
సి. హెచ్. అచ్యుతరామరాజు	డి. సి. సి.	,,
డి. శీతారామరాజు	,,	,,
బి. హెచ్. రామచంద్రరాజు	టి. సి. సి.	,,
పి. సత్యనారాయణరాజు	,,	,,

4

ఆర్యా,

మీ కీ లేఖ వ్రాయాలని ఎన్నడో తలచాను. కాని మీరు సత్యనారాయణగారిపై ఆంక్షను తీసివేస్తారని మానివేశాను, కాని ఇపుడు బై ఎలక్షనుకు ఆర్డ రిచ్చారు.

సత్యనారాయణ గారి దేశ సేవను గురించి పదే పదే చెప్పడం అనవసరం. మా తాలూకాలోని జస్టిస్‌పార్టీ వారి ప్రాబల్యాన్ని తగ్గించింది సత్యనారాయణగారని మీకు వేరే చెప్పనక్కరలేదు. వీరిపై ఆంక్ష, కాంగ్రెసు గౌరవానికి ఎట్టి భంగం వస్తుందో అనేటంత అలజడిని తెచ్చింది. మా తాలూకా వాసుల అలజడి చూచి, ఆంక్ష ఉపసంహరించుకోమని తీర్మానం చేసి తాలూకా ప్రజల అభిప్రాయం తెలియజేశాం. వీరిపై ఆంక్ష విధించుటచే ప్రజలలో అసంతృప్తి ఏవిధంగా మారినా ఆశ్చర్యపడ నవసరం లేదు. తాలూకా కాంగ్రెసు కార్యదర్శి నగుటచే, హృదయావేదనతో ఈ నాల్గువాక్యాలు వ్రాశాను. ఎలక్షను ఆపు చేయాలని ప్రార్థించుచున్నాను. చేయి జారిన పిదప చేసేదేమీ ఉండదు.

ఇట్లు,
ఉద్దరాజు సూరపరాజు
ప్రధాన కార్యదర్శి
[illegible]

వార్తలు

"యుద్ధ ప్రతికూల దినం"

తెనాలిలో, సోషలిస్టు పార్టీ, కాంగ్రెసు సంఘాల యాజమాన్యమున, గుంటూరులో కాంగ్రెసు సోషలిస్టు పార్టీ, యువజన సంఘం, విద్యార్థి సంఘముల యాజమాన్యమునను, ఏలూరులో పట్టణ కాంగ్రెసు సంఘం, తా.కాం.సోషలిస్టు పార్టీ, పట్టణ కార్మిక సంఘం, ప్రెస్ వర్కర్సు యూనియన్, నేత పారిశ్రామిక సంఘముల యాజమాన్యమునను, గరికపర్రులో వ్యవసాయ కూలీ సంఘ యాజమాన్యమునను, ముదునూరులో గ్రామ కాంగ్రెసు సంఘం, గ్రామ కాంగ్రెసు సోషలిస్టు పార్టీ, గ్రామ రైతు యువజన సంఘముల యాజమాన్యమునను "అంతర్జాతీయ యుద్ధ ప్రతికూల దినోత్సవం" 1—8—38 వ తేదీని జయప్రదంగా జరిగింది.

* * *

పశ్చిమ కృష్ణా కాంగ్రెసు కమిటీ,

పై కమిటీ 7-8-38 వ తేదీని కొణకంచిలో సమావేశమై, రైతాంగమునకు ఉపకరించు కొన్ని ముఖ్యమైన తీర్మానములు గావించెను. మునగాల ఎస్టేటు రైతుల యిక్కట్లను గురించి రిపోర్టు చేయుటకు నియమింబడిన ఉపసంఘ నివేదిక చర్చింపబడి, ఆమోదింపబడెను. 1914 వ సంవత్సరమునకు పిమ్మట హెచ్చింపబడిన రీ సెటిల్మెంటు అదనపు పన్నులను రద్దు చేయవలెననియు, ప్రస్తుతపు భూమి శిస్తు మార్చి, రు. 500 లకు పై వ్యవసాయపు నికరాదాయమువైననే వృద్ధి క్రమాను సారంగా పన్నులు విధించాలనియు, వ్యవసాయదారుల పంట వస్తువుల క్రయ విక్రయములకు మార్కెటింగు బోర్డుల నేర్పరచాలనియు, వెంటనే జమీందారీ విచారణ సంఘంవారి రిపోర్టును ప్రకటించి, యీ నెలలోనే లాండు ఆక్టును సవరించవలెననియు,... తీర్మానములు గావించబడెను. ప్రస్తుతము స్థానిక సంస్థల అధ్యక్ష ఉపాధ్యక్షులను రా॥ కాం॥ కమిటీవారు నియమించు పద్ధతిని మార్చి పార్టీ ఎన్నికకు వదలవలెననియు, బెజవాడ మునిసిపల్ కాంగ్రెసు పార్టీవారు కంట్రాక్టులను హెచ్చు టెండర్లకు యిచ్చుటకు అసమ్మతిని ప్రకటిస్తూ వారిపై తగిన చర్యను తీసుకోవలసినదిగా రా॥ కాం॥ కమిటీవారిని కోరుచూ తీర్మానములు ప్యాసు చేయబడెను. ప్రస్తుతం మీర్జాపురం పార్టీవారు దుర్వినియోగంచేయు ఉద్దేశంతో జిల్లాబోర్డుయొక్క 7 లక్షల రూపాయలు రైల్వే ఫండును జనరల్ ఫండుగా మార్చుటన్ను నూతన జిల్లాబో[illegible] [illegible] యుంచ వలసినదిగా ప్రభుత్వమును కోరుచూ మహోక తీర్మానం ప్యాసు చేయబడెను. కొండపర్వ రైతుల సహాయార్థమై రు. 50 లు జిల్లా కాంగ్రెసు కమిటీ ఫండునుండి మంజూరు చేయుచూ మహోక తీర్మానం గావింపబడెను.

* * *

బస్సు యజమానుల నిరంకుశత్వం

1—8—'38 వ తేదీని మోటార్ బస్సు వర్కర్సు యూనియన్ యొక్క సాధారణ సభ జరిగెను. ఈ క్రింది తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడెను:

"ఈరోజున కటికిరెడ్డి తాతయ్య గారు తమకు చెందిన W.Go. 370 నెంబరు బస్సు డ్రైవరుతో ఓవర్‌లోడ్ చేయమని విప్పర్రు వద్ద అదనంగా యిద్దరు ప్రయాణికులను ఎక్కించమనగా, డ్రైవరు తమ యూనియన్ నిబంధనలకు విరుద్ధంగా ఓవర్‌లోడ్ చేయుటకు నిరాకరించి బస్సును నడపనందున, సదరు బస్సు తణుకు చేరగానే శ్రీ నవుడూరి శీతారామమూర్తి అను డ్రైవరును ఉద్యోగము నుండి తొలగించి శ్రీ తుమ్మల శీతారామస్వామిని డ్రైవరుగా నియోగించి బస్సును ఓవర్‌లోడ్ చేసినందున, నర్సాపురం పోలీసు డిప్యూటీ సూపర్నెంటుగారివద్దకు రాయబారం వెళ్ళి, పై విషయాలను గురించి చెప్పుటకును, డ్రైవర్లకు గల యితర కష్టాలను నివేదించుటకును యీ సభవారు ఏకగ్రీవంగా తీర్మానించుచున్నారు."

అవ్వారి వరప్రసాదరావు
కార్యదర్శి.

* * *

తూ. గోదావరి జిల్లా మోటార్ వర్కర్సు.

7—8—38 వ తేదీని తూ. గో. జిల్లా మోటార్ వర్కర్సు యూనియన్ కార్యనిర్వాహకవర్గం కాకినాడలో సమావేశమై, ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ చిలకమర్రి సత్యనారాయణాచార్యగారు రాజమండ్రిలో జరిగిన మహాసభకు అయిన జమాఖర్చులను చదివి వినిపించగా, ఆమోదించబడెను. జిల్లాయందు తుని—కాకినాడ, కాకినాడ—సామర్లకోట, రాజమండ్రి—గోకవరం, రాజమండ్రి—కోటిపల్లి సర్వీసులలో బస్సులు జాయింటు యూనియన్‌గా నిర్ణీత కాలములలో సర్వీసు నడుపుచున్నప్పుడు, మధ్య పోలీసు స్టేషన్లలో సంతకాలకు కాలహరణం జరుగుచున్నది. కాబట్టి ఆ పద్ధతి తీసివేయ వలసినదిగా పోలీసు సూపరెంటుండెంటు గారిని కోరుటకు కార్యదర్శి గారిని నియమించుచూ తీర్మానించబడెను.

[illegible]

[illegible]

లంచం తిన్న పట్వారీ హెడ్ ... సస్పెండు చేయబడెను.

[illegible]

గొల్లపూడి ... రెడ్డి,
సెక్రటరీ, కాజ గ్రామ కాంగ్రెసు సంఘం.

[illegible]

నిరుద్యోగం

[illegible] 1938 [illegible]

లక్ష్మీ ప్రావిడెంటు ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్ మచిలీపట్టణము.

మా పద్ధతులు, ఏజంట్లకు అనుకూలమైనవి

కొన్ని ప్రత్యేక సదుపాయములు.

1. రు 50 లు మొదలు, రు 500 లు, వరకు భీమాచేయుటకు వీలుండును. ప్రావిడెంటు ఇన్సూరెన్సు ప్రణాళికలు గలవు.

2. వైద్య పరీక్షలేకను, చేయించుకొనియు, భీమాచేయుట కవకాశము చేయబడి యున్నది.

3. కార్మికులు, రక్షకులు, పిల్లలకు, పెద్దలకు, ఉద్యోగులకు, గొప్పవారికి వీలగు నట్లు ప్రత్యేకమైన ఫండు డిపాజిట్లు గలవు.

4. పాలసీదారులు, ఏజంట్లు, పరిపాలనలో పాల్గొనుటకుగాను రెండు స్థానములు ప్రత్యేకింపబడినవి.

5. ఏజంట్లకు సంతృప్తికరమైన కమీషన్ పద్ధతులు గలవు.

6. కంపెనీ వ్యాపారము మచిలీపట్టణములో నిర్వహింపబడును. తెలుగులో ఉత్తర ప్రత్యుత్తరములు జరుపబడును.

కమీషను పద్ధతి మీదగాని, జీతముమీదగాని పనిచేయుటకు అన్ని ప్రాంతములకు ఏజంట్లు ఆర్గనైజర్లు కావలెను.

వివరములకు—మేనేజింగు డైరెక్టరు పేర కంపెనీకి వ్రాయుడు.

READ

THE CONGRESS SOCIALIST

The Organ of the all India Congress Socialist Party.

Subscription: Rs 4 per year.

Single Copy one Anna.

Address

Manager

Congress Socialist,

139 Medows Street,

BOMBAY.

THE

National Front

For consistent and bold advocacy of the policy of United National Front against Imperialism. For authoritative account of all mass battles.

Features all fronts National, Majdoor, Kisan, Students, International, Cultural.

Edited by the leading marxists of our country.

Single Copy One Anna.

Annual Rs. 4..

Half-yearly Rs. 2

For particulars write to:

The Manager,

NATIONAL FRONT,

62. E. Girgaon Road,

BOMBAY NO 4.

NEW AGE

JULY NUMBER

The only Marxist monthly in India. Edited by S. V. Ghate, of the Meerut Conspiracy Case fame. Contributors include foremost Socialists and Communists of our country. Order your copy now and become an annual subscriber.

CONTENTS.

Annual Subscription Rs. 1-8-0
Single Copy 0-2-0

Manager,
NEW AGE,
270 Triplicane High Road
MADRAS.

గడచిన 40 సంవత్సరములుగా హిందూ దేశమంతటా సాటిలేని పేరు గాంచిన



అ. అప్పాదొరై మొదలి అండ్ సన్స్‌వారి

మేలయిన మద్రాసు నశ్యం

అ. అప్పాదొరై మొదలియార్ అండ్ సన్సు

పోస్టు బాక్సు నెం 189, మదరాసు.

వేంకట్రామా అండు కో

మావద్ద సమస్త సంస్కృత, అంగ్ల, ఆంధ్రహిందీగ్రంథములు, స్కూలు పుస్తకములు, నాటకములు, వైద్యగ్రంథములు వగైరా సరసమైన ధరలకు దొరుకును. కేటలాగు ఉచితముగ పంపెదము.

భగవద్గీత :— శ్రీ శంకర భాష్యము శ్రీ కళ్యాణానంద భారతిగారి విపుల ఆంధ్ర టీకాతాత్పర్యములతో— 3—0—0.

హెడ్డాఫీసు:—ఏలూరు. బ్రాంచీలు : మద్రాసు, తెనాలి, బెజవాడ, పాలకొల్లు, సికిందరాబాదు. (నైజాము.)

వేంకట్రామ అండు కో,

బ్రాంచి : రాజమండ్రి.

"జనతా"

హిందీ సోషలిస్టు వారి పత్రిక

బీహారు రాష్ట్రంలో స్వామి సహజానందుని నాయకత్వం క్రింద జరిగే రైతు ఉద్యమాన్ని గూర్చి తెలుసుకోవాలంటే దీన్ని చదువాలి.

సం॥ చందా రు 3-0-0.

మేనేజరు,
జనతా.
బంకీపూరు, పాట్నా.

ఎన్నాటికీ! ఈ వీరగాథ!

అన్నా

జర్మనీలో కార్మికులు, కమ్యూనిస్టులు సల్పిన పోరాటం—త్యాగం—విప్లవం—కనులకు కనబడేటట్లు చిత్రించారు నవలాకారుడు 'అన్నా'లో.

అశ్వినీకుమార్ దత్తుగారు మంచి రసవంతంగా అనువదించి ఆంధ్రులకు అందించారు.

ఇలాంటి వీరగాథను చదవండి! ధన్యులుగండి!

300 పేజీలు.

'అర్ధరూపాయే సుమా!

మీ కాపీకి వెంటనే ఆర్డరు యివ్వండి. ఏజన్సీ కావలసినవారు అణా బిళ్లతో వ్రాయండి. పుస్తకము కావలసినవారు పది అణాల ఆరు పైసలు తపాలా బిళ్లలు పంపించండి.

దవ్వా శ్రీరామమూర్తి,
న్యూస్ ఏజంటు,
భీమవరం; పశ్చిమ గోదావరి

కొద్ది ప్రతులే ఉన్నవి!

భారత కార్మికోద్యమ చరిత్ర.

గ్రంథకర్త: చుమ్మల వెంకటరామయ్య

పుస్తకాలకు:— [వెల 0—4—0

నవశక్తి కార్యాలయం,
గవర్నర్‌పేట, బెజవాడ.

హూంజీహాక్ ఔర్ ఇన్క్విలాబ్

గ్రంథకర్త: యస్. పి. త్రిపాఠీ

త్రిపాఠీగారు యువకులు, సోషలిస్టులు, హిందీలో సోషలిజంపై అనేక గ్రంథాలువ్రాశారు

వెల: ఆరణాలు.

పుస్తకాలకు:—

సెంట్రల్ బుక్ ఎంపోరియం,
చౌక్, బెనారస్.

ఏ శాసనాలైనా ఇచ్చే గ్యారంటీకన్న ఎక్కువ నమ్మకమైన భీమా కావాలంటే, మదరాసు ప్రభుత్వ ట్రస్టీతో, ట్రస్టీ అరేంజిమెంటున్న యునైటెడ్ ఇండియా లో భీమాచేయండి.

యునైటెడ్ ఇండియా లైఫ్ అస్యూరెన్సు కంపెనీ

లిమిటెడ్

[1906 లో స్థాపితము]

హెడ్ ఆఫీసు, మద్రాసు.

Printed, Edited and Published by M. Annamniah at Navasakti Press, Governorpet, Bezwada.

END OF ISSUE